సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 21 నవంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 31
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...





☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - శరదృతువు, మార్గశిర మాసం బహుల పక్షం శుద్ధ పాడ్యమి మ.12.45, అనూరాధ మ.1.02, వర్జ్యం రా.7.32 నుంచి 8.58 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.19 నుంచి 9.05 వరకు తిరిగి మ.12.06 నుంచి 12.51 వరకు

# 10వసారి సీఎంగా నితీశ్

- నితీశ్‌తో పాటు 19 మంది మంత్రులు ప్రమాణం
- పెద్ద కూటమిలోని చిన్న పార్టీలకు కూడా ప్రాతినిధ్యం
- మోడీ, అమిత్ షా, చంద్రబాబు హాజరు
- హాజరైన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు



బిహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం పదోసారి ప్రమాణం చేశారు. పట్నాలోని గాంధీ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, ఏపీ సీఎం చంద్రబాబు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి నితీశ్‌తో పాటు 19 మంది మంత్రులు ప్రమాణం చేశారు. బీజేపీ నుంచి సీనియర్ నాయకుడు సామ్రాట్ చౌధరి, దిలీప్ జైశ్వాల్, మంగల్ పాండే, రామ్‌కృపాల్ యాదవ్, సంతోష్ సుమన్ తదితరులు మంత్రులుగా ప్రమాణం చేశారు. బిజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రోవన్ కుమార్, లేసి సింగ్, సునీల్ కుమర్ల చేత గవర్నర్ అమాత్యులుగా ప్రమాణం చేయించారు.

6లో

## భారత్‌కు ఎస్యూ-57 ఫైటర్ జెట్స్ టెక్నాలజీ



6లో

- భారత్‌లోనే ఇంజిన్ల నుంచి రాడార్ల దాకా తయారీ
- ఎస్‌యూ-57పై భారత్ డిమాండ్లు ఆమోదయోగ్యమే
- ఐదోతరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి రష్యా సహకారం

## రాష్ట్రపతి,గవర్నర్లకు గడువు విధించలేరు

బిల్లుల ఆమోదానికి గడువు విధింపుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులు నెలలు గడిచినా ఆమోదం కోసం పెండింగ్‌లో ఉండటం, గవర్నర్లు, రాష్ట్రపతి సమ్మతి ఆలస్యం చేయడం, ఈ అంశం గత కొంతకాలంగా పెద్ద చర్చగా మారింది.



6లో

## పెను సవాళ్లుగా '25' హామీలు

- నితీశ్ కొత్త సర్కార్ అధిగమించేనా?
- ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు ఎంత వరకు సాధ్యం
- ఇప్పటికే అమల్లోకి వచ్చిన ముఖ్యమంత్రి మహిళా రోజ్ గార్ యోజన
- కోట్లాది మహిళలకు ఇంకా అందని పదివేల రూపాయలు
- కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ ఎన్నో అనుమానాలు
- హామీలే గెలిపించాయి-నెరవేర్చడమే పెద్ద సవాల్




వివరాలు-6లో

## 24 నుంచి రైతన్నా మీకోసం

- వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దాం
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు
- 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి

వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్ర మాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్టనున్నారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పారిశ్రామికాభివృద్ధికి కృషి

- ఫీల్డ్‌లోనే కాదు వారంలో ఒక రోజు ఆఫీస్‌లో ఉండాల్సిందే
- పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్షా సమావేశం



2లో

ప్రతీ కుటుంబం నుంచి ఒక్కో పారిశ్రామిక వేత్తను తయారు చేసే విధంగా అధికార యంత్రాంగం పని చేయాలని, ప్రజలను చైతన్య పరిచి, పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశా నిర్దేశం చేసారు. గురువారం సచివాలయంలోని రెండవ బ్లాక్ లో ఉన్న సమావేశ మందిరంలో, పరిశ్రమల శాఖ అధికారులు, 26 జిల్లాల జెనరల్ మేనేజర్ లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## మావోయిస్టులు లేని ఏపీ

- ఆపరేషన్ సంభవ్ విజయవంతంగా కొనసాగుతుంది
- అదుపులో 50 మంది మావోయిస్టులు
- డీజీపీ హరీష్ కుమార్

ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు.



2లో

## పద్మావతి సేవలో ప్రథమ పౌరురాలు




2లో

- తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం
- నేడు శ్రీవారి దర్శనం
- పటిష్ఠ ఏర్పాట్లు

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

## అంతా ఇంతే!




ఇది డబుల్ ఇంజన్ జోష్ అనుకుంటా !

## వేగంగా ధాన్యం కొనుగోళ్లు


- 3 వేల కొనుగోలు కేంద్రాలు
- 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ళు
- మంత్రి నాదెండ్ల మనోహర్



2లో

ఏపీలో ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను తాజాగా ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేస్తోంది. అయితే ఈ ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా ప్రభుత్వం ఇవాళ ఆదేశాలు ఇచ్చింది. ఓవైపు రైతులకు ధాన్యం కొనుగోళ్ల డబ్బులు జమ చేస్తూనే, మరోవైపు వేగంగా ఈ కొనుగోళ్లు పూర్తి చేసేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో మరో తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఇవాళ అధికారుల్ని మంత్రి నాదెండ్ల ఆదేశించారు.

## ప్రేరణ పొందటానికే ఇక్కడికి వచ్చాను



2లో

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పుట్టపర్తిలో భక్తి, విలువలు, సేవా భావాన్ని చూసి ఇంకా ఎక్కువ మంచి పని చేయడానికి, ప్రేరణ పొందటానికే ఇక్కడికి వచ్చానని కేంద్ర రహదారులు మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలలో భాగంగా గురువారం ప్రత్యేక విమానం ద్వారా కేంద్రమంత్రి శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్నారు.

## ఆ పత్రిక ప్రచురిస్తున్న వార్తలు పూర్తిగా కల్పితం

- అభివృద్ధికి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో అసత్య ప్రచారం
- ప్రజల తీర్పు అంగీకరించలేని జగన్ మీడియా
- పారదర్శక పరిపాలనతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం
- అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం
- ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నది సత్యం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు


కూటమి ప్రభుత్వంపై అవాస్తవ ప్రచారానికి జగన్ చేతిలో ఉన్న మానసపత్రిక సాక్షి వేదికగా మారిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, స్థిరత కోసం కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన మద్దతు ఇచ్చినప్పటికీ, ఆ వాస్తవాన్ని అంగీకరించలేని జగన్ తప్పుడు కథనాలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి విమర్శించారు.




2లో



"మన చర్యలు మనం నిర్మించాలనుకుంటున్న ప్రపంచాన్ని ప్రతిధ్వనిస్తాయా అని మనం అడిగే క్షణం నుండి తత్వశాస్త్రం ప్రారంభమవుతుంది."
- డాక్టర్ లైలా మోర్వెన్



"వాస్తవికతను ప్రశ్నించడం అంటే జీవితాన్ని అనుమానించడం కాదు, దానిలో మేల్కొలపడం."
- ప్రొఫెసర్ అరుణ్ దేవ్



"దయ అనేది నిశ్శబ్ద వాదను అయినప్పటికీ అత్యంత ఒప్పించేది."
- మీరా సోలేస్

# 24 నుంచి రైతన్నా...మీకోసం

- వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దాం
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు
- 10 వేల మందితో

**టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి**



అమరావతి, నవంబర్ 20 :- వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహా 10 వేలమందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మీకోసం రైతన్నా పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది. ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....'17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ముందుకు ముందుకెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపడుతున్నాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతలకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి. లిప్రకృతి సేద్యం... అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలిలి రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాం. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నాం. రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలి. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించాను... ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నాయి. ప్రైవేట్ ఎరువుల షాపుల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉంది. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు... వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి ఘన స్వాగతం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరులో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

# వేగంగా ధాన్యం కొనుగోళ్లు

- 3 వేల కొనుగోలు కేంద్రాలు
- 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ళు
- మంత్రి నాదెండ్ల మనోహర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను తాజాగా ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేస్తోంది. అయితే ఈ ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా ప్రభుత్వం ఇవాళ ఆదేశాలు ఇచ్చింది. ఓవైపు రైతులకు ధాన్యం కొనుగోళ్ల డబ్బులు జమ చేస్తూనే, మరోవైపు వేగంగా ఈ కొనుగోళ్లు పూర్తి చేసేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో మరో తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఇవాళ అధికారుల్ని మంత్రి నాదెండ్ల ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల కోసం 3 వేల కేంద్రాలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లను లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ధాన్యంలో 17 శాతం మించి తేమ ఉండ కూడదని కేంద్రం నిబంధన పెట్టడంతో ఆ మేరకు ఉంటేనే కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ధాన్యం అమ్మిన 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. 73373-59375 నెంబర్ ను ఇందుకు కేటాయించామన్నారు. ధాన్యం అమ్మాలనుకునే రైతులు ఈ నెంబర్ కు %ఎఱ% అని సందేశం పంపగానే ఏఐ ద్వారా ప్రత్యేక వాయిస్ తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు. రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తర్వాత పేరు ధృవీకరించాల్సి ఉంటుంది. తర్వాత ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాలి. అనంతరం ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి మూడు ఆప్షన్లు ఇస్తారు. దానిలో ఏదో ఒక తేదీని, సమయాన్ని నిర్ణయించుకోవాలి. ఆ పైన ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. అనంతరం వచ్చే మెసేజ్ లో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారన్నది నమోదు చేయాల్సి ఉంటుంది. రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేసిన కూపన్ కోడ్ వస్తుంది. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి బాదరబందీ లేకుండా అమ్ముకోవచ్చు.

## పుట్టపర్తి శత జయంతి ఉత్సవాల్లో

## పాల్గొనడం పూర్వ జన్మ సుకృతం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబ శత జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించే క్రతువులో మంత్రి కందుల దుర్గేష్ భాగస్వామి అయ్యారు. ఏపీ ప్రభు త్వం సత్య సాయి శత జయంతి ఉత్సవాల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన కమిటీలో మంత్రి కందుల దుర్గేష్ సభ్యుడు కావడంతో పరిశీలన బాధ్యతలు చేపట్టి భక్తులకు అందుతున్న ఏర్పాట్లను సహచర మంత్రులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా 23వ తేదీ వరకు పుట్టపర్తిలోనే ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించనున్నారు. మానవాళిలో అధ్యాత్మికత, శాంతి, సమాజసేను పెంపొందించేందుకు శ్రీ సత్యసాయి చేసిన ప్రయత్నాలను భావితరాలకు అందించే కార్యక్రమంలో పాలు పంచుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు శాంతి భవన్ లో సహచర మంత్రులు ఎస్. సవిత, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్ లు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,పరిటాల సునీత, స్థానిక ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం మంత్రులంతా కలిసి సత్యసాయి బాబ శత జయంతి ఉత్సవాలకు పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. అనంతరం దగ్గరుండి వేడుకల ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంత్రి కందుల దుర్గేష్ ను ఆప్యాయంగా పలకరించి సంభాషించుకున్నారు. అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి దుర్గేష్ ను కోరి వినతి పత్రం అందించారు. దారిలో వెళుతుండగా పెదపల్లి గ్రామంలో అయ్యప్ప భక్తులు మంత్రి దుర్గేష్ ను కలిసి ఘనంగా సత్కరించారు.

# ఆ పత్రిక ప్రచురిస్తున్న వార్తలు పూర్తిగా కల్పితం

- అభివృద్ధికి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో అసత్య ప్రచారం
- ప్రజల తీర్పు అంగీకరించలేని జగన్ మీడియా
- పారదర్శక పరిపాలనతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం
- అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం
- ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నది సత్యం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వంపై అవాస్తవ ప్రచారానికి జగన్ చేతిలో ఉన్న మానసపత్రిక సాక్షి వేదికగా మారిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, స్థిరత కోసం కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన మద్దతు ఇచ్చినప్పటికీ, ఆ వాస్తవాన్ని అంగీకరించలేని జగన్ తప్పుడు కథనాలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. అభివృద్ధి పయనాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం దిశా నిర్దేశక నిర్ణయాలు తీసుకుంటుండగా, దానికి అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశ్యంతో కుట్రపూరితమైన కథనాలను ప్రచురించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. సాక్షిలో ప్రచురించిన అన్నదాత దుఃకీభవ ం కర్షకుడిని మోసం చేసిన బాబు సర్కార్ అను వార్త పూర్తిగా కల్పితమని, కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలన్న లక్ష్యంతో చేపట్టిన అసత్య ప్రచారంగా మంత్రి అభివర్ణించారు. ప్రజలు ప్రతీ విషయాన్ని గమనిస్తున్నారని, ఇటువంటి అవాస్తవాలకు మళ్లీ నమ్మకం పలుకరించబోరని అచ్చెన్నాయుడు గారు స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు అవకాశాల సృష్టి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, దారితప్పించే ప్రయత్నాలు ఏవైనా ప్రజల తీర్పు ముందర నిలబడలేవని మంత్రి హెచ్చరించారు.

**అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్‌పై సూపర్ సిక్స్ హామీ అమలు**

సాక్షి యాజమాన్యం ప్రచురించిన వార్త పూర్తి అవాస్తమని తెలుపుతూ ,ప్రస్తుత ప్రభుత్వం రైతన్నలకు చేదోడుగా ఉంటూ మరింత సేవలు అందిస్తు కర్షకుల మన్ననలు పొందుతున్నదని తెలిపారు .ముందుగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం గురించి తెలియచేస్తూ రైతాంగానికి సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీకి అనుగుణముగా భూయజమానులు మరియు అటవీ భూమి సాగుదారులకు ఇప్పటివరకు 2025-26 ఆర్థిక సంవత్సరము రెండువిడతలలో (ఖరీఫ్ మరియు రబీ సీజన్ లకు) పీఎం కిసాన్ లబ్దితో కలిపి అర్హత గల ప్రతి రైతుకు రు.14,000/- ఇవ్వడం జరిగిందని,మిగిలిన రు.6000/- మూడవ విడతలో ఇవ్వడం ద్వారా ఏడాదికి 20000/- సాయం అందుతుందని తెలిపారు. ఈ పథకం కింద 46.86 లక్షల భూయజమానులు మరియు అటవీ భూమి సాగుదారు రైతు కుటుం బాలకు రు.6309.44 కోట్లను అందించింది. ( పీఎం కిసాన్ పథకం కింద రు.1623.60 కోట్లతో కలిపి) రాష్ట్రములోని అర్హులైన భూమిలేని సాగుదారులందరికీ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు నుండి సంవత్సరానికి రు.20000/- చొప్పున ఆర్థిక సహాయం అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నది అని, ఈ పంట ప్రక్రియ పూర్తి అవ్వగానే కౌలు రైతుల అర్హతను ధృవీకరించి రెండువిడతలలో లబ్ధి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

**ప్రాథమిక వ్యవసాయ రంగంలో దేశంలోనే ఏపీ ముందువరుసలో**

ఈ 17 నెలల కాలంలో సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా నెరవేరుస్తూ ప్రాథమిక వ్యవసాయ రంగంలోని వ్యవసాయము , ఆక్వా కల్చర్ ,ఉద్యాన ,పట్టు శాఖలలో,పశు పోషణ , పాల ఉత్పత్తి , మాంసం ఉత్పత్తిలో ప్రగతి చూపటంలో మన రాష్ట్రం దేశంలోనే ముందువరుసలో ఉన్నామని తెలుపుతూ, ఇవన్నీ చేస్తూనే విత్తు నుంచి విక్రయం వరకు రైతులకు మద్దతుగా నిలుస్తున్నది కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఇన్పుట్ సబ్సిడీ విషయములో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రు.310 కోట్ల మేర అందించడం జరిగింది .మో%శీ%త (%వీశీత్ష్మి%) తుఫానుకు నష్టబోయిన 3.26 లక్షల మంది రైతులకు రు.390 కోట్ల రూపాయలు పరిహారం చెల్లించబోతున్నాం అని తెలిపారు. పంటలభీమా విషయంలో పి యం ఫసల్ బీమా యోజన , వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తూ,మామిడి పంటను కూడా మొదటిసారిగా భీమా పరిధిలోకి తేవటం జరిగిందని తెలిపారు .భీమా పొందడానికి పంటకు జరిగిన నష్టాన్ని అంచనా నమోదు చేయటానికి , దిగుబడుల వివరాలను తెలుసుకునేందుకు శాటిలైట్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల నుంచి రు.15,955/- కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ,కేవలం 24 నుండి 48 గంటలలోపు చెల్లించామని తెలిపారు . వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ ధరల వ్యత్యాసం ఏర్పడినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా సరైన మద్దతు ఇవ్వడం ,రైతు బజార్లు ,మార్కెట్ సౌకర్యాలను విస్తృత పరచటం చేయడం జరిగిందని తెలిపారు.

**నల్ల బర్లీ, ఉల్లి, తోత్‌పురి మామిడ్, కోకో ప్రత్యక్ష మద్దతు**

నల్ల బర్లీ పొగాకు మార్కెట్ ధరల విషయములో సమస్యలు ఏర్పడినప్పుడు ,రాష్ట్ర ప్రభుత్వం ?273 కోట్ల నిధులను కేటాయించి 12 వేల మంది రైతుల నుండి 19.77 మిలియన్ కిలోల నల్ల బర్లీ పొగాకును కొనుగోలు చేయటం జరిగిందని, అదేవిధముగా ఉల్లి ధరల విషయంలో 30 వేల రైతులకు హెక్టారుకు ? 50000/- చొప్పున చెల్లించామని, తోతాపురి మామిడి విషయములో 5 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని కంపెనీల ద్వారా కొనుగోలు చేయించి కిలోకు ?4 చొప్పున 51 వేల మంది రైతులకు ?173 కోట్లు ప్రయోజనం చేకూర్చటం జరిగింది. కోకో రైతులకు కిలోకు అదనంగా ?50/- చెల్లించి ,2358 మెట్రిక్ టన్నుల కోకో బీన్స్ కంపెనీల ద్వారా కొనుగోలు చేసి 4 వేల మంది రైతులకు 12 కోట్లు మేలు చేయటం జరిగిందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగులో దేశంలోనే మన రాష్ట్రంను ముందు వరసలో ఉంచి ,ఆదర్శంగా నిలిచాం.వ్యవసాయ యాంత్రీకరణ విషయంలో గత ప్రభుత్వము పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తే ప్రస్తుత ప్రభుత్వము 2025-26 సంవత్సరములో ?164.158 కోట్ల రాయితీతో పనిముట్ల పంపిణీ ,?80 కోట్ల రాయితీ నిధులతో 80% రాయితీపై 1000 కిసాన్ డ్రోన్లను ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం పక్కన పెట్టిన భూసార పరీక్షలు మళ్ళీ మొదలు పెట్టి ,6 లక్షలకు పైగా భూసార పరీక్షలు నిర్వహించి 3.5 లక్షల మందికి సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాకూడా పథకాలను అందించడంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఆచరణలో చూపుతూ రైతు సంక్షేమంపై మా చిత్తశుద్ధిని నిరూపించడం జరిగింది. రైతులు వారి వ్యవసాయం లాభసాటిగా మారేలా ,రైతులను ఆర్థిక భరోసా పెంచేలా పంచ సూత్రాల విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించాం . సాగునీటి భద్రత కల్పించటం ,డిమాండ్ ఆధారిత పంటల సాగు, సాగుకు సాంకేతికను జోడించే అగ్రిటెక్ విధానం , ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఆహార శుద్ధి మరియు పంటల ధర విషయంలో మద్దతు ఇవ్వడం ద్వారా రైతులను బలోపేతం చేయబోతున్నాం. రైతుల విషయంలో తక్కువ కాలములోనే వివిధ రైతాంగ సమస్యలు అధిగమించి, రైతులకు నిరంతరం సేవలు అందిస్తూ వారిని వికాసం వైపు తీసుకువెళ్తున్నాం అని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

## ప్రేరణ పొందటానికే ఇక్కడికి వచ్చాను



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పుట్టపర్తిలో భక్తి, విలువలు, సేవా భావాన్ని చూసి ఇంకా ఎక్కువ మంచి పని చేయడానికి, ప్రేరణ పొందటానికే ఇక్కడికి వచ్చానని కేంద్ర రహదారులు మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలలో భాగంగా గురువారం ప్రత్యేక విమానం ద్వారా కేంద్రమంత్రి శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్, ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,బిజెపి నాయకులు స్వాగతం పలికారు. సత్యసాయి బాబా శతవర్ష వేడుకలలో భాగంగా గురువారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా బోధనల ప్రభావంతో తన హృదయాన్ని తాకిన అనుభూతులను భక్తులతో పంచుకున్నారు. తాను ఎవరికి బోధించడానికి ఇక్కడికి రాలేదన్నారు. సత్యసాయిబాబా సరళతను ప్రధానంగా ప్రస్తావిస్తూ మంచి విద్య, సత్సంగతి, సత్ప్రవర్తన ఇవే ఒక మనిషిని ఉత్తముడిగా తీర్చిదిద్దే మహత్తర గుణాలు అని అన్నారు. ప్రతి మనిషికి జీవితంలో శాంతి ఎంతో ముఖ్యమని, శాంతి ఉన్నచోట సమస్యలు సహజంగానే పరిష్కారాలు పొందుతాయన్నారు. మనకు అవసరమైన దానికంటే ఎక్కువ భగవంతుడే ప్రసాదించాడని, వర్తమానంలో జీవిస్తే ఆనందం లభిస్తుందని, భవిష్యత్తుపై ఆందోళన పెంచుకుంటే అశాంతి పెరుగుతుందని గుర్తు చేశారు. ఆకలితో ఉన్న వ్యక్తికి ఆధ్యాత్మికతను బోధించకండని, ముందుగా సేవ చేయాలని పేర్కొన్నారు. మంచి ఆలోచనలు మనిషిలో లోపాలన్నింటిని మార్చగలవనీ, విజ్ఞానాన్ని సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా సంపదగా మార్చగలిగితేనే పేదరికాన్ని నిర్మూలించవచ్చునన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జీవితం, ఆయన బోధించిన విలువలు మానవాళిని నడిపిస్తూ, మంచి పనులు చేయడానికి నిరంతరం ప్రేరణస్తూనే ఉంటాయన్నారు.

# పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలి

- ఫీల్డ్‌లోనే కాదు వారంలో ఒక రోజు ఆఫీస్‌లో ఉండాల్సిందే
- పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్షా సమావేశం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతీ కుటుంబం నుంచి ఒక్కో పారిశ్రామిక వేత్తను తయారు చేసే విధంగా అధికార యంత్రాంగం పని చేయాలని, ప్రజలను చైతన్య పరిచి, పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశా నిర్దేశం చేసారు. గురువారం సచివాలయంలోని రెండవ బ్లాక్ లో ఉన్న సమావేశ మందిరంలో, పరిశ్రమల శాఖ అధికారులు, 26 జిల్లాల జెనరల్ మేనేజర్ లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆలోచనకు తగ్గట్టుగా, వారి లక్ష్యానికి అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పని చేయాలని సూచించారు. ప్రతీ కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. క్షేత్ర స్థాయిలో రీజనల్ మీటింగ్స్ పెట్టి, అవగాహన పెంచే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బందికి తగిన శిక్షణ కూడా ఇచ్చే విధంగా, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు అనుసంధానం చేసి పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన చేయూతను ఇచ్చి, ఆలోచన నుంచి ఆచరణ వరకు పెట్టుబడిదారులకు సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక ప్రోత్సాహకాలకు సంబంధించిన విషయాలపై అధికారులు అందరికి స్పష్టమైన అవగాహన ఉండాలని, అలా ఉన్నప్పుడే, పెట్టుబడులు పెట్టాలని ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు అవసరమైన సమాచారం, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రోత్సాహం అందుతుందని మంత్రి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, క్షేత్ర స్థాయిలో ప్రతీ ఒక్క వ్యవస్థను గాడిలో పెట్టడం జరిగిందన్నారు. అవసరమైన మానవ వనరులను, మౌలిక సదుపాయాలను పరిశ్రమల అభివృద్ధికి ఇవ్వడం జరిగిందని తెలిపిన మంత్రి, శిక్షణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ విషయంలో ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, హబ్ సేవలను సమర్ధ వంతంగా వాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారానికి ఒక రోజు.. ఖచ్చితంగా సిబ్బంది అందరూ ఆఫీస్ లో ఉండాల్సి ఉంటుందని, ఫీల్డ్ వర్క్ పైనే కాదు ఆఫీసుల్లో జరిగే కార్యకలాపాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతీ రోజు ఎవరో ఒక అధికారి కార్యాలయాల్లో అందుబాటులో ఉండి, ఔత్సాహికులకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు కాబోయే పరిశ్రమలపై అందరూ దృష్టి సారించాలన్నారు. ప్రతీ వారంలో, శనివారం అధికారులు అందరూ అందుబాటులో ఉండాల్సిందేనని, రెండవ శనివారం మినహాయింపు ఉంటుందన్నారు. పారిశ్రామిక వేత్తలను, రిసీవ్ చేసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని, వాళ్లకు కావాల్సిన సహకారం ఇవ్వాలని సూచించారు. రుణ సదుపాయాలతో పాటుగా అనుమతుల విషయంలో అధికారులు అందుబాటులో ఉండి వివరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే కార్యక్రమాలపై అధికారులు అందరూ అవగాహన పెంచుకోవాల్సి ఉంటుందని, మారుతున్న పారిశ్రామిక విధానాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఎక్కువ పరిశ్రమలు రావాలి అంటే మనం మరింత ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. ఆచరణలో ప్రభుత్వానికి ఎదురయ్యే సవాళ్ళను పరిష్కరించేందుకు అవసరమైన మౌలిక వసతులు, మానవ వనరులను ఇచ్చేందుకు ప్రభుత్వం పని చేస్తుందని, అందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, అందుకు తగిన కార్యాచరణ రూపొందించి ముందుకు తీసుకు వెళ్లాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్, డైరెక్టర్ శుభమ్ బన్సాల్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొనగా, 26 జిల్లాల ఉన్నతాధికారులు వర్చువల్ గా హాజరయ్యారు.

## మావోయిస్టులు లేని ఏపీ : డీజీపీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు. కాగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.



"ఒక సమాజం అన్ని సమాధానాలను కలిగి ఉండటం ద్వారా కాదు, ప్రతి స్వరాన్ని మంచి ప్రశ్నలు అడగమని ప్రోత్సహించడం ద్వారా జ్ఞానవంతంగా పెరుగుతుంది."
- జోనాస్ కీన్



"భావోద్వేగాలు మార్గాన్ని కప్పివేసినప్పుడు మనం ఉపయోగించే దిక్సూచి కారణం."
- ఎలెనా డ్రాక్స్



"మరొక సంస్కృతిని అర్థం చేసుకోవడం మనల్ని మనం అర్థం చేసుకోవడానికి మొదటి అడుగు."
- హసన్ అల్ రావి

# విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్

● కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది ● విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు
● 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి ● కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి ● విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కుప్పం, నవంబర్ 20: క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. 2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

**విజయానికి షార్ట్ కట్ లేదు :** పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్ , అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు గారు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్ కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు.

చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.


**పిల్లలను విలువలతో పెంచాలి :** విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్ గారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేది.

ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్ కు నా అభినందనలు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు.

పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేష్ ప్రజాసేవలో బిజీగా ఉండటంతో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేష్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నానని నారా భువనేశ్వరి తెలిపారు.

# 350% సుంకాలతో భారత్,పాక్‌ను బెదిరించా

● మోడీ థ్యాంక్స్ కూడా చెప్పారు ● భారత్ , పాక్ మధ్య యుద్ధాన్ని ఆపానని మరోసారి వ్యాఖ్యలు
● మళ్లీ పాత రాగమే అందుకున్న అధ్యక్షుడు ట్రంప్



న్యూఢిల్లీ : భారత్- పాకిస్థాన్ యుద్ధాన్ని ఆపడం గురించి మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాత పాటే పాడారు. భారత్, పాకిస్థాన్ను 350 శాతం సుంకాలతో బెదిరించి, ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. తాము యుద్ధానికి వెళ్లబోవడం లేదని భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు ఫోన్ చేశారని పేర్కొన్నారు. కాగా, కాల్పుల విరమణను పాకిస్థాన్ కోరిందని, ఇందులో మూడో పక్షం జోక్యం లేదని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసినప్పటికీ, ట్రంప్ ఇదే విషయాన్ని ఇప్పటి వరకు 60 సార్లు రిపీట్ చేయడం గమనార్హం.


**'యుద్ధాలను ఆపడంలో నేను నిపుణుడ్ని' :** "వివాదాలను పరిష్కరించడంలో నేను నిపుణుడిని. నేను పలు దేశాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించాను. యుద్ధాలు జరగకుండా అడ్డుకున్నాను. భారత్, పాకిస్థాన్ అణ్వాయుధాలతో యుద్ధానికి సిద్ధం అయ్యాయి. అప్పుడు నేను రెండు దేశాలను హెచ్చరించాను. మీరు యుద్ధం చేసుకోవచ్చు, కానీ రెండు దేశాలపై 350 శాతం సుంకాలు విధిస్తానని వార్నింగ్ ఇచ్చాను. ఇకపై అమెరికాతో వ్యాపారం చేయలేరని చెప్పాను. నా దగ్గరకు వస్తే ఇరుదేశాల మధ్య సమస్యలను పరిష్కరిస్తారని చెప్పాను. భారత్. పాక్ ఒకరిపై ఒకరు అణుయుద్ధానికి దిగి లక్షలాది మంది ప్రాణాలు తీసుకోవద్దని సూచించాను. అణు ధూళి లాస్ ఏంజిల్స్ పై తేలియాడటాన్ని నేను చూడలేను" అని సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ హాజరైన యూఎస్-సౌదీ ఇన్వెస్ట్ మెంట్ ఫోరమ్లో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**'ఎనిమిది యుద్ధాలను ఆపాను' :** భారత్, పాక్లు యుద్ధాన్ని ఆపేస్తే, ఇరుదేశాలతో యూఎస్ మంచి వాణిజ్య ఒప్పందాలను చేసుకుంటుందని హామీ ఇచ్చానని చెప్పారు ట్రంప్. ఎందుకంటే అప్పటికే అమెరికాతో ఇరుదేశాలకు వాణిజ్య చర్చలు జరుగుతున్నాయని అన్నారు. "ఇప్పటివరకు మరే ఇతర అధ్యక్షుడు కూడా నాలా చేసి ఉండడు. ఈ యుద్ధాలన్నింటినీ పరిష్కరించడానికి నేను సుంకాలను ఉపయోగించాను. టారిఫ్ లను ఉపయోగించి ఎనిమిది యుద్ధాలను ఆపాను. ఎనిమిది యుద్ధాలలో ఐదు ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, సుంకాల కారణంగా పరిష్కరమయ్యాయి" అని ట్రంప్ తెలిపారు.

**'పాక్, భారత ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు' :** అలాగే యుద్ధం జరగకుండా ఆపి లక్షలాది మంది ప్రాణాలను కాపాడినందుకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఫోన్ చేసి కృతజ్ఞతలు తెలిపారని ట్రంప్ అన్నారు. ఆ తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారని వెల్లడించారు. భారత్- యూఎస్ మధ్య ఒక మంచి ఒప్పందం కుదుర్చుకుందామని అన్నారని గుర్తుచేసుకున్నారు. ఇప్పటివరకు అనేక యుద్ధాలను ఆపి, లక్షలాది మందిని రక్షించారని అన్నారు.

**పాక్పై ప్రతీకారం తీర్చుకున్న భారత్ :** ఈ ఏడాది ఏప్రిల్లో పహల్గాంలో అమాయక పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. దీంతో పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ క్రమంలో వందలాది మంది ముష్కరులు హతమయ్యారు. దీంతో భారత్- పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణం నెలకొంది. భారత్పై పాక్ వైమానిక దాడుల యత్నించగా, ఇండియా సైన్యం వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. కరాచీ పోర్టు, సైనిక స్థావరాలపై భారత సైన్యం దాడులు చేసి దాయాది దేశాన్ని తీవ్రంగా దెబ్బకొట్టింది. ఈ క్రమంలో మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) ల మధ్య ప్రత్యక్ష చర్చలు జరిగాయి. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే భారత్, పాక్ మధ్య యుద్ధాన్ని ఆపానని ట్రంప్ పలు వేదికలపై ఇప్పటివరకు 60 సార్లు చెప్పారు. టారిఫ్లతో బెదిరించి రెండు అణుదేశాల మధ్య ఉద్రిక్తతలను కట్టడి చేశానని అంటున్నారు. అయితే ఇదే విషయంపై భారత్ పలుమార్లు వివరణ ఇచ్చింది. కాల్పుల విరమణను పాకిస్థాన్ కోరిందని, ఇందులో మూడో పక్షం జోక్యం లేదని స్పష్టం చేసింది. అయినప్పటికీ ట్రంప్ తన వైఖరిని మార్చుకోలేదు. తాను భారత్- పాక్ యుద్ధాన్ని ఆపానని పాత పాటే పాడుతున్నారు

# టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిపై సిట్ ప్రశ్నల వర్షం



నెల్లూరుః తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు దర్యాప్తులో ఒక్కటొక్కటిగా వెలుగులోకి వస్తున్న అంశాలు విస్తుగొలుపుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ హయాంలోనే తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం జరిగినట్లు దర్యాప్తులో వెలుగులోకి వస్తున్నది. అంతే కాకుండా ఈ వ్యవహారంలో వైసీపీ కీలక నేతల హస్తం ఉందని దర్యాప్తులో వెలుగులోనికి వస్తున్నది. జగన్ హయాంలో టీటీడీ ఈవోగా ఉన్న ధర్మారెడ్డిని సిట్ ఇప్పటికే విచారించింది. ఈ విచారణలో ధర్మారెడ్డి కీలక విషయాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు తాజాగా టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని సిట్ విచారించింది. గురువారం (నవంబర్ 19) ఉదయం వైవీ సుబ్బారెడ్డిని సిట్ అధికారులు హైదరాబాద్ లోని ఆయన నివాసంలోనే విచారించారు. సుదీర్ఘంగా సాగిన ఈ విచారణలో సిట్ అధికారులు వైసీ సుబ్బారెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసింది. ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్న అప్పన్నతో పాటు టీటీడీ మాజీ ఈవో, పలు కీలక అధికారులు విచారణను ఎదుర్కొన్నారు. వారి వాంగ్మూలాలన సిట్ రికార్డు చేసింది. వారి విచారణలో వెలుగులోనికి వచ్చిన అంశాలు, ఈ కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన సమాచారంతో అధికారులు సుబ్బారెడ్డిని విచారించారు. టీటీడీకి సరఫరా అయ్యే నెయ్యి నాణ్యత, కొనుగోలు విధానాలు, కాంట్రాక్టుల కేటాయింపులపై సిట్ అధికారుల ప్రశ్నలతో వైవీ సుబ్బారెడ్డి ఉక్కిరిబిక్కిరైనట్లు సమాచారం. సుబ్బారెడ్డి విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోనికి వచ్చినట్లు చెబుతున్నారు. మొత్తంగా తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీనెయ్యి వినియోగం కేసులో వైవీ సుబ్బారెడ్డి విచారణ అత్యంత కీలకంగా భావిస్తున్నారు. తొలుత ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలని వైవీ సుబ్బారెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే.. అరోగ్యం సహకరించని కారణంగా తాను విచారణకు రాలేననీ వైవీ చెప్పడంతో సిట్ అధికారులు నేరుగా హైదరాబాద్ వచ్చి సుబ్బారెడ్డిని ఆయన నివాసంలోనే విచారించడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకోవడమే కాకుండా, ఈ కేసు దర్యాప్తు కీలక దశకు చేరిందన్న సంకేతాలను ఇచ్చింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్గా వ్యవహరించారు. ఆ సమయంలో లడ్డూ తయారీకి నెయ్యి సరఫరా చేసిన సంస్థలు, వాటితో కుదుర్చుకున్న ఒప్పందాలు, చైర్మన్ హోదాలో తీసుకున్న నిర్ణయాలపై ఈ విచారణలో కీలక సమాచారాన్ని సిట్ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు అప్పన్నను సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించిన సంగతి తెలిసిందే. అప్పన విచారణలో వెల్లడించిన అంశాల ఆధారంగా ఇప్పుడు సుబ్బారెడ్డిని ప్రశ్నించినట్లు చెబుతున్నారు.

# త్వరలో బంగ్లా ఎన్నికలు..

● ఇక కేర్‌టేకర్ ప్రభుత్వాల కిందే..! ● యూనస్ ప్రభుత్వ అధికారాలను విస్తృతం చేసిన సుప్రీం కోర్టు



ఢాకా : బంగ్లాదేశ్ లో విద్యార్థుల అల్లర్ల నేపథ్యంలో మాజీ ప్రధాని హసీనా సర్కారు కుప్పకూలిన అనంతరం.. యూనస్ నేతృత్వంలో కేర్టేకర్ ప్రభుత్వం ఏర్పడిన సంగతి తెలిసిందే. యూనస్ ప్రభుత్వ అధికారాలను విస్తృతం చేసేలా.. ఆ దేశంలోని సుప్రీంకోర్టు తాజాగా సంచలన తీర్పు వెలువరించింది. పార్టీయేతర కేర్టేకర్ ప్రభుత్వ వ్యవస్థను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ఎన్నికల సమయంలో నిష్పాక్షికంగా పనిచేసే కేర్టేకర్ ప్రభుత్వ వ్యవస్థను రద్దు చేస్తూ 2011లో సుప్రీం తీర్పునిచ్చింది. తాజాగా ఆ తీర్పు చట్టవిరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రధాన న్యాయమూర్తి రెఫాత్ అహ్మద్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులతో కూడిన అప్పిలేట్ డివిజన్ గురువారం ఈ తీర్పును వెలువరించింది. 1996లో ఈ కేర్టేకర్ ప్రభుత్వ వ్యవస్థను ప్రవేశపెట్టారు. పార్టీతో సంబంధం లేకుండా నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేలా చూడటం దీని ప్రధాన విధి. ఇది మొత్తం 90 రోజులు అధికారంలో ఉంటుంది. తాజా తీర్పు నేపథ్యంలో ప్రస్తుతం యూనస్ నేతృత్వంలో ఉన్న కేర్టేకర్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే 13వ పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత సుప్రీం తీర్పు ప్రకారం.. 14వ పార్లమెంటు ఎన్నికల నుంచి కేర్టేకర్ ప్రభుత్వ వ్యవస్థ అమల్లోకి వస్తోంది. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆ దేశంలోని అంతర్జాతీయ నేర విచారణ ట్రైబ్యునల్ (ఐసీటీ) మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ప్రకటించిన సంగతి తెలిసిందే. గతేడాది జరిగిన ఆందోళనల సమయంలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే కేసుపై హసీనాతో పాటు ఆమె సన్నిహితులపైనా ఐసీటీ ఈ తీర్పునిచ్చింది. ఈ క్రమంలోనే హసీనాను ఎలాగైనా స్వదేశానికి రప్పించాలని యూనస్ సర్కారు పట్టుదలతో ఉంది. ప్రస్తుతం ఆమె భారత్లో ఉంది. హసీనాను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ.. భారత్ విముఖత చూపుతోంది. ఈ క్రమంలో యూనస్ ప్రభుత్వానికి అనుకూలించేలా ఆ దేశ సుప్రీం ఇలాంటి తీర్పునివ్వడం గమనార్హం.

# పార్టీకి దూరంగా నాగబాబు..

● పవన్‌పై అలిగారంటూ సామాజిక మాధ్యమంలో వార్తలు ● మంత్రి పదవి ఇంకా రాలేదనే కినుక? ● ఉత్తరాంధ్ర బాధ్యతలు తీసుకుని కొన్నాళ్లు హడావిడి ● ఆపై మౌనం పాటించడం వెనుక ఆంతర్యమేంటోనని కేడర్‌లో గుసగుస



అమరావతి : జనసేనలో కీలక నేత నాగబాబు ఇప్పుడు పెద్దగా కనిపించడం లేదు ఒకప్పుడు పార్టీలో యాక్టివ్ గా ఉన్న ఆ లీడర్ ఎమ్మెల్సీ పదవి పొంది సైలెంట్ అవ్వడం చర్చనీయాశంగా మారింది. పొలిటికల్ స్క్రీన్ మీద కంటే బుల్లితెర మీద ఎక్కువగా కనిపిస్తున్నారాయన.. ఉత్తరాంధ్ర బాధ్యతలు తీసుకుని కొన్ని రోజులపాటు హడావిడి చేసిన ఆ లీడర్ మంత్రి పదవి ఇంకా రాలేదని అలిగారా? ఎమ్మెల్సీ వచ్చిందని సైలెంట్ అయిపోయారా?

**అనకాపల్లి ఎంపీ సీటు వదులుకున్న నాగబాబు.. :** జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి, ఎన్నికల ముందు, ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేసిన మెగా బ్రదర్ నాగబాబు ఈమధ్య పెద్దగా కనిపించడం లేదు అనే టాక్ రాజకీయ వర్గాల్లో వినిపిస్తుందట. జనసేన పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో చాలా యాక్టివ్గా పనిచేసిన నాగబాబు.. ఎన్నికల ముందు ఉత్తరాంధ్ర బాధ్యతలు తీసుకుని అక్కడ పార్టీని యాక్టివేట్ చేయడంలోనూ ఎంతగానో కృషి చేశారని టాక్ ఉంది.. అంతేకాదు కూటమి కోసం తాను పోటీ చేయాలనుకున్న అనకాపల్లి ఎంపీ సీటుని తమ్ముడు నిర్ణయం మేరకు వదులుకున్నారు.

**ఎమ్మెల్సీ అయిన తర్వాత సైలెంట్ అయిపోయిన నాగబాబు :** ఎన్నికల తరువాత కూటమిలో ఒక ఎమ్మెల్సీ స్థానం జనసేనకు వచ్చిన నేపథ్యంలో.. పవన్ కళ్యాణ్ ఆ స్థానాన్ని నాగబాబు ఇస్తారని ప్రచారం నడిచింది అయితే అనూహ్యంగా పవన్ కళ్యాణ్ తన అన్న నాగబాబుని కాదని పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న హరిప్రసాద్ కి ఎమ్మెల్సీని ఇచ్చారు.. ఆ సమయంలో కూడా నాగబాబు పెద్దగా అసంతృప్తి చెందలేదు. ఆ తర్వాత కూటమి ఈక్వేషన్స్లో భాగంగా నాగబాబు ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. అయితే తాజాగా ఎమ్మెల్సీ పదవీ వచ్చిన దగ్గర నుండి నాగబాబు పార్టీ పరంగా అంతగా యాక్టివ్గా లేరు అని ప్రచారం నడుస్తుందట. ఆగస్టులో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్సీగా బాధ్యతలు తీసుకుని.. మండలికి హాజరైన నాగబాబు ఆ సమావేశాలు తరువాత.. పొలిటికల్ గా ఎక్కడ పెద్దగా కనిపించడం లేదు అనే ప్రచారం నడుస్తుందట. జనసేన పార్టీలో పవన్ కళ్యాణ్ నెంబర్ వన్ స్థానంలో, నెంబర్ 2 గా నాదెండ్ల మనోహర్ ని పిలుచుకుంటూ ఉంటారు ఇక ఆ తర్వాతి మూడవ స్థానంలో నాగబాబుని చూస్తారనేది పార్టీ నేతలు కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారట. అలా పార్టీలో మూడో స్థానంలో ఉన్న నాగబాబు ఎమ్మెల్సీ పదవి తీసుకున్న తర్వాత ఎందుకు సైలెంట్ అయిపోయారు అనేది చర్చినీయంశంగా మారిందట. నాగబాబు ఎందుకు సైలెంట్ గా ఉన్నారు అనే చర్చ అటు జనసేనలోను..రాజకీయ వర్గాల్లో, సోషల్ మీడియాలోను చర్చించుకుంటున్నారట.

**నాగబాబుపై సొంత పార్టీ నేతలు చర్చ**

కారణాలు ఏమైనా గాని.. నాగబాబు మాత్రం పార్టీలో యాక్టివ్ గా లేరు అనే విషయాన్ని సొంత పార్టీ నేతలు కార్యకర్తలు కూడా చర్చించుకుంటున్నారట. పార్టీని మరింత బలోపేతం చేయాలని పవన్ కళ్యాణ్ అనుకుంటున్నారు%ి%. ఇలాంటి తరుణంలో పవన్ కళ్యాణ్ కి అండగా ఉండాల్సిన సమయంలో .. నాగబాబు ఎందుకు పార్టీకి దూరంగా ఉంటున్నారో తెలియట్లేదన్న భావన కొంతమంది నేతలు వ్యక్తం చేస్తున్నారట. మరి నాగబాబు మళ్ళీ ఎప్పుడు యాక్టివ్ అవుతారు.. పార్టీ కార్యక్రమాలు ఎప్పుడు పాల్గొంటారో అని నేతలు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారట.

# శబరిమలలో రోజుకు 5000 స్పాట్ బుకింగ్స్

● శబరిమలలో భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు చర్యలు
● కీలక ఆదేశాలిచ్చిన కేరళ హైకోర్టు



తిరువనంతపురం : కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) కీలక నిర్ణయం తీసుకుంది. అయ్యప్ప దర్శనం కోసం రోజువారీ స్పాట్ బుకింగ్లను గరిష్ఠంగా 5,000కి పరిమితం చేసింది. సోమవారం వరకు ఇదే పరిమితి కొనసాగనుంది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో అటవీ మార్గం ద్వారా వచ్చే యాత్రికుల సంఖ్యను రోజుకు 5,000కి పరిమితం చేయాలని టీడీబీ నిర్ణయించింది. కాగా, మండల- మకరవిళక్కు వార్షిక తీర్థయాత్ర నేపథ్యంలో శబరిమలలో నెలకొన్న భక్తుల రద్దీపై కేరళ హైకోర్టు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇచ్చిన ఆదేశాల మేరకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. అనియంత్రిత రద్దీ నేపథ్యంలో, దేవస్థానం బోర్డు గతంలో స్పాట్ బుకింగ్ లను 20,000కి తగ్గించాలని నిర్ణయించింది. పంబాలో రద్దీని తగ్గించడానికి నీలక్కల్ లో మరో ఏడు స్పాట్ బుకింగ్ కౌంటర్లను తెరవాలని కూడా నిర్ణయం తీసుకుంది. అయితే శబరిమలలో నెలకొన్న రద్దీ, ఏర్పాట్లపై వివిధ పిటిషన్లపై విచారణ జరిపింది కేరళ హైకోర్టు. ఈ క్రమంలో రద్దీని పూర్తిగా నియంత్రించడానికి సోమవారం వరకు రోజుకు 5,000 స్పాట్ బుకింగ్ లను మాత్రమే అనుమతించాలని టీడీబీని ఆదేశించింది. యాత్రికుల రద్దీని నియంత్రించడానికి శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని కోరింది. రద్దీ తగ్గితే రోజుకు 10వేల స్పాట్ బుకింగ్స్ హైకోర్టు ఆదేశాల మేరకు శబరిమలలో భక్తుల రద్దీని నివారించడానికి టీడీబీ కీలక చర్యలు తీసుకుంది. పంబాలోని ఒకటి, నీలక్కల్లో ఏడు స్పాట్ బుకింగ్ కౌంటర్లను అందుబాటులోకి తెచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ హైకోర్టు ఆదేశించినదానికంటే ఎక్కువ స్పాట్ బుకింగ్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. సన్నిధానం (ప్రధాన ఆలయ సముదాయం) వద్ద పరిస్థితిని సమీక్షించిన తర్వాత రోజుకు స్పాట్ బుకింగ్ల పరిమితిని 10,000కి పెంచడాన్ని పరిగణలోకి తీసుకుంటామని టీడీబీ తెలిపింది. మరోవైపు ఈ నెలాఖరు వరకు మొత్తం వర్చువల్ క్యూ బుకింగ్లు ఇప్పటికే పూర్తయ్యాయి.

**యాత్రికుల కోసం వసతి ఏర్పాట్లు :** అలాగే రోజువారీ పరిమితికి మించి వచ్చే యాత్రికులను నియంత్రించడానికి అధికారులు కృషి చేస్తున్నారు. అలాగే నీలక్కల్ వద్ద వేచి ఉన్న యాత్రికుల కోసం వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అలాగే యాత్రికులకు తాగునీరు, స్నాక్స్, కాఫీ అందించడానికి ఈ కాంప్లెక్స్లో అదనపు సిబ్బందిని నియమించారు. అలాగే యాత్రికులు అయ్యప్ప దర్శనం పూర్తి చేసుకున్న వెంటనే పంబా నుంచి తిరిగి వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**శబరిమలకు పోటెత్తిన భక్తులు :** మండల-మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో శబరిమల అయ్యప్ప ఆలయాన్ని ఆదివారం తెరిచారు. అప్పటి నుంచి మంగళవారం మధ్యాహ్నం 12 గంటల వరకు వర్చువల్ క్యూ, స్పాట్ బుకింగ్ ల ద్వారా మొత్తం 1,96,594 మంది యాత్రికులు అయ్యప్పను దర్శించుకున్నారు. ఆదివారం సాయంత్రం ఆలయం తెరిచిన తర్వాత 53,278 మంది, సోమవారం 98,915 మంది, మంగళవారం మధ్యాహ్నం వరకు 44,401 మంది శ్రీధర్మశాస్త్రుడిని దర్శించుకున్నారు. రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ మరోవైపు, శబరిమలలో రద్దీ నేపథ్యంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం రంగంలోకి దిగింది. త్రిస్సూర్ ప్రాంతీయ డిజాస్టర్ దళానికి చెందిన 30 మంది సభ్యుల బృందం నవంబర్ 19న సన్నిధానానికి చేరుకుంది. చెన్నై నుంచి 38 మంది సభ్యుల బృందం నవంబర్ 19 రాత్రికి చేరుకుంటుంది. యాత్రికులకు సీపీఆర్ చేయడంతో పాటు అత్యవసర వైద్య సహాయం అందించడానికి వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు.

# భారత్-పాక్ ఎయిర్ స్పేస్ మూసివేత..

● ఎయిర్ ఇండియాకు భారీ నష్టం! ● అత్యవసర (ఎమర్జెన్సీ) యాక్సెస్‌ను సులభతరం చేయాలని భారత్ డిమాండ్

న్యూఢిల్లీ : భారతదేశం- పాకిస్తాన్ మధ్య ఉన్న తీవ్ర సంబంధాల కారణంగానే రెండు దేశాలు ఒకదానికొకటి తమ వైమానిక స్థలాన్ని మూసివేశాయి. దీని కారణంగా ఎయిర్లైన్ కంపెనీలు భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. ఆ నష్టాలు ఎదుర్కొంటున్న వాటిలో ఎయిర్ ఇండియా ఒకటి. దీని వల్ల సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణ సమయం మూడు గంటల వరకు పెరిగింది. ఇంధన వ్యయం కూడా 29 శాతం వరకు పెరిగింది. ఎయిర్స్పేస్ మూసివేత వల్ల కంపెనీకి సంవత్సరానికి 455 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అంచనా వేస్తున్నారు. ఇది 2024-25 సంవత్సరంలో వచ్చిన 439 మిలియన్ డాలర్ల నష్టం కంటే ఎక్కువ. కంపెనీకి వస్తున్న నష్టాలను పూడ్చుకోవడానికి, ఎయిర్ ఇండియా ఇప్పుడు ప్రభుత్వం ముందు ఒక డిమాండ్ను ఉంచింది. ఎయిర్ ఇండియా తమ విమానాలకు చైనాలోని జిన్జియాంగ్లోని హొటన్, కాష్గర్, ఉరుమ్కి వరకు అత్యవసర (ఎమర్జెన్సీ) యాక్సెస్ను ప్రభుత్వం సులభతరం చేయాలని కోరుతోంది. దీని వల్ల అమెరికా, కెనడా, యూరప్లకు విమానాలు నడపడం సులభతరం అవుతుంది. తద్వారా సమయం తగ్గుతుంది. ఖర్చు కూడా తగ్గుతుంది. రాయిటర్స్ నివేదిక ప్రకారం..

ఎయిర్ ఇండియా సుదూర నెట్వర్క్ తీవ్రమైన కార్యాచరణ, ఆర్థిక ఒత్తిడిలో ఉందని కంపెనీ చెబుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో హొటన్ మార్గంలో ప్రయాణించడానికి అనుమతి లభించడం ఒక వ్యూహాత్మక ప్రత్యామ్నాయం అవుతుంది. ఎయిర్ ఇండియా చైనాలోని జిన్జియాంగ్ మార్గం గురించి మాట్లాడుతోంది. ఇది ప్రపంచంలోని అత్యంత ఎత్తైన పర్వతాల మధ్య ఉంది. వీటి ఎత్తు 20,000 అడుగుల కంటే ఎక్కువ. కాబట్టి డీకంప్రెషన్ సమస్యలను నివారించడానికి చాలా అంతర్జాతీయ విమానయాన సంస్థలు ఈ మార్గాన్ని నివారించడానికి ప్రయత్నిస్తాయి. డీకంప్రెషన్ అంటే వాతావరణ పీడనం అకస్మాత్తుగా తగ్గడం. దీనివల్ల ప్రయాణికులకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు రావొచ్చు.

క్యాబిన్ కిటికీలు లేదా తలుపులు అకస్మాత్తుగా తెరచుకోవచ్చు లేదా ఎయిర్క్రాఫ్ట్కు నష్టం జరగవచ్చు. దీనితో పాటు ఈ ప్రాంతం చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వెస్ట్రన్ థియేటర్ కమాండ్ అధికార పరిధిలోకి కూడా వస్తుంది. జిన్జియాంగ్లోని ఈ సున్నితమైన సైనిక వైమానిక స్థలాన్ని ఉపయోగించడానికి చైనాను ఒప్పించాలని ఎయిర్ ఇండియా భారత ప్రభుత్వాన్ని కోరుతోంది. అయితే భద్రతాపరమైన ప్రమాదాల కారణంగా చైనా దీనికి అంగీకరించే అవకాశం చాలా తక్కువని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


AU SMALL FINANCE BANK
Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in

LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **22 December 2025 between 11:00 AM – 3:00 PM** (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

DHARMARAM -2566000971887|VANASTHALIPURAM -25660001019174 25660001029825|BHUPALPALLY -2566000217688 2566000189669|NARSAMPET -2566000748668 2566000222378|VEMULAWADA -2566000233207 24660002686301 2566000234775 2566000177342 2566000085285|JAGTIAL -2566000190816|PARKAL -2566000757831 2566001015981|MAHABUBABAD -2566000716369 2566000186635 2566001045034 2566000624442|BODHAN -2566000190886 2566001074008 2566000672750 2566001002575|JOGIPET -2566000222398|NAGARKURNOOL -2566000188091|MEHBOOBNAGAR -2566000177562|HANAMKONDA - WARANGAL -2566000996330 2566000978675|NARAYANAPET -2566001037069 2566000195527|WARANGAL - HANAMKONDA -2566000944039 2566000077180|HUZURABAD -2566000224555 2566000201568|PEDDAPALLE -2566000180005|NARAYANKHED -2566000193771|NALGONDA -2566000184498|SIDDIPET -2466002086230|KOTHAGUDEM -2566000904655 2566000101776 2566000891957|SURYAPET -2566000889672|KAMAREDDY -2566001035863|KHAMMAM -2566001033646|KORUTLA -2566000184278|VIKARABAD -2566000225443|GHANPUR -2566000221340|HUSNABAD -2566000211369

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.
Sd/-
Manager
AU Small Finance Bank Limited

## ఆయుధ పోరు!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల సౌదీ అరేబియాకు అత్యంత అధునాతన ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్ జెట్లను విక్రయించేందుకు అంగీకరించారు. వాస్తవానికి, ఈ కీలక ఒప్పందం ఇజ్రాయెల్, సౌదీ అరేబియాల మధ్య సంబంధాల సాధారణీకరణతో ముడిపడి ఉంది. కానీ ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో, సాధారణీకరణ జరగకపోయినా ట్రంప్ పరిపాలన ఈ యుద్ధ విమానాల విక్రయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించింది. ట్రంప్ తన ప్రకటనలో సౌదీని గొప్ప మిత్ర దేశంగా అభివర్ణించారు, కానీ ఇజ్రాయెల్తో సంబంధాల సాధారణీకరణ గురించి ఎలాంటి ప్రస్తావనా చేయలేదు. ఇజ్రాయెల్తో సాధారణీకరణ అనేది ప్రధాన విదేశాంగ లక్ష్యం అయినప్పటికీ, గాజా యుద్ధం మరియు పాలస్తీనా దేశ ఏర్పాటుకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నిరాకరించడం వలన ఒప్పందం దారి తప్పింది. దీంతో, నెతన్యాహును పక్కన పెట్టి, ఆయుధాల విక్రయం ద్వారా సౌదీని సంతృప్తి పరచడానికి ట్రంప్ వేగంగా ముందుకెళ్లారు. ఆయుధాల విక్రయాన్ని ట్రంప్ ముఖ్యంగా ఉద్యోగాలు, తయారీ రంగ అంశంగా చూడటం ఈ నిర్ణయానికి మరింత బలం చేకూర్చింది.

ఈ విక్రయం ద్వారా సౌదీ అరేబియా మధ్యప్రాచ్యంలో ఒక శక్తివంతమైన దేశంగా ఎదగడానికి అవకాశం ఉంది. ఎఫ్-35 యుద్ధ విమానాలు ఒక అరబ్ దేశానికి లభించడం ఇదే తొలిసారి అవుతుంది. ఈ అధునాతన విమానాలు రియాద్ సైనిక శక్తిని గణనీయంగా పెంచుతాయి, తద్వారా ఈ ప్రాంతంలో దాని రాజకీయ, సైనిక పలుకుబడి పెరుగుతుంది. అయితే, గతంలో ఇజ్రాయెల్తో సాధారణీకరణకు బదులుగా ఎఫ్-35 విమానాలను దక్కించుకోవాలని ప్రయత్నించిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ ఒప్పందంపై నిరాశ చెందే అవకాశం ఉంది. యూఏఈ కూడా తమ విక్రయంపై ఆంక్షలను పునఃపరిశీలించాలని ట్రంప్ను కోరే అవకాశం ఉంది. ఎఫ్-35 వంటి సంక్లిష్ట వ్యవస్థల నిర్వహణకు అమెరికా కాంట్రాక్టర్ల మద్దతు అత్యవసరం, అందువల్ల ఈ విమానాల వినియోగంపై అమెరికాకు నియంత్రణ ఉంటుంది.

సౌదీ అరేబియాకు ఎఫ్-35 విమానాల విక్రయంపై ఇజ్రాయెల్ నుంచి తీవ్ర అభ్యంతరాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఒప్పందం ఇజ్రాయెల్ యొక్క క్వాలిటేటివ్ మిలిటరీ ఎడ్జ్ కు నష్టం కలిగిస్తుందని భయపడుతున్నారు. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్ వద్ద ఉన్న ఎఫ్-35 వంటి ఐదవ తరం యుద్ధ విమానాలు మరే ఇతర అరబ్ దేశానికి ఉండకుండా జాగ్రత్తపడటం తమకు ఎన్నో ఏళ్లుగా మౌఖిక నియమం అని ఇజ్రాయెల్ భద్రతా వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఆధిక్యత దెబ్బతినడం ఇజ్రాయెల్కు మంచిది కాదని భావిస్తున్నారు. ఇజ్రాయెల్ మాజీ సైనిక అధిపతి గాడి ఐసెన్కోట్ ఈ ఒప్పందాన్ని విమర్శిస్తూ, ప్రధాని నెతన్యాహు ఇజ్రాయెల్ జాతీయ ప్రయోజనాలను కాపాడటంలో విఫలమయ్యారని ఆరోపించారు. అమెరికా చట్టం ప్రకారం, ఇజ్రాయెల్ యొక్క గుణాత్మక సైనిక ఆధిక్యత దెబ్బతీయకుండా చూసుకోవాలి, కానీ ట్రంప్ ఆయుధాల విక్రయాన్ని త్వరగా పూర్తి చేయాలనే తొందరలో ఈ సమీక్ష ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంది. మరో ఆందోళన ఏమిటంటే, సౌదీ అరేబియా కూడా గతంలో యూఏఈ మాదిరిగానే చైనాతో సైనిక సహకారాన్ని పరిమితం చేస్తుందా లేదా అనే స్పష్టత లేదు.

భవిష్యత్తులో సాధారణీకరణకు సౌదీ అరేబియా పూర్తిగా తలుపులు మూయలేదు, కానీ అది ఎఫ్-35 విక్రయంతో ముడిపడి ఉండదని స్పష్టం చేసింది. సాధారణీకరణకు సౌదీ పెడుతున్న ముఖ్యమైన షరతులు: ఇజ్రాయెల్లో కొత్త ప్రభుత్వం రావాలి, మరియు పాలస్తీనా దేశ స్థాపనకు తిరుగులేని మార్గం ఉండాలి. సౌదీ అరేబియాకు ఎఫ్-35 విక్రయం అనేది కేవలం ఆయుధాల ఒప్పందం కాదు, మధ్యప్రాచ్య భౌగోళిక రాజకీయాలలో ఒక ముఖ్యమైన మలుపు. ఇది ఇజ్రాయెల్కు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, అమెరికా తన మిత్ర దేశాలతో రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తోంది.

సౌదీ అరేబియాకు ఎఫ్-35 యుద్ధ విమానాల విక్రయం, ఆ దేశం యొక్క విదేశాంగ విధానంలో స్వతంత్రతను చాటుతోంది. ఈ ఒప్పందం ద్వారా సౌదీ అరేబియా అమెరికా నుంచి అత్యంత అధునాతన ఆయుధాలను స్వీకరిస్తూనే, ఇతర ప్రపంచ శక్తులతో (ముఖ్యంగా చైనా, రష్యా) తన ఆర్థిక, రక్షణ సంబంధాలను కొనసాగించడంలో చూపే సమతుల్యత భవిష్యత్తులో అమెరికాతో బంధాన్ని ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, సౌదీ అరేబియా ముడి చమురు విక్రయాలలో చైనా అతిపెద్ద కొనుగోలుదారుగా ఉంది. దీనికి తోడు, బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్ల విషయంలో చైనా సహకారం తీసుకుంటోంది. ఎఫ్-35 విక్రయం ద్వారా అమెరికా దగ్గరవుతున్నప్పటికీ, చైనాను దూరం చేసుకోవడానికి సౌదీ సిద్ధంగా లేదు. భవిష్యత్తులో చైనాతో సంబంధాలను పరిమితం చేసుకోవాలనే అమెరికా షరతులు వస్తే, సౌదీ వాటిని సార్వభౌమాధికారపు పరిమితులుగా భావించి తిరస్కరించవచ్చు, తద్వారా సంబంధాలు దెబ్బతింటాయి. అలాగే, అంతర్జాతీయంగా చమురు ధరలను నియంత్రించే విషయంలో సౌదీ అరేబియా, రష్యాతో కలిసి ఒపెక్ కూటమిలో పనిచేస్తుంది. అమెరికన్ ఆందోళనలను పట్టించుకోకుండా, చమురు ఉత్పత్తిని తగ్గించి ధరలను స్థిరంగా ఉంచడానికి సౌదీ తీసుకునే నిర్ణయాలు, అమెరికా-సౌదీల మధ్య రాజకీయ విభేదాలకు దారి తీస్తున్నాయి. భవిష్యత్తులో ఈ ఆర్థిక అంశాలు రక్షణ ఒప్పందాల కంటే కూడా బంధాన్ని మరింత ప్రభావితం చేయగలవు.

ఎఫ్-35 ఒప్పందం ఇజ్రాయెల్తో ముడిపడకపోవడం సౌదీకి తాత్కాలిక విజయం అయినప్పటికీ, భవిష్యత్తులో సాధారణీకరణకు సౌదీ రాజులపై అంతర్గతంగా, అరబ్ ప్రపంచంలో పెద్ద ఒత్తిడి ఉంటుంది. గాజా యుద్ధం తర్వాత, సౌదీ రాజకుటుంబం పాలస్తీనా అంశానికి మరోసారి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి వచ్చింది. ప్రజల్లో పాలస్తీనా పట్ల ఉన్న మద్దతును విస్మరించి, ఇజ్రాయెల్తో సాధారణీకరణ చేస్తే అంతర్గత నిరసనలు పెరిగే ప్రమాదం ఉంది. అందుకే, పాలస్తీనా దేశ స్థాపనకు తిరుగులేని మార్గం అనే షరతును సౌదీ పట్టుబడుతుంది. అమెరికా ఆ షరతును నెరవేర్చడంలో విఫలమైతే, భవిష్యత్తులో అమెరికా %-% సౌదీ బంధం నిర్బంధం లోకి వెళ్తుంది. సౌదీ అరేబియా ఇస్లామిక్ ప్రపంచానికి ఒక నాయకత్వ పాత్ర పోషిస్తుంది. ఇజ్రాయెల్తో సాధారణీకరణ లేకుండా ఎఫ్-35 ను దక్కించుకోవడం ద్వారా, సౌదీ తన ప్రాంతీయ ప్రతిష్టను కాపాడుకుంది. భవిష్యత్తులో, ఆధిపత్యం కోసం యూఏఈ, ఇతర అరబ్ దేశాలతో పోటీ పడే క్రమంలో, ఇజ్రాయెల్ విషయంలో సౌదీ తీసుకునే నిర్ణయాలు అమెరికాతో బంధంపై ప్రభావం చూపుతాయి.

ఎఫ్-35 విక్రయం అనేది అమెరికా-సౌదీల మధ్య నిరంతర మిత్రత్వంనకు ఒక సంకేతం. అయితే, ఈ బంధం ఇకపై గతంలో వలె ఏకపక్షంగా ఉండదు. సౌదీ అరేబియా తన జాతీయ ప్రయోజనాల కోసం బహుళ భాగస్వామ్యాలను కొనసాగించాలని చూస్తుంది. అమెరికా సౌదీకి ఎఫ్-35 సాంకేతికతపై ఆంక్షలు విధిస్తే, లేదా చమురు విధానాలపై ఒత్తిడి తెస్తే, భవిష్యత్తులో ఇరు దేశాల సంబంధాలలో ఉద్రిక్తత పెరగడం ఖాయం. సౌదీ అరేబియా చైనాతో తన సహకారాన్ని ఎలా నిర్వహిస్తుంది, మరియు ప్రాంతీయ భద్రతా విషయాల్లో అమెరికా ఆంక్షలకు ఎంతవరకు కట్టుబడి ఉంటుంది అనే దానిపైనే ఈ సంబంధాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

# ఇరవైల్లో వివాహం.. నేటి యువతకు బెస్ట్ ఆప్షనా?



- వివాహ వయస్సు తగ్గితే మాజానికి ఉపయుక్తమా?
- మహిళలు వివాహాలను ఆలస్యం చేయటం సరికాదంటున్న నిపుణులు
- త్వరగాపెళ్లాడి కుటుంబ జీవితం ఆరంభిస్తే ఎన్నోప్రయోజనాలు
- దేశ జనాభా సంతులనం, సామాజిక నిర్మాణంలో కుటుంబ వ్యవస్థ కు బలం
- మానసిక ప్రశాంతతను అందించి, ఉద్యోగంలో మెరుగైన ప్రదర్శన

తేజస్విని
హైదరాబాద్

సాంకేతిక రంగంలో ప్రసిద్ధి చెందిన 'జోహో' ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) శ్రీధర్ వేంబు ఇటీవల యువత వివాహం, కుటుంబం విషయంలో చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీశాయి. యువత తమ 20 ఏళ్లలోనే వివాహం చేసుకొని, పిల్లలను కనడం సమాజం పట్ల, పూర్వీకుల పట్ల తమ డెమోగ్రాఫిక్ డ్యూటీ అని ఆయన చేసిన సూచనను అనేక మంది సమర్థిస్తున్నారు. దీనికి అపోలో సీఎస్ఆర్ వైస్ ఛైర్పర్సన్ ఉపాసన కొణిదెల చేసిన ఒక సామాజిక మాధ్యమ వ్యాఖ్య నేపథ్యంగా ఉంది. ఉపాసన కొణిదెల తన ప్రసంగంలో 'కెరీర్ కోసం మహిళలు వివాహాన్ని ఆలస్యం చేస్తున్నారని' చెప్పిన సందర్భంగా, శ్రీధర్ వేంబు దానికి ప్రతిస్పందనగా తమ అభిప్రాయాలను సామాజిక మాధ్యమం వేదికగా వెల్లడించారు. యువత త్వరగా పెళ్లి చేసుకుని కుటుంబ జీవితాన్ని ప్రారంభించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయన బలంగా వాదించారు.

వేంబు అభిప్రాయం ప్రకారం, ఈ సూచన పాతకాలపు ఆలోచనలా అనిపించినప్పటికీ, ఇది భవిష్యత్తులో సరైన మార్గమవుతుంది. దేశ జనాభా సంతులనం, సామాజిక నిర్మాణంలో కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలంటే యువత ఈ ముఖ్యమైన బాధ్యతను సకాలంలో తీసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. శ్రీధర్ వేంబు యువత 20లలోనే వివాహం చేసుకోవాలని చేసిన ప్రకటన, నేటి యువతరం వృత్తిపరమైన లక్ష్యాలు, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత సాధించాల్సిన ఆవశ్యకతపై లోతైన ఆలోచనను రేకెత్తించింది. సాధారణంగా, యువత కెరీర్ శిఖరాలను చేరుకున్న తర్వాతే వివాహం చేసుకోవాలని భావిస్తారు, కానీ వేంబు ఈ ఆలోచనను సవాలు చేశారు. వృత్తిపరమైన సవాళ్లు, ఒత్తిడి ఉన్నప్పుడు కుటుంబం అందించే భావోద్వేగ మద్దతు వలన మరింత ధైర్యంగా ముందుకు వెళ్లవచ్చని, జీవిత భాగస్వామి అనేది తమ లక్ష్యాలకు ఒక బలమైన ఆధారం లాగా పనిచేస్తారని ఆయన అభిప్రాయం. 20ల ప్రారంభంలో వివాహం చేసుకోవడం వలన, యువత తమ వృత్తిని నిర్మించుకునే క్రమంలోనే జీవితంలో స్థిరత్వం పొందుతారు, ఇది వారికి మానసిక ప్రశాంతతను అందించి, ఉద్యోగంలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి సహాయపడుతుంది. వివాహం త్వరగా జరిగితే, యువత తమ ఆర్థిక, వృత్తిపరమైన ప్రణాళికలను భాగస్వామితో కలిసి వేసుకోగలుగుతారు, దీని ద్వారా కుటుంబ లక్ష్యాలు, కెరీర్ లక్ష్యాలు రెండింటినీ ఒకేసారి సమతుల్యం చేయడానికి వీలు కలుగుతుంది. వేంబు వాఖ్యలను సమర్థించే వారి సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సామాజిక శ్రేయస్సుకు కూడా ఈ నిర్ణయం ఎలా దోహదపడే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వినపడుతున్నాయి.

**1. ఎమోషనల్ సపోర్ట్:** కెరీర్ ప్రారంభ దశలో, ముఖ్యంగా 20ల ప్రారంభం నుండి మధ్య భాగం వరకు, యువత ఉద్యోగంలో స్థిరపడటానికి, వృత్తిపరమైన లక్ష్యాలు చేరుకోవడానికి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటుంది. అటువంటి కీలక సమయంలో ఒక భాగస్వామి తోడు ఉండటం వలన వచ్చే మానసిక స్థైర్యం ఎంతో విలువైనది. వివాహం అనేది కేవలం బంధం కాదు, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను కలిసి ఎదుర్కొనేందుకు ఒక బలమైన వేదికను అందిస్తుంది. ఇద్దరూ కలిసి జీవితాన్ని నిర్మించుకునే క్రమంలో, ఒకరికొకరు మార్గదర్శనం, ప్రేరణ ఇచ్చుకుంటారు. ఇది కెరీర్లో ఎదురయ్యే వైఫల్యాలు, ఒత్తిడిని సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది. కుటుంబం అనేది బయటి ప్రపంచంలోని గందరగోళం, నిరాశ నుండి ఉపశమనం అందించే ఒక సురక్షితమైన ప్రదేశం (సేఫ్ హెవెన్)గా పనిచేస్తుంది. ఒత్తిడికి లోనైనప్పుడు భాగస్వామి అందించే భావోద్వేగ అండ (ఎమోషనల్ సపోర్ట్) వలన, వ్యక్తిగత జీవితంలో స్థిరత్వం ఏర్పడి, వృత్తిపరమైన లక్ష్యాలపై మరింత దృష్టి పెట్టడానికి అవకాశం లభిస్తుంది. తక్కువ వయసులో వివాహం చేసుకున్న జంటలు జీవిత లక్ష్యాలను త్వరగా గుర్తించి, వాటిని చేరుకోవడానికి కలిసి పనిచేస్తారు. ఈ సహకారం వారిని వ్యక్తిగతంగా, వృత్తిపరంగా మరింత పటిష్టులని చేస్తుంది. చిన్న వయసులోనే బాధ్యతలను స్వీకరించడం వలన వారిలో పరిపక్వత (మెచ్యూరిటీ) పెరుగుతుంది, ఇది కెరీర్ నిర్ణయాలలో కూడా ఉపయోగపడుతుంది. కుటుంబ జీవితం వలన లభించే ఆనందం, సంతృప్తి (హ్యాపీనెస్, శాటిస్ఫాక్షన్) అనేది యువతలో ఉత్సాహాన్ని నింపుతుంది. ఈ అంతర్గత స్థిరత్వం (ఇన్నర్ స్టెబిలిటీ) వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వృత్తిలో సానుకూల దృక్పథం (పాజిటివ్ ఔట్లుక్) ఏర్పడేలా చేస్తుంది.

**2. తల్లిదండ్రులుగా ఆరోగ్యకరమైన జీవనం :** శ్రీధర్ వేంబు సూచనలో మరొక ముఖ్యమైన సానుకూల అంశం – తక్కువ వయసులోనే పిల్లలను కనడం వలన తల్లిదండ్రులకు, సంతానానికి కలిగే ఆరోగ్యపరమైన, సామాజికపరమైన ప్రయోజనాలు. శారీరక ఆరోగ్య ప్రయోజనాలను గమనిస్తే, వైద్యపరంగా, మహిళలకు 20లలో సంతానం కలిగే అవకాశాలు (ఫర్టిలిటీ) మెరుగ్గా ఉంటాయి. అలాగే, ఈ వయస్సులో ప్రసవ సమయంలో, ఆ తర్వాత ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయి. తల్లిదండ్రులకు త్వరగా కోలుకునే శక్తి కూడా అధికంగా ఉంటుంది, ఇది శిశువు సంరక్షణకు అవసరమైన శారీరక బలం (ఫిజికల్ స్టామినా)ను అందిస్తుంది. తల్లిదండ్రులు, పిల్లల మధ్య వయసు అంతరం తక్కువగా ఉండటం వలన వారిద్దరి మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల అవసరాలను, నేటి ప్రపంచ పోకడలను సులభంగా అర్థం చేసుకోగలరు. పిల్లలు ఎదిగే క్రమంలో వారిని ఒక స్నేహితుడిలా గైడ్ చేయగలుగుతారు, ఇది మెరుగైన కమ్యూనికేషన్కు దారితీస్తుంది. పిల్లలు ఎదిగి, పాఠశాలకు వెళ్ళే సమయానికి తల్లిదండ్రులు ఇంకా మధ్య వయస్సులోనే ఉంటారు. అప్పటికి వారి కెరీర్ కూడా ఒక స్థిరమైన దశకు చేరుకుంటుంది. దీంతో, తల్లిదండ్రులు తమ వృత్తిపరమైన లక్ష్యాలపై తిరిగి పూర్తిగా దృష్టి పెట్టడానికి, వృత్తిలో అధిక రిస్క్ తీసుకోడానికి, ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఎక్కువ అవకాశం లభిస్తుంది. చిన్న వయసులోనే తల్లిదండ్రులు కావడం వలన పిల్లలతో ఎక్కువ కాలం గడపడానికి, వారి బాల్యాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి అవకాశం ఉంటుంది. పిల్లలు ఎదిగి పెద్దవారయ్యే ప్రతి దశలోనూ తల్లిదండ్రులు చురుకుగా పాల్గొనడానికి ఇది వీలు కల్పిస్తుంది.

**3. ఆర్థిక, కెరీర్ ఎదుగుదలకు సహకారం :** తక్కువ వయసులో వివాహం చేసుకుంటే కెరీర్కు అడ్డంకి అనే పొరపాటు ఆలోచనను శ్రీధర్ వేంబు వాదన సమర్థించేవారు తోసిపుచ్చుతారు. వాస్తవానికి, ఇది ఆర్థిక, వృత్తిపరమైన అభివృద్ధికి ఒక సానుకూల శక్తిగా పనిచేస్తుందని వారు వాదిస్తున్నారు. తక్కువ వయసులో వివాహం చేసుకున్నప్పుడు, భార్యాభర్తలిద్దరూ ఒకేసారి తమ జీవిత లక్ష్యాలు, ఆర్థిక ప్రణాళిక ను ప్రారంభించడానికి అవకాశం ఉంటుంది. ఇద్దరూ కలిసి పొదుపు చేయడం, పెట్టుబడులు పెట్టడం ద్వారా తక్కువ సమయంలోనే ఆర్థిక స్థిరత్వం సాధించవచ్చు. వివాహ బంధం అనేది ఇద్దరిలోనూ ఉద్యోగంలో రాణించడానికి ఒకరికొకరు ప్రేరణ ఇచ్చేలా చేస్తుంది. కెరీర్లో రిస్క్ తీసుకునే సమయంలో (ఉదాహరణకు, కొత్త వ్యాపారం ప్రారంభించడం లేదా ఉద్యోగం మారడం వంటివి) భాగస్వామి అండగా ఉండటం వలన భయం తగ్గుతుంది. భాగస్వామి మద్దతుతో యువత తమ కెరీర్లో మరింత సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. ఒకరి కెరీర్ పతనమైనా లేదా ఉద్యోగం కోల్పోయినా, మరొక భాగస్వామి ఆర్థిక ఆధారంగా నిలబడగలరు. ఈ ఆర్థిక భద్రత వలయం వలన యువత త్వరగా కోలుకోవడానికి, తిరిగి తమ కెరీర్ను విజయవంతంగా ప్రారంభించడానికి వీలవుతుంది.

విజయవంతమైన వ్యక్తుల జీవితాలను పరిశీలిస్తే, చాలా మంది చిన్న వయసులోనే కుటుంబ జీవితాన్ని ప్రారంభించినట్లు తెలుస్తుంది. వారి భాగస్వాము లు వారికి శారీరకంగా, మానసికంగా, వృత్తిపరంగా సహాయపడి, విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఇద్దరూ కలిసి పనిచేయడం వలన విజయాన్ని త్వరగా చేరుకోవచ్చు. శ్రీధర్ వేంబు తమ వాదనలో అత్యంత బలంగా ప్రస్తావించిన అంశం జనాభా పరమైన విధి (డెమోగ్రాఫిక్ డ్యూటీ). వివాహం, సంతానం అనేది వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదని, దేశ భవిష్యత్తు, సాంస్కృతిక పరిరక్షణ కోసం యువతరం తప్పక స్వీకరించాల్సిన సామాజిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆలోచనను సమర్థించేందుకు, ముఖ్యంగా యువ జనాభా లేమితో ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకోవాలి. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగమించాలంటే, యువ శ్రామిక శక్తి (యంగ్ వర్క్ఫోర్స్) చాలా అవసరం. ఒక దేశంలోని పని చేసే జనాభా (వర్కింగ్ ఏజ్ పాపులేషన్) అధికంగా ఉన్నప్పుడే, వస్తుఉత్పత్తి, సేవారంగం బలంగా ఉంటాయి. భారతదేశం ప్రస్తుతం జనాభా లాభం అనే అనుకూల స్థితిలో ఉంది. అంటే, పని చేసే వయసులో ఉన్న ప్రజల సంఖ్య, పనిచేయని (పిల్లలు, వృద్ధులు) వారి సంఖ్య కంటే అధికంగా ఉంది. యువత సకాలంలో సంతానాన్ని ఆలస్యం చేయకుండా ఉండటం వలన ఈ లాభం దీర్ఘకాలం కొనసాగుతుంది. లేదంటే, రాబోయే దశాబ్దాలలో పని చేసే జనాభా తగ్గిపోయే ప్రమాదం ఉంది. చైనా, జపాన్, రష్యా వంటి దేశాలు ప్రస్తుతం ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి. జపాన్లో యువత సంఖ్య తగ్గిపోవడంతో, ఆర్థిక వృద్ధి మందగించింది. చైనాలో 'ఒకే బిడ్డ' విధానం కారణంగా, ఆ దేశం ఇప్పుడు వృద్ధ జనాభా అధికంగా ఉన్న దేశంగా మారుతోంది. ఈ దేశాలలో శ్రామిక శక్తి కొరత తీవ్రంగా ఉంది. శ్రీధర్ వేంబు సూచించినట్లుగా 20లలోనే యువత కుటుంబ జీవితాన్ని ప్రారంభిస్తే, భారతదేశం ఈ దేశాల మాదిరిగా యువ జనాభా లేమి ప్రమాదం నుండి తప్పించుకోగలదు. సకాలంలో సంతానం కలగడం వలన దేశానికి బలమైన, చురుకైన యువతరం లభిస్తుంది. యువత అధికంగా ఉంటేనే, దేశంలో ఆవిష్కరణలు , ఉత్పాదకతపెరుగుతాయి. యువ జనాభా తగ్గుముఖం పడితే, దేశం యొక్క సృజనాత్మకత, సాహసోపేతమైన పెట్టుబడుల సామర్థ్యం తగ్గుతుంది.

యువత వివాహం, సంతానాన్ని ఆలస్యం చేయడం వలన జననాల రేటు (ఫర్టిలిటీ రేట్) తగ్గడం అనేది కేవలం కుటుంబ అంశం కాదు, ఇది దేశ ఆర్థిక భద్రతా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అనేక అభివృద్ధి చెందిన దేశాలలో (ఉదాహరణకు, యూరోపియన్ దేశాలు, దక్షిణ కొరియా) తక్కువ జననాల రేటు (ఒక మహిళకు 2.1 కంటే తక్కువ సంతానం) ఒక ప్రధాన సమస్యగా మారింది. దీని వలన యువ జనాభా తగ్గి, వృద్ధుల సంఖ్య పెరుగుతుంది. యువ జనాభా తగ్గిపోతే, పని చేసే ప్రజలు చెల్లించే పన్నులు, సామాజిక భద్రతా చెల్లింపులు తగ్గిపోతాయి. దీని ఫలితంగా, పెన్షన్ వ్యవస్థ, వృద్ధులకు అందించే ఆరోగ్య సంరక్షణ (హెల్త్కేర్) వ్యవస్థపై భారం (బర్డెన్) విపరీతంగా పెరుగుతుంది. జర్మనీ, ఇటలీ వంటి దేశాలు ఈ భారాన్ని తగ్గించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో జననాల రేటు అదుపులో ఉన్నప్పటికీ, పట్టణ ప్రాంతాలలో యువత ఆలస్యంగా వివాహాలు చేసుకుంటుండటంతో జననాల రేటు తగ్గుముఖం పడుతోంది. శ్రీధర్ వేంబు సూచనను పాటిస్తే, ఈ జనాభా సంతులనం (పాపులేషన్ బ్యాలెన్స్)ను కాపాడవచ్చు. యువత సకాలంలో కుటుంబాన్ని ప్రారంభించడం వలన, భవిష్యత్తులో వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులకు, బంధువులకు కుటుంబ అండ, సంరక్షణ లభిస్తుంది. దీని వలన వృద్ధుల సంరక్షణ కోసం ప్రభుత్వంపై ఆధారపడాల్సిన భారం తగ్గుతుంది. ఇది ఒక ఆరోగ్యకరమైన, స్వయం-పోషకమైన సమాజం నిర్మాణానికి దోహదపడుతుంది. భారతీయ సమాజంలో కుటుంబ వ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉంది. శ్రీధర్ వేంబు ఆలోచన, ఈ సాంస్కృతిక మూలాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

(మిగతాఆరేపటి సంచికలో)

# దగ్గు మందుల ప్రమాదంపై హెచ్చరిక!



- కాలేయం, కిడ్నీలపై ప్రభావం!?
- శ్వాస సంబంధిత సమస్యలు, తీవ్రతరం
- నిబంధనలు ఉల్లంఘిస్తూ విక్రయిస్తున్న షాపులు
- అవగాహన లేకుండా అధిక వాడకం కూడా ప్రమాదకరం
- ఆన్లైన్లో నమోదు కాని మందుల కొనుగోలు, విక్రయాల రికార్డులు

ఫిరోజ్ఖాన్
9640466464

సాధారణంగా వచ్చే దగ్గు, జలుబుకు ఉపశమనం కోసం వినియోగించే ఓవర్-ది-కౌంటర్ దగ్గు మందులు నేడు ప్రజారోగ్యానికి పెను ప్రమాదంగా మారుతున్నాయి. ముఖ్యంగా రిజిస్టర్డ్ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా విచ్చలవిడిగా విక్రయించే కొన్ని దగ్గు మందుల్లోని రసాయనాలు కేవలం మత్తు కలిగించడమే కాకుండా, దీర్ఘకాలంలో మన అంతర్గత అవయవాలైన కాలేయం, కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దగ్గు మందుల దుర్వినియోగం లేదా అధిక మోతాదు వినియోగం వలన కాలేయం, కిడ్నీల వైఫల్యం, శ్వాస సంబంధిత సమస్యలు, తీవ్రమైన నిద్రలేమి వంటి దుష్ప్రభావాలు కనిపిస్తున్నాయి. నాణ్యతలేని దగ్గు మందులపై గతంలో దేశవ్యాప్తంగా నిషేధం విధించిన ఉదంతాలుండగా, నిబంధనలు ఉల్లంఘిస్తూ విక్రయిస్తున్న సరైన మందుల అధిక వాడకం కూడా ప్రమాదకరంగా మారుతోంది.

**మత్తు కలిగించే పదార్థాల ముప్పు..** దగ్గు మందుల్లో తరచుగా ఉపయోగించే కొన్ని రసాయనాలు, ముఖ్యంగా కోడైన్ లేదా డెక్స్ట్రోమెథోర్ఫాన్ వంటివి అధిక మోతాదులో తీసుకున్నప్పుడు కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. రసాయనాలను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం కింద నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. మత్తు కోసం మందులను దుర్వినియోగం చేస్తున్న యువత సంఖ్య పెరుగుతోంది. కానీ, మత్తు కోసమే వీటిని అధికంగా వాడినప్పుడు, శరీరంలోని ముఖ్యమైన జీవక్రియలను నియంత్రించే కాలేయం (మందులను ప్రాసెస్ చేసే ప్రధాన అవయవం), రక్తాన్ని శుద్ధి చేసే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం అధికమవుతుంది.

**కాలేయం, కిడ్నీలపై తీవ్ర ప్రభావం..** మనం తీసుకునే ప్రతి ఔషధాన్ని జీవక్రియ ద్వారా శరీరం నుండి తొలగించడానికి కాలేయం మరియు కిడ్నీలు ప్రధానంగా పనిచేస్తాయి. ముఖ్యంగా, దగ్గు మందులలోని క్రియాశీలక పదార్థాలు, వాటిని నిల్వ చేసే పదార్థాలు అధిక మోతాదులో కాలేయం ద్వారా విచ్ఛిన్నం చేయబడతాయి. ఈ ప్రక్రియలో కాలేయంపై భారం పెరిగి, దాని సామర్థ్యం తగ్గుతుంది. అలాగే, మందులు మరియు వాటి వ్యర్థాలను మూత్రం ద్వారా శరీరం నుండి బయటకు పంపే కిడ్నీలు కూడా అధిక పనిభారం వల్ల దెబ్బతినే అవకాశం ఉంది. దీర్ఘకాలికంగా ప్రిస్క్రిప్షన్ లేకుండా లేదా అధిక మోతాదులో దగ్గు మందులను ఉపయోగించడం 'టాక్సిక్ హెపటైటిస్' (కాలేయానికి విషం) లేదా 'అక్యూట్ కిడ్నీ ఇంజ్యూరీ' (కిడ్నీల ఆకస్మిక వైఫల్యం) వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు.

**పర్యవేక్షణలో పదును అవసరం..** ఈ ప్రమాదాన్ని గుర్తించిన ఔషధ నియంత్రణ శాఖ నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై చర్యలు తీసుకుంటుంది. కానీ, దుకాణదారులు కేవలం లాభాపేక్షతో వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించడం చట్ట విరుద్ధం. ప్రభుత్వం దగ్గు మందుల విషయంలో మరింత కఠినంగా పర్యవేక్షించాలి. ప్రతి మెడికల్ షాపులో మందుల కొనుగోలు, విక్రయాల రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయడాన్ని తప్పనిసరి చేయాలి. ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా, నిరంతర తనిఖీలను నిర్వహించడం, నిబంధనలు పాటించని దుకాణాలపై లైసెన్స్ రద్దుతో పాటు కఠినమైన జరిమానాలు విధించడం ద్వారా భయం కలిగించాలి.

**డాక్టర్ సలహా తప్పనిసరి..** దగ్గు మందుల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదంపై ప్రతి పౌరుడు సమగ్ర అవగాహన కలిగి ఉండాలి. దగ్గు సమస్య దీర్ఘకాలంగా కొనసాగితే, ఇంట్లో ఉన్న పాత మందులు లేదా పక్కవారి సలహాతో మందులు వాడటం పూర్తిగా మానుకోవాలి. తప్పనిసరిగా రిజిస్టర్డ్ వైద్య నిపుణుడిని సంప్రదించి, వారి వైద్య చిట్టీ ఆధారంగా మాత్రమే ఔషధాలను కొనుగోలు చేయాలి. కేవలం తాత్కాలిక ఉపశమనం కోసం అధిక మోతాదులో మందులు వాడడం మానుకోవాలి, ఇది కాలేయం, కిడ్నీలపై శాశ్వత ప్రభావం చూపుతుందని గుర్తించాలి. ఔషధ దుకాణంలో ప్రిస్క్రిప్షన్ లేకుండా దగ్గు మందులు ఇవ్వడానికి నిరాకరిస్తే, అది చట్ట ప్రకారం సరైన, బాధ్యతాయుతమైన చర్య అని వినియోగదారులు అర్థం చేసుకోవాలి. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ, అనుమానాస్పద లేదా అనధికార విక్రయాలను డీసీఏ టోల్ ఫ్రీ నంబర్ 1800 599 6969కు తెలియజేయాలి.

# ప్రభుత్వ రంగ సంస్థల క్షీణత: ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా?

భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఒక సంక్రమణ దశలో ఉంది. దేశ అభివృద్ధికి పునాది వేసిన ప్రభుత్వ రంగ సంస్థలు నేడు అపూర్వమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితి యాదృచ్ఛికం కాదుబీ గత దశాబ్దంలో అమలైన కొన్ని త్వరపాటు నిర్ణయాలు, ఆలోచనలేని సంస్కరణలు, మరియు జాతీయ ఆస్తుల పరిరక్షణలో ప్రభుత్వ వైఫల్యమే దీనికి కారణం. ఒక దశాబ్దపు ఆర్థిక పొరపాట్లు ఒకసారి పరిశీలిస్తే భయమేస్తుంది. 2016 నవంబర్ 8 రాత్రి జరిగిన నోట్ల రద్దు నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బతీసింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ హెచ్చరించినట్టు జిడిపిలో 2% పడిపోవడం ఒక్కటే కాదు, దేశపు అనధికారిక రంగం పూర్తిగా కుదేలైంది. లక్షలాది చిన్న, మధ్య తరహా వ్యాపారాలు మూతబడ్డాయి. ఆ దెబ్బ నుంచి కోలుకునే లోపే, ప్రభుత్వం తయారీ సరిగా లేని జీఎస్టీ ను అమలు చేసింది. పలుస్థాయిల పన్నులు, క్లిష్ట మైన రిటర్నులు, చిన్న వ్యాపారులకు తీవ్రమైన భారమయ్యాయి. ఈ రెండు నిర్ణయాలు కలిసి ఆర్థిక వ్యవస్థను దీర్ఘకాలిక మాంద్యంలోకి నెట్టాయి. ప్రజలపై భారమయ్యే పన్నులు కార్పొరేట్లకు పెద్దలాభాలు తెచ్చిపెట్టాయి. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు తగ్గిన సందర్భంలో, సాధారణంగా ప్రభుత్వాలు ప్రజలకు ఆ ప్రయోజనాలు అందిస్తాయి. కానీ ఇక్కడ ధరలు తగ్గినా, పన్నులు మాత్రం పెరిగాయి. కుటుంబ ఖర్చు పెరిగాయి. అదే సమయానికి, 2019లో ప్రభుత్వం కార్పొరేట్లకు భారీ పన్ను రాయితీ ఇచ్చింది. దేశ ఖజానాకు ?1.45 లక్షల కోట్ల నష్టం జరిగినా, పెట్టుబడులు పెరగలేదు. ప్రజా రంగ సంస్థల 'ఫైర్ సేల్'. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చేపట్టిన మార్గం, అతివేగంగా ప్రైవేటీకరణ. ఇది సంప్రదాయ 'డిస్ఇన్వెస్ట్మెంట్' కాదు. ఇది జాతీయ ఆస్తుల 'అమ్మకం' ఁ అది కూడా తొందరపాటు, అత్యవసర సమయాల్లో చేసే ఫైర్ సేల్ విధానంలో. ప్రభుత్వ వాదన ఏంటంటే ప్రైవేటీకరణ వల్ల సామర్థ్యం పెరుగుతుంది, సంక్షేమ పథకాలకు నిధులు లభిస్తాయి. కానీ నిజంగా జరుగుతోందేమిటంటే లాభాలు ప్రైవేట్ రంగానికి, నష్టాలు ప్రజల భుజాలపై. అవమానకరమైన చరిత్ర పాఠాలు తెలుసుకున్నా ప్రభుత్వ తీరు మారలేదు. గత ఎన్డీయే ప్రభుత్వ కాలంలో విఎస్ఎన్ఎల్ విక్రయం తక్కువ విలువలో జరిగినట్లు అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. నేడు కూడా ఎల్ఐసి – ఐడీబీఐ, ఓఎన్జీసీ, హెచ్పీసీఎల్ వంటి



లావాదేవీలు నిజమైన డిస్ఇన్వెస్ట్మెంట్ కావుబీ అవి ప్రభుత్వం ఒక జేబులోంచి మరొక జేబులో డబ్బు మార్చినట్టు. దీర్ఘకాల ప్రమాదాలు గురించి ప్రభుత్వం దగ్గర సమాధానాలు లేవు. బ్యాంకింగ్ స్థిరత్వం: ప్రభుత్వ బ్యాంకులు 2008 గ్లోబల్ సంక్షోభాన్ని భారత్ను ఎలా రక్షించాయో దేశం మరిచిపో లేదు. ఇప్పుడు ఇవే ప్రైవేటీకరణ గురిపెట్టబడుతున్నాయి. ఎల్ఐసి భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంది. ఎల్ఐసి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రధాన ఆర్థిక ఆధారం. దానిని ప్రైవేట్ హస్తాల్లోకి ఇవ్వడం అంటే దీర్ఘకాల పెట్టుబడుల భవిష్యత్తును ప్రమాదంలో పెట్టినట్టే. సామాజిక న్యాయం పూర్తిగా తుడిచి పెట్టినట్టే. దళితులు, ఆదివాసీలు, ఓబిసిలకు ఉన్న రిజర్వేషన్లు ప్రభుత్వ వాటా 50% కంటే తక్కువైతే సహజంగానే రద్దవుతాయి. ప్రాంతీయ అభివృద్ధి కుంటుపడింది. లాభం రాకపోతే గ్రామీణ బ్యాంకు శాఖలను ప్రైవేట్ సంస్థలు కొనసాగిస్తాయా? అనుమానమే. ఇప్పటికే నిరుద్యోగం అత్యధిక స్థాయిలో ఉండగా, ప్రజా రంగ ఉద్యోగాలకు ముప్పు వస్తే దాని ప్రభావం ఘోరంగా ఉంటుంది. ఎక్కడ స్పష్టత లేదు. ఆస్తులకు విలువ ఎలా నిర్ణయించారు? రిజర్వ్ ప్రైస్ ఎలా లెక్కించారు? బిడ్డర్లను ఎలా ఎంచుకున్నారు? ప్రభుత్వం ఈ ప్రశ్నలకు సమాధానమివ్వకుండా ముందుకు సాగుతుండటం అనుమానాలు మరింత పెంచుతుంది, ముఖ్యంగా ఎలక్షన్ బాండ్స్ వివాదం వెలుగులోకి వచ్చిన తర్వాత. నిదానమైన, సంస్థ నిర్దిష్ట వ్యూహం అవసరం. అన్ని ప్రభుత్వరంగ సంస్థలు ఒకేలా ఉండవు. కొన్ని లాభాల్లోనే ఉన్నాయి. కొన్ని పునర్వ్యవస్థీకరణ చేస్తే లాభదాయకమవుతాయి. కొన్ని మాత్రమే అమ్మకానికి అనర్హం. ప్రతి సంస్థకు విడిగా వ్యూహం అవసరం. దీర్ఘకాలిక దృష్టి అవసరం. జాతీయ ఆస్తులు కాపాడే బాధ్యత అవసరం. ప్రభుత్వం తరచూ చెప్పేది – "వాణిజ్యం చేయడం ప్రభుత్వం చేయాల్సిన పని కాదు" . అయితే సత్యం ఏమిటంటే, దేశ ఆర్థిక వ్యవస్థను సరిగా నడపలేని ప్రభుత్వం, ఉద్యోగాలు సృష్టించలేని ప్రభుత్వం, సామాజిక న్యాయాన్ని కాపాడలేని ప్రభుత్వం జాతీయ ఆస్తులు అమ్మే హక్కు లేదు. భారత ప్రజా రంగం దేశ స్వావలంబనకు, సామాజిక సమానతకు, మౌలిక అభివృద్ధికి పునాది. దానిని తొందరపాటు నిర్ణయాలతో అడ్డగోలుగా విక్రయించడం భవిష్యత్తు తరాల పట్ల ఘోర అన్యాయం.

డా. ముచ్చుకోట. సురేష్ బాబు, 9989988912

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## క్విక్ హీల్ వెర్షన్26 డిజిటల్ రక్షణలో విప్లవం

హైదరాబాదు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే క్విక్ హీల్ టెక్నాలజీస్ లిమిటెడ్ కొత్తగా వెర్షన్26 ను ప్రారంభించింది, ఇది భారతీయ వినియోగదారుల కోసం డిజిటల్ గోప్యత మరియు కృత్రిమ మేధస్సుతో కూడిన పూర్తి భద్రతను అందిస్తుంది.

ఈ వెర్షన్‌లో ఎస్ఐఏ అనే గోడీప్.ఏఐ ఆధారిత భద్రతా సహాయకుడు, యాంటీఫ్రాడ్.ఏఐ వంటి మోసానికి వ్యతిరేకమైన మొదటి పరిష్కారం, గోడీప్.ఏఐ ఆధారిత అంచనా వేసే థ్రెట్ హంటింగ్ సాంకేతికత వంటి ఆధునిక సాంకేతికతలు కలిపి, భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ప్రమాదాలను ముందుగానే నిరోధించగల సామర్థ్యాన్ని ఇస్తాయి. డార్క్ వెబ్ మానిటరింగ్ 2.0 ద్వారా ఆధార్, పాన్, పాస్‌పోర్ట్ వంటి వ్యక్తిగత డేటాను నిరంతరం రక్షించడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది, అలాగే మెటాప్రొటెక్ట్ సౌకర్యం ద్వారా అన్ని పరికరాల భద్రతను ఒకే డ్యాష్‌బోర్డ్ ద్వారా నియంత్రించవచ్చు.

వెర్షన్26 వినియోగదారులకు సరళమైన ఇంటర్‌ఫేస్ ద్వారా భద్రతా అలర్ట్‌లు, స్కాన్‌లు, ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు తదితర పరికరాల నిర్వహణను సులభంగా చేయగలిగే అవకాశం ఇస్తుంది. ఈ పరిష్కారం బ్యాకప్, రీస్టోర్, ఫైల్ రికవరీ వంటి సౌకర్యాలను అందిస్తూ, సిస్టమ్ పనితీరును మెరుగుపరుస్తుంది.

క్విక్ హీల్ వెర్షన్26 విండోస్ 8, 10, 11 లో అందుబాటులో ఉండి, వినియోగదారులు డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా అనుభవం పొందేలా చేస్తుంది, భద్రతను పూర్ణంగా కలిగిన కొత్త దశను ప్రారంభిస్తుంది.వెర్షన్26 వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని, ఆన్‌లైన్ లావాదేవీలను, బ్యాంక్ ఖాతాలు మరియు యుపిఐ లను మోసపూరిత దాడుల నుండి రక్షిస్తుంది. ఫిషింగ్ లింకులు, నకిలీ వెబ్‌సైట్‌లు, స్నేహపూర్వక కనిపించే మోసపూరిత యుపిఐ అడిగే అడిగింపులు అన్నీ ద్వారా ముందుగానే గుర్తించబడతాయి. ఇది వినియోగదారుల ఆర్థిక నష్టాన్ని మరియు గుర్తింపును రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. సెక్యూరిటీ అలర్ట్‌లు సులభంగా అర్థమయ్యే భాషలో ఉంటాయి, మరియు వినియోగదారులు దాన్ని స్వయంగా అర్థం చేసుకుని దశలవారీగా పరిష్కరించవచ్చు, దీని వలన సైబర్ భద్రత ప్రతి వయస్సుడికి సులభం అవుతుంది.

## సీక్వెంట్-వియాష్ విలీనం జంతు ఆరోగ్య రంగం బలోపేతం

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న సీక్వెంట్ సైంటిఫిక్ మరియు వియాష్ లైఫ్‌సైన్సెస్ విలీనానికి ఎన్‌సీఎల్‌టి అనుమతి లభించడంతో భారత జంతు ఆరోగ్య రంగంలో కొత్త దశ ప్రారంభమైందిబీ ఈ విలీనంతో ఏర్పడుతున్న సంయుక్త సంస్థ ప్రపంచ జంతు ఆరోగ్య మార్కెట్లో బలమైన స్థానం సంపాదించేందుకు అవసరమైన పరిమాణం, సామర్థ్యం, ఆర్థిక స్థిరత్వం మరియు పరిశోధన-తయారీ శక్తులను సమీకరించుకోనుంది. రెండు సంస్థల సమిష్టి హెచ్1ఆర్థిక సంవత్సరం26 ఆదాయం రూ.16.5 వేల కోట్లకు, ఈబిట్డా రూ.3.2 వేల కోట్లకు చేరడం, నెట్ డెట్%-%ఈబిట్డా నిష్పత్తి 0.7 గా ఉండటం వలన పెద్ద స్థాయి సత్తా స్పష్టమవుతోంది. పెరుగుతున్న పెంపుడు జంతు చికిత్సల విభాగం మరియు జంతు ఆరోగ్య రంగంలో సాధారణ ఔషధాల అవకాశాలను వినియోగించుకోవడం ద్వారా పరిశోధన, తయారీ, సీడీఎంఒ సేవల్లో వేగవంతమైన వృద్ధికి మార్గం సుగమమవుతుంది. సంస్థల ప్రధానులు ఈ విలీనం ప్రపంచ స్థాయి నాణ్యత, నూతనత, విశ్వసనీయతతో కూడిన పరిష్కారాలను అందించే శక్తిని ఇస్తుందని పేర్కొంటూ, ఇటీవల ఫలితాల్లో కనిపిస్తున్న వేగం ఈ మార్పు ప్రారంభమేనని వెల్లడించారు.

## తాయ్‌సాట్ నుంచి భారతీయుల రక్షణపై భారత్ దౌత్య చర్యలు




దక్షిణ ఆసియాలో సైబర్ మోసం కేంద్రాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి పంపించే ప్రక్రియలో భారత ప్రభుత్వం నిరంతర చర్యలు కొనసాగిస్తూ, బ్యాంకాక్ భారత రాయబార కార్యాలయం మరియు చియాంగ్‌మై కాన్సులేట్ సమన్వయంతో నవంబర్ 18న భారత వైమానిక దళం నడిపిన రెండు ప్రత్యేక విమానాల ద్వారా థాయ్‌లాండ్ మేసాట్ ప్రాంతం నుంచి 11 మహిళలతో సహా 269 మంది భారత పౌరులను రక్షించి స్వదేశానికి తీసుకువచ్చింది. థాయ్ మరియు మయన్మార్ ప్రభుత్వ సంస్థలతో సమన్వయంతో సాగిన ఈ చర్య, మయావడ్డీ ప్రాంతంలోని మోసం కేంద్రాలపై జరిగిన దాడుల తరువాత భారతీయుల విడుదలకు దారితీసింది. గత ఏడాది నుంచి భారత మిషన్లు సైబర్ మోసం కేంద్రాల్లో బలవంతంగా పని చేయించిన 1,300 మందికి పైగా భారతీయులను తిరిగి పంపించడంలో విజయవంతమయ్యాయి. థాయ్‌లాండ్‌లో ఉద్యోగాల పేరుతో మోసపూరిత నియామకాలు పెరుగుతున్న నేపథ్యంలో, విదేశీ ఉద్యోగ అవకాశాలను స్వీకరించే ముందు తప్పనిసరిగా నియామక సంస్థల ప్రామాణికతను నిర్ధారించుకోవాలని, అలాగే థాయ్‌లాండ్‌లో వీసా రహిత ప్రవేశం పర్యాటక ప్రయాణాలకే పరిమితం చేయాలని భారత రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది.

## హెచ్‌ఏఎఫ్ స్టాన్‌లో పెట్టుబడి గేమింగ్ రంగానికి బలం

హైదరాబాద్ ఏంజెల్స్ ఫండ్ తన మొదటి గేమింగ్ పెట్టుబడిగా వేగంగా అభివృద్ధి చెందుతున్న సామాజిక గేమింగ్ వేదిక స్టాన్‌లో భాగస్వామ్యం ప్రకటించగా, ప్రపంచ గేమింగ్ సంస్థలు మరియు ప్రముఖ సాంకేతిక పెట్టుబడిదారులు పాల్గొన్న సిరీస్-ఏ రౌండ్ స్టాన్‌కు భారీ బలాన్ని అందించిందిబీ హైదరాబాదు కేంద్రంగా ప్రారంభమైన ఈ వీసీ ఫండ్ డిజిటల్-ఫస్ట్ వినియోగదారుల వేదికలు మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై దృష్టి సారిస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న వీసీలు మరియు స్టార్టప్ పరిసర వ్యవస్థలతో భాగస్వామ్యాలను బలపరుస్తోంది. 2023లో స్థాపించబడిన ఈ ఫండ్, ప్రీ-సిరీస్ ఏ నుండి సిరీస్ బి వరకు ఉన్న వృద్ధి దశ సంస్థల్లో రూ.2-4 కోట్ల పెట్టుబడులతో 10-15 అధిక వృద్ధి అవకాశాలను లక్ష్యంగా పెట్టుకుని, మూలధనంతో పాటు వ్యూహాత్మక మార్గదర్శకతను అందిస్తుంది. స్టాన్ ప్రస్తుతం 2.5 కోట్లకు పైగా డౌన్‌లోడ్‌లతో దేశవ్యాప్తంగా క్రియేటర్-ఆధారిత గేమింగ్ సముదాయాన్ని నిర్మిస్తూ, మానిటైజేషన్ సాధనాలు, ప్రత్యక్ష ఆడియో క్లబ్‌లు మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యక్తిగతీకరణతో ప్రత్యేకతను సాధించగా, ఈ నిధులను భారతదేశం మరియు మొబైల్-ముఖ్య మార్కెట్లలో విస్తరణకు, క్రియేటర్ సాధనాల మెరుగుదలకు మరియు ప్రచురణ భాగస్వామ్యాల కోసం వినియోగించాలని సంస్థ నాయకత్వం ప్రకటించింది.

## పీఎన్‌ఈయూ బీఈ వ్యాక్సిన్‌కు డబ్ల్యూహెచ్‌ఓ అనుమతి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాక్సిన్ ఫార్మాస్యూటికల్ కంపెనీ అయిన బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన పీఎన్‌ఈయూ బీఈ వీఏఎక్స్ 14 కు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌ఓ ఈ మేరకు ప్రి -క్వాలిఫైడ్ వ్యాక్సిన్ గా అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌కు చెందిన ఫార్మాస్యూటికల్స్ బయోలాజిక్స్ కంపెనీ అయిన బయోలాజికల్ ఈ (బీఈ )మేనేజింగ్ డైరెక్టర్ మహిమా దాట్ల మాట్లాడుతూ పీఎన్‌ఈయూ బీఈ వీఏఎక్స్ 14 వ్యాక్సీన్ ఆరు వారాల వయస్సు గల శిశువులకు ఇవ్వవచ్చని, చిన్నారులకు ప్రాథమిక టీకా షెడ్యూల్‌లో భాగంగా న్యుమోనియా, మెనింజైటిస్, సెప్సిస్ వంటి తీవ్రమైన వ్యాధుల నుండి రక్షణ కల్పించనుందని తెలిపారు. ఈ వ్యాక్సీన్‌కు డబ్ల్యూహెచ్‌ఓ ప్రీ-క్వాలిఫికేషన్ పొందడం మాకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ మైలురాయి అధిక-నాణ్యత గల న్యుమోకాకల్ వ్యాక్సిన్‌లకు ప్రపంచవ్యాప్త ప్రాధాన్యతను పెంచుతుందని, వీటి సరఫరాకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. డబ్ల్యూహెచ్‌ఓ యొక్క ప్రపంచ రోగనిరోధకత చొరవ ద్వారా భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా సరసమైన, నమ్మదగిన వ్యాక్సిన్‌ల జాబితాలో చేరుతుందన్నారు. ఈ మేరకు ప్రజారోగ్య భాగస్వాములకు మద్దతు ఇవ్వడానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. రోగనిరోధకత కవరేజీని విస్తరించడానికి మరియు న్యుమోకాకల్ వ్యాధి యొక్క ప్రపంచ భారాన్ని తగ్గించడానికి ఈ వ్యాక్సీన్ ఉపకరించనుందని బీఈ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా దాట్ల తెలిపారు.

## హైదరాబాద్ మహిళా బ్రాండ్లు అమెజాన్ ద్వారా వికసిస్తున్నాయి




హైదరాబాద్‌లో మహిళలు నడిపే చిన్న వ్యాపారాలు అమెజాన్ వేదికను వినియోగించి స్థానిక మరియు ఆధునిక అవసరాలకు తగిన ఉత్పత్తులను రూపొందిస్తూ దేశవ్యాప్తంగా తల్లులు, కుటుంబాలకు చేరుస్తున్నాయి. గృహ పౌష్టికాహార పదార్థాలు, సుస్థిరమైన గృహ ఉత్పత్తులు వంటి విభాగాల్లో మహిళా సాహసికత ఆవిష్కరణను పెంపొందిస్తోంది. రోరోసార్ వంటి బ్రాండ్లు, భారతీయ ఆహార సంప్రదాయాలపై ఆధారపడి, శిశువులకు సులభంగా జీర్ణమయ్యే, పోషకాహార పరమైన రెడీ-టు-ఈట్ ప్యూరీస్‌ను అందిస్తున్నాయి. అమెజాన్ లాంచ్‌ప్యాడ్, ఐఎక్స్‌డీ సప్లై-చైన్ వంటి కార్యక్రమాల సహాయంతో మహిళా వ్యాపారాల లిస్టింగ్స్ మెరుగుపడుతూ, కస్టమర్ ఆచరణను అర్థం చేసుకోవడం, సరైన ఆఫర్‌లు అందించడం, సరళమైన లాజిస్టిక్స్ ఏర్పరచుకోవడం వంటి వాటిలో వీరికి మద్దతు అందుతోంది. ఈ కథలు హైదరాబాద్‌లో మహిళలు సృజనాత్మక, లక్ష్యసహకార వ్యాపారాలను నిర్మిస్తూ, డిజిటల్ వనరులు మరియు ఉత్సాహవంతమైన వ్యాపార సంస్కృతిని ఉపయోగించి భవిష్యత్తు వినియోగదారు ఆవిష్కరణలో ముందుండటాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

## లాభాల్లో ముగిసిన సూచీలు..

### రికార్డు గరిష్ఠాలకు కాస్త దూరంలో..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు ఫైనాన్షియల్, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. హెచ్‌డీఎఫ్‌సీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ సూచీలకు దన్నుగా నిలిచాయి. ఈ క్రమంలోనే గతేడాది సెప్టెంబర్‌లో నమోదు చేసిన రికార్డు గరిష్ఠాలకు కాస్త దూరంలో నిలిచాయి.

సెన్సెక్స్ ఉదయం 85,470.92 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,186.47) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 85,801.70 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 446.21 పాయింట్ల లాభంతో 85,632.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 139.50 పాయింట్ల లాభంతో 26,192.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.71గా ఉంది. గతేడాది సెప్టెంబర్ 27న సెన్సెక్స్ 85,978 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాలను తాకగా.. నిఫ్టీ 26,277 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠాలను నమోదు చేసింది.

సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా రాణించాయి. ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టైటాన్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.14 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4063 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఈచర్ ప్రో ఎక్స్ డీజిల్ భారత చివరి మైలులాజిస్టిక్స్



ఈచర్ ట్రక్కులు మరియు బస్సులు కొత్త ఈచర్ ప్రో ఎక్స్ డీజిల్ రేంజ్‌ను ప్రారంభిస్తూ, భారతదేశంలో చివరి మైలు లాజిస్టిక్స్‌ను రూపాంతరం చేయడానికి దృష్టి సారించాయి. ఈ రేంజ్‌ను ఇ-కామర్స్, ఎఫ్ఎంసిజి, కోల్డ్ చైన్, పండు-కూరగాయల, పార్సల్ మరియు కూరియర్ విభాగాల కోసం వినియోగదారులతో సహకారంతో రూపొందించారు. కొత్త "ఇ449" ఇంజిన్ ద్వారా అత్యుత్తమ ఇంధన సామర్థ్యం, డ్రైవర్ సౌకర్యం మరియు ఉన్నత యుటైమ్‌ను అందిస్తూ, 10 అడుగుల 8 అంగుళాల కార్గో డెక్క్, 30,000 కిమీ సేవా అంతరాలు వంటి ఫీచర్లతో ఖర్చులు తగ్గించి లాభాన్ని పెంపొందించే విధంగా డిజైన్ చేయబడింది. విభాగం-లీడింగ్ సౌకర్యాలు, సేఫ్టీ ఫీచర్లు, మై ఈచర్ యాప్ ద్వారా కనెక్టివిటీ, ప్రిడిక్టివ్ డయాగ్నోస్టిక్స్, రియల్-టైమ్ మానిటరింగ్ వంటి ఆధునిక టెక్నాలజీ వలన ఆపరేషనల్ కంట్రోల్ మరియు భద్రతను పెంచుతూ, డ్రైవర్ అవసరాలను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టి రూపొందించబడింది. 3టన్ మరియు 3.5టన్ జివిడబ్ల్యు వెరిఅంట్లలో లభించే ఈ రేంజ్, ఎలక్ట్రిక్ వెర్షన్‌తో పాటు, స్మార్ట్, సుస్థిర మరియు సమర్థవంతమైన లాజిస్టిక్స్ పరిష్కారాల్లో ఈచర్ నూతన దశను ప్రతిబింబిస్తోంది.

## ఆమజాన్ క్రియేటర్ ప్రోగ్రామ్స్ రెండు కోట్ల షాపర్ల చేరిక

ఆమజాన్ ఇండియా క్రియేటర్ ప్రోగ్రామ్స్ ఈ సంవత్సరం 2 కోట్లకు పైగా షాపర్లను చేరువ చేసింది, ఫెస్టివ్ సీజన్ క్రమంలో 1 లక్ష క్రియేటర్ల నుండి 1.25 లక్షలకు పెరిగి 25% వృద్ధిని సాధించింది. క్రియేటర్-నడిపిన కొనుగోళ్లు పెద్ద పాత నగరాల కంటే కర్నాల్, భువనేశ్వర్, విజయవాడ, డెహ్రాడూన్ వంటి నాన్-మెట్రో నగరాల నుంచి 70%గా వచ్చాయి. అమెజాన్ ఇన్ఫ్లుయెన్సర్ ప్రోగ్రామ్లో టెక్నాలజీ, ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, పేరెంటింగ్, ఫిట్నెస్ వంటి విభాగాల 1.25 లక్షల పైగా క్రియేటర్లు చేరారు, వారు తామె సృష్టించిన కంటెంట్ ద్వారా వినియోగదారులకు వ్యక్తిగత, సరళమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తున్నారు. అమెజాన్ లైవ్ వంటి ఇంటరాక్టివ్ లైవ్ షాపింగ్ ఫార్మాట్లు, షార్ట్ ఫార్మ్ వీడియోలు, షాపింగ్ వీడియోలు వినియోగదారులను క్రియేటర్ కంటెంట్‌తో నేరుగా కలిపి, 43 మిలియన్ల నిమిషాలపాటు వీక్షణను సాధించాయి. ఈ కార్యక్రమాల ద్వారా ఆమజాన్ డిజిటల్ ఎకానమీలో క్రియేటర్-నడిపిన వ్యాపార వృద్ధిని ప్రోత్సహిస్తూ, షాపింగ్‌ను మరింత నిజమైన, ఇంటరాక్టివ్, మరియు సులభమైన అనుభవంగా మార్చుతోంది. ఇన్ ఫ్లుయెన్సర్స్ నేర్చుకోవడానికి, పాల్గొనడానికి మరియు అభివృద్ధి చెందడానికి మాధ్యమానని కేటాయించే అమేజాన్ లైవ్ & షాపింగ్ వీడియోస్, అమేజాన్ ఇన్ ఫ్లుయెన్సర్ ప్రోగ్రాం, స్పెషల్ కాటగిరి ప్రోగ్రాంస్, క్రియేటర్ సెంట్రల్, క్రియేటర్ యూనివర్సిటీ, ఎలివేట్, మరియు క్రియేటర్ కనక్ట్ వంటి ప్రోగ్రాంస్ తో భారతదేశంలో క్రియేటర్ నెట్ వర్క్ లో



Amazon.in పెట్టుబడిని కొనసాగిస్తోంది. అమేజాన్ క్రియేటర్ ప్రోగ్రాంస్ ఆధునిక విశ్లేషణలు, సామర్థ్యం అంశాలు మరియు మానిటైజేషన్ సాధనాలతో ఇన్ ఫ్లుయెన్సర్స్ ను సిద్ధం చేస్తాయి, ఇవి భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో స్థిరంగా అభివృద్ధి చెందడానికి మరియు వారి వృద్ధిని ప్రేరేపించడంలో సహాయపడతాయి.

## మరుతి సుజుకి స్మార్ట్ ఫైనాన్స్ 2.5 మిలియన్లు




మరుతి సుజుకి స్మార్ట్ ఫైనాన్స్ 2020 నుండి 2.5 మిలియన్ల కారు రుణాలను విరాళంగా అందించింది, మొత్తం విలువ ₹1,70,000 కోట్లు పైగా. ఇది భారత్‌లో మొదటి పూర్తి డిజిటల్ కారు ఫైనాన్సింగ్ ప్లాట్‌ఫాం, కస్టమర్లకు సులభమైన, పారదర్శకమైన మరియు ఎక్కడినుండి అయినా అందుబాటులో ఉండే అనుభవాన్ని అందిస్తుంది. అరీనా మరియు నెక్సా కస్టమర్ల కోసం 35 ఫైనాన్స్ భాగస్వాములు మొత్తం దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నారు, ఇది కారు కొనుగోలుదారులకు అనుకూలమైన, వేగవంతమైన, సులభమైన రుణ సేవలను అందిస్తుంది.

మరుతి సుజుకి స్మార్ట్ ఫైనాన్స్ కస్టమర్లను మొదటి దశ నుండి రుణ ఆమోదం వరకు పూర్తిస్థాయి డిజిటల్ ప్రయాణంలో సుముఖంగా చేర్చింది. కస్టమర్లు వారి ఇల్లు లేదా ఎక్కడినుండి అయినా రుణ దరఖాస్తు, ఆన్‌లైన్ రుణ ఆమోదం, రియల్ టైమ్ ప్రగతి ట్రాకింగ్ వంటి సౌకర్యాలను కొన్ని క్లిక్‌లతో పొందవచ్చు. వేతనభ ఆర్జీ మరియు స్వీయ-ఉద్యోగుల కోసం ముందుగా ఆమోదించబడిన, అనుకూల రుణ ఆఫర్లు, మరియు వివిధ ఫైనాన్సర్ల మధ్య పోల్చుకోవడం వంటి ప్రత్యేక సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

కారు రుణ ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి, అరీనా మరియు నెక్సా చానల్స్ కోసం క్యూఆర్ కోడ్‌లు దేశవ్యాప్తంగా పంపిణీ చేయబడ్డాయి, కస్టమర్లు ఒక సులభమైన స్కాన్ ద్వారా తమ కారు ఫైనాన్సింగ్ ప్రయాణాన్ని ప్రారంభించవచ్చు. ఈ డిజిటల్ ఆవిష్కరణ కారు కొనుగోలుదారులకు సమగ్ర, సులభమైన, మరియు ఆధునిక రుణ అనుభవాన్ని అందిస్తూ, మరుతి సుజుకి కస్టమర్ కేంద్రిత ఆవిష్కరణకు నూతన దశను చేర్చింది.

## టాటా సియెరా కొత్త సంస్కరణ భారతంలో ప్రదర్శన

టాటా మోటార్స్ తాజాగా ప్రసిద్ధ టాటా సియెరా ఎస్‌యూవీ ఉత్పత్తి సిద్ధ సంస్కరణను ప్రదర్శించింది. 1991లో ప్రారంభమైన అసలు సియెరా వారసత్వాన్ని, ప్రత్యేక డిజైన్ డిఎన్‌ఎని, స్వేచ్ఛ, వ్యక్తిత్వం, అన్వేషణ ఆత్మను నూతన తరం కోసం రీ-ఇమాజిన్ చేసింది. నవీన సియెరా ఎస్‌యూవీ యొక్క విశేషాలు, భవిష్యత్తుకు దృష్టి సారిస్తూ, తాత్కాలికంగా నమ్మకమైన మరియు సాహసోపేతమైన రూపంలో రూపుదిద్దబడినట్లు పేర్కొన్నారు. ఈ కొత్త సియెరా 25 నవంబర్ 2025న అధికారికంగా విడుదల కానుంది.

ప్రదర్శన సందర్భంగా, భారతీయ సృజనాత్మకతను ప్రతిబింబించే సంగీతం, కళ, ఫ్యాషన్, మరియు జీవనశైలి రంగాల్లో ప్రత్యేక సహకారాలను కూడా హైలైట్ చేశారు. ఢిల్లీ వాచ్ కంపెనీ, డివైన్, గల్లీ ల్యాబ్స్, హ్యూమ్ఎన్, నప్పా డోరి, స్టార్‌బక్స్ వంటి బ్రాండ్లు ఎస్‌యూవీ యొక్క స్వతంత్ర భావన, ఆవిష్కరణ మరియు వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఉత్పత్తులను రూపొందించాయి. వీటిలో లిమిటెడ్ ఎడిషన్ వాచ్‌లు, సంగీత సృష్టులు, ఫ్యాషన్ మరియు ట్రావెల్ యాక్సెసరీస్, ప్రత్యేక టంబ్లర్లు ఎస్‌యూవీ డిజైన్ మరియు డిఎన్‌ఎని ప్రదర్శిస్తున్నాయి.

ఈ సంయుక్త ప్రదర్శనలు సియెరా ఎస్‌యూవీ భావనను విస్తరిస్తూ, భారతీయ సాంస్కృతిక వైవిధ్యాన్ని మరియు సృజనాత్మకతను



ప్రోత్సహిస్తున్నాయి. ప్రతి సహకారం ఎస్‌యూవీ కథనంలో ప్రత్యేక పునర్విన్యాసాన్ని చేర్చుతూ, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని, సాహసోపేత అన్వేషణను, మరియు తరాల క్రాస్ లోనూ కొనసాగే ప్రయాణాలకు ప్రేరణని అందిస్తుంది.

## హైదరాబాదు టిఆర్‌ఎస్‌టి01 ప్రపంచం మొదటి ఏఐ పిఎఐపి

హైదరాబాద్ ఆధారిత క్లైమేట్-టెక్ కంపెనీ టిఆర్‌ఎస్‌టి01 సిఓపి30లో ప్రపంచంలోనే మొదటి ఏఐ-ఎనేబుల్ పారిస్ అగ్రిమెంట్ ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫాం (పిఎఐపి)ను ప్రవేశపెట్టింది. మలావీ ఈ ఆధునిక ఏఐ-చాలిత ఎన్విరాన్‌మెంటల్ ట్రెజరీని మొదటి దేశంగా ఉపయోగించడం ప్రారంభించి, పారిస్ అగ్రిమెంట్ కింద ట్రాన్స్పరెన్సీ, అకౌంటబిలిటీ, ఇన్వెస్టర్ విశ్వాసానికి కొత్త గ్లోబల్ స్టాండర్డ్‌ను ఏర్పరిచింది. పిఎఐపి, మలావీ యొక్క ఎన్విరాన్‌మెంటల్ ట్రెజరీకి సాంకేతిక మద్దతుగా, దేశాల కోసం కాలమాన, ఖచ్చితమైన గ్రీన్‌హౌస్ గ్యాస్ మోనిటరింగ్, ప్రాజెక్ట్ ఆడిట్ మరియు ఫైనాన్స్ వ్యవస్థను కలిపి ఒక విప్లవాత్మక పరిష్కారం అందిస్తుంది.

టిఆర్‌ఎస్‌టి01, గ్రీన్ ఎకనమీ పార్ట్‌నర్‌షిప్ (జిఇపి)తో కలసి, ఏఐ, స్మార్ట్ కాంట్రాక్ట్స్, సాటిలైట్ అనలిటిక్స్, మెషీన్ లెర్నింగ్ మరియు బ్లాక్‌చైన్ ఆధారిత డిజిటల్ ఎంఆర్‌వి (మేజర్‌మెంట్, రిపోర్టింగ్ & వెరిఫికేషన్) వ్యవస్థను రూపొందించింది. పిఏఐపి ఉద్గారాల విలువ గొలుసులోని అన్ని దశలను - జాతీయ ఇన్వెంటరీ, ప్రాజెక్ట్ జనరేషన్, వాలిడేషన్, ఆక్షన్, ఇంపాక్ట్ మోనిటరింగ్, రిటైర్మెంట్ - ఒకే డిజిటల్ ఎకోసిస్టంలో కలిపి, గ్లోబల్ సౌత్ దేశాలకువ్యాసం 6 అమలును వేగవంతం చేస్తుంది.

టిఆర్‌ఎస్‌టి01 మరియు జిఇపి పిఎఐపిను అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉచితంగా అందించడానికి యోచిస్తున్నారు, దీని ద్వారా క్లైమేట్ టెక్నాలజీ లో సమానమైన ప్రాప్తిని సాధించి, వ్యాసం 6 అమలు వేగవంతం చేయడానికి సహాయపడతాయి. ఈ ప్లాట్‌ఫారం ప్రతి టన్ను $CO_2$, ప్రతి హెక్టేర్ పునరుద్ధరణ, ప్రతి డాలర్ పెట్టుబడిని ఖచ్చితంగా కొలుస్తూ, బ్లాక్‌చైన్ ద్వారా డేటా భద్రత మరియు ట్రాన్స్పరెన్సీని అందిస్తుంది, తద్వారా దేశాలు, ఇన్వెస్టర్లు నమ్మకాన్ని పొందుతారు.

## హ్యుందాయ్ సామర్థ్ ఇండియా సమ్మిట్ ప్రారంభం

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ 'సామర్థ్ బై హ్యుందాయ్' అగ్ని ముఖ్యతలో భారతదేశంలో మొదటి సామర్థ్ ఇండియా సమ్మిట్ మరియు ఎక్స్‌పోను నిర్వహించింది, దీని లక్ష్యం వికలాంగత కలిగిన వ్యక్తుల కోసం సమానత్వం, ప్రాప్యత మరియు సాధికారతను ముందుకు తీసుకురావడం. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కార్పొరేట్ నేతివ్స్, స్టార్టప్‌లు, నగర రూపకల్పన నిపుణులు మరియు సాంకేతిక శాస్త్రవేత్తలు పాల్గొని, సహాయక సాంకేతికత, ప్రాప్యమైన డిజైన్, మరియు సమాజంలో అడ్డంకులను తొలగించే మార్గాలను చర్చించారు. సమ్మిట్‌లో సామర్థ్ యాక్సెసిబిలిటీ మ్యాట్రిక్స్ ను పరిచయం చేసి, ప్రాస్థానిక మరియు జాతీయ స్థాయిలో ప్రాప్యత ప్రమాణాలను మాన్యువల్‌గా పరిశీలించే పద్ధతిని అందించింది. అదనంగా, హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ సహాయక సాంకేతికత స్టార్టప్‌లకు మెంటర్‌షిప్, నిధుల మద్దతును ప్రకటించింది, తద్వారా ఈ స్టార్టప్‌లు వికలాంగత కలిగిన వ్యక్తుల జీవితాలను మెరుగుపరిచే ఆవిష్కరణలను రూపొందించి విస్తరించగలవు. ఈ సదస్సు 25 స్టార్టప్‌లను కూడా ప్రదర్శించింది, వీటిలో అత్యాధునిక సాంకేతిక పరిష్కారాలు, వ్యక్తుల ప్రాప్యత మరియు



స్వతంత్రతను పెంపొందించే మార్గాలను చూపించాయి. సమ్మిట్ ద్వారా హ్యుందాయ్ టెక్నాలజీని సామాజిక సమానత్వం కోసం ఉపయోగించగల శక్తిగా చూపిస్తూ, భారతీయ సమాజంలో సమానావకాశాలను సాధించే పునాదులు వేసింది.

## సైబర్‌భద్రత నియామకాలలో తెలంగాణ దేశం అగ్రస్థానం

ఇండీడ్ తాజా సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా సైబర్‌భద్రత ఉద్యోగ ప్రకటనల్లో తెలంగాణ అత్యధిక వాటాను సంపాదించగా, గత మూడు సంవత్సరాల్లో సైబర్‌భద్రత నియామక అవసరం 34 శాతం పెరిగి, అదే సమయంలో ఈ రంగంలో ఆసక్తి చూపుతున్న అభ్యర్థుల సంఖ్య 404 శాతం పెరగడం తీవ్రమైన పోటీని సూచిస్తోందిబీ కమ్యూనికేషన్, నిస్ట్ ప్రమాణాలు, సమాచార భద్రత, పైథాన్, ఐఎస్ఓ 27001 వంటి నైపుణ్యాలపై డిమాండ్ ఎక్కువగా ఉండగా, తెలంగాణ కర్ణాటక, ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడును అధిగమించి సైబర్‌భద్రత నియామకాల కేంద్రంగా ఎదిగింది. హైదరాబాద్ సైబర్‌భద్రతను సహజంగా సమగ్రపరిచే సాంకేతిక పరిసరవ్యవస్థను నిర్మించిందని ఇండీడ్ భారత వ్యవస్థాపక ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ, ఇక్కడి సంస్థలు వేగంగా విస్తరించడంతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న దృక్పథమే రాష్ట్రాన్ని ప్రధాన సైబర్‌భద్రత కేంద్రంగా నిలబెడుతోందని తెలిపాడు. ఇంజనీర్, నిపుణుడు, విశ్లేషకుడు, సలహాదారు, నిర్మాణ రూపకర్త వంటి స్థానాలు ఎక్కువ డిమాండ్ పొందుతుండగా, 2024-2025 మధ్య దేశవ్యాప్తంగా సైబర్‌భద్రత ఉద్యోగ ప్రకటనలు 10 శాతం, అభ్యర్థుల క్లిక్‌లు 123 శాతం పెరిగి ఈ రంగంపై పెరుగుతున్న అవగాహనను బలపరుస్తున్నాయి.

## బాలూ ఫోర్జ్ ఆర్థిక ప్రగతి మరియు విస్తరణ పురోగతి

బాలూ ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆర్థిక సంవత్సరం 2వ త్రైమాసికం26 లో బలమైన వృద్ధిని సాధించి కార్యకలాపాల ద్వారా రాబడిని 34.4% పెంచి రూ. 2,995 మిలియన్లకు తీసుకెళ్లిందిబీ ఇబిఐటిడిఏ రూ. 828 మిలియన్లు, పిఏటి రూ. 650 మిలియన్లు నమోదు అయ్యాయి. హెచ్1 ఆర్థిక సంవత్సరం26 మొత్తంగా కూడా రాబడి, ఇబిఐటిడిఏ, పిఏటి అన్ని రంగాల్లో స్థిరమైన పెరుగుదల కనిపించింది. కంపెనీ హట్టర్గిలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతూ ఫోర్జింగ్, ప్రెసిషన్ మ్యాచింగ్ సామర్థ్యాలను భారీగా పెంచే దిశగా పునాది వేస్తోంది. ముఖ్యంగా రక్షణ తయారీ రంగంలో ప్రత్యేక ఫోర్జింగ్%-%మ్యాచింగ్ లైన్ వాణిజ్యీకరణ దశలోకి ప్రవేశించి, ప్రముఖ రక్షణ సంస్థల నుండి విక్రేత ఆమోదాలు పొందడంతో కంపెనీ రక్షణ అవసరాలకు కీలక భాగస్వామిగా నిలుస్తోంది. సామర్థ్య విస్తరణ, సాంకేతిక అభివృద్ధి, ఉత్పత్తి వైవిధ్యీకరణపై దృష్టి పెట్టిన కంపెనీ, సమగ్ర తయారీ వేదికను బలోపేతం చేసుకుంటూ తదుపరి వృద్ధి దశలోకి అడుగుపెడుతోంది.

## జీఈ ఏరోస్పేస్ పుణె విస్తరణకు కొత్త పెట్టుబడి ప్రకటించింది

జీఈ ఏరోస్పేస్ సంస్థ పుణె తయారీ కేంద్రం పదేళ్ల కార్యకలాపాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సైట్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు డాలర్లు 14 మిలియన్ల అదనపు పెట్టుబడిని ప్రకటించింది, ఇది గతంలో ప్రకటించిన డాలర్లు 30 మిలియన్లలో భాగం. ఈ పెట్టుబడి ఆధునిక ఇంజిన్ భాగాల కోసం ఉత్పత్తి ప్రక్రియల అప్‌గ్రేడ్‌లు, ఆటోమేషన్, సైట్ సామర్థ్య బలోపేతానికి దోహదం చేయనుంది. పుణె కేంద్రం ప్రస్తుతం ప్రపంచ వాణిజ్య జెట్ ఇంజిన్ తయారీకి అధునాతన ఏరోస్పేస్ విడిభాగాల సరఫరాదారిగా మారి, దేశ వ్యాప్తంగా 300 పైగా సరఫరాదారుల మద్దతుతో పని చేస్తోంది. ఇది 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాలకు అనుగుణంగా దేశీయ ప్రతిభ అభివృద్ధి, శిక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, పది సంవత్సరాలలో 5,000 మందికి పైగా ఉత్పత్తి సహచరులకు నైపుణ్య శిక్షణను అందించింది. అలాగే ఐఎస్ఓ14001, ఐఎస్ఓ45001 ప్రమాణాలతో సుస్థిరత్వం, నాణ్యత, కార్యాచరణ శ్రేష్ఠతపై తన నిబద్ధతను మరింత బలపరచింది.

## హెూండా ఎలివేట్ ఏడీవీ కొత్త ఎడిషన్ హైదరాబాద్‌లో ప్రారంభం




హెూండా కార్స్ ఇండియా హైదరాబాద్‌లో తమ ప్రజాదరణ పొందిన ఎలివేట్ ఎస్‌యూవీకి ప్రత్యేకంగా రూపుదిద్దిన స్టైలిష్ మరియు బోల్డ్ ఏడీవీ ఎడిషన్‌ను ఆవిష్కరించింది. చురుకైన జీవనశైలిని అనుసరించే యువతను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ మోడల్, బలమైన బాహ్య రూపకల్పన, నూతన ఫీచర్లు, అధునాతన హెూండా సెన్సింగ్ భద్రతా వ్యవస్థ, 1.5 లీటర్ ఐ-వీటీఈసీ ఇంజిన్, 6-స్పీడ్ మ్యాన్యువల్ మరియు 7-స్పీడ్ సీవీటీ ట్రాన్స్‌మిషన్ ఎంపికలతో అందుబాటులో ఉంది. నలుపు-నారింజ రంగుల కలయికతో మరింత స్పోర్టీగా రూపొందించిన ఇంటీరియర్, గ్లాసీ బ్లాక్ గ్రిల్, ఆరెంజ్ హైలైట్స్, ప్రత్యేక డెకాల్స్, నలుపు అల్లాయ్ వీల్స్ వాహనానికి మరింత ఆకర్షణీయమైన రూపాన్ని ఇస్తాయి. అధిక గ్రౌండ్ క్లియరెన్స్, విశాలమైన ఇంటీరియర్, పెద్ద కార్గో స్పేస్ కారణంగా నగర ప్రయాణాలు, దీర్ఘ దూర డ్రైవ్‌లు రెండింటికీ ఈ మోడల్ సరిపోతుంది. ఏస్ెబాడీ స్ట్రక్చర్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, లేన్‌వాచ్ కెమెరా, ట్రాక్షన్ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్, మల్టీ-యాంగిల్ రియర్ కెమెరా వంటి కీలక భద్రతా ఫీచర్లు అమర్చబడ్డాయి. హెూండా కనెక్ట్‌తో 37 స్మార్ట్ కార్ ఫీచర్లు, 5 సంవత్సరాల ఉచిత సబ్‌స్క్రిప్షన్ లభిస్తాయి. 3 సంవత్సరాల అపరిమిత కిలోమీటర్ల వారంటీతో పాటు 7 సంవత్సరాల వరకు పొడిగించిన వారంటీ, 10 సంవత్సరాల వరకు 'ఎనిటైమ్ వారంటీ' కూడా అందుబాటులో ఉంది. ఎక్స్-షోరూమ్ ధరలు సింగిల్ టోన్ ఎంపికలో రూ. 15.29 లక్షల నుంచి, డ్యూయల్ టోన్ ఎంపికలో రూ. 16.66 లక్షల వరకు ఉన్నాయి.

## వివాహ వేళ హెయిర్‌స్టైల్ సంరక్షణకు డైసన్ నిపుణుల చిట్కాలు



వివాహ కాలంలో ఎన్నో కార్యక్రమాలు, వేడుకలు, వేగవంతమైన సిద్ధమైన పనుల మధ్య జుట్టును ఆరోగ్యంగా, శుభ్రంగా, స్టైలిష్‌గా ఉంచేందుకు డైసన్ గ్లోబల్ విద్యా అధిపతి ఏమీ జాన్సన్ కొన్ని సులభమైన సౌందర్య చిట్కాలు సూచించారు. హైడ్రేటింగ్ మాస్కులు, స్కాల్ప్ ఎక్స్‌ఫోలియేషన్, సిల్క్ పిలోకేస్‌తో ప్రారంభమయ్యే సప్తాహ ప్రిపరేషన్‌తో ఆరోగ్యకరమైన జుట్టు పొందవచ్చని ఆమె తెలిపి, మెహందీ కోసం ఎయిర్‌రాప్ ఐ.డి. మల్టీ-స్టైలర్‌తో వేగంగా తరగని వేవ్స్, కర్ల్స్ సులభంగా చేసుకోవచ్చని వివరించారు. సంగీత వేడుకల కోసం ఏర్‌స్ట్రైట్ స్ట్రెయిటనర్ వేడి ప్లేట్లు లేకుండానే సహజమైన మెరుపు, ఫ్రిజ్ లేని లుక్ ఇస్తుందని, హల్దీ వేడుకలో సప్పెనిక్ న్యూరల్ డ్రైయర్ స్కాల్ప్‌ను కాపాడుతూ సహజమైన లుక్ అందిస్తుందని సూచించారు. పెళ్లి వేళ, రిసెప్షన్ సమయంలో ఎయిర్‌రాప్ ఐ.డి.తో త్వరగా కర్ల్స్ రిఫ్రెష్ చేసుకోవడం ద్వారా ప్రతి వేడుకకు సరిపోయే మెరిసే హెయిర్‌స్టైల్‌ను సులభంగా కొనసాగించవచ్చని తెలిపారు.

## ఆక్సిస్ మ్యూచువల్ ఫండ్ మైక్రో-ఇన్వెస్ట్‌మెంట్ ప్రారంభం

ఆక్సిస్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా పరిచయం చేసిన మైక్రో-ఇన్వెస్ట్‌మెంట్ ఫీచర్ ద్వారా భారతీయులకు చిన్న మొత్తాలతో సులభంగా, భయంకరత లేకుండా పెట్టుబడి ప్రారంభించుకునే అవకాశం లభించింది. ఒక్కో స్కీమ్‌కి కేవలం ₹100తో మొదలు పెట్టి, ₹1000తో పది వివిధ స్కీమ్‌లలో విభజించుకోవచ్చు, ప్రదర్శనను ట్రాక్ చేసి మార్కెట్ పనితీరును అనుభవించవచ్చు. ఇది చిన్న మొత్తాలతో నేర్చుకుంటూ, విస్తరణ, రిస్క్, రాబడి, డైవర్సిఫికేషన్ వంటి ఆర్థిక అంశాలను గణనీయంగా అర్థం చేసుకోవడానికి అవకాశం ఇస్తుంది. మైక్రో-ఇన్వెస్ట్‌మెంట్ ద్వారా పెట్టుబడిదారులు స్వల్ప ముప్పు కలిగిన నిర్ణయాలతో మొదలుపెట్టి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుని, దీర్ఘకాలిక సంపద సృష్టికి దారి చూపించే స్థిరత్వం, క్రమశిక్షణ, మరియు పెద్ద నేర్చికోరికను పొందగలుగుతారు.



"మనం మనకు ఏమి జరుగుతుందో దాని నుండి కాదు, మనం స్పందించే ధైర్యం నుండి అర్థాన్ని రూపొందిస్తాము."
కేథరీన్ హేల్




"పౌరులు లోతుగా ఆలోచించి, గౌరవంగా విభేదించే చోట ప్రజాస్వామ్యం వృద్ధి చెందుతుంది."
డాక్టర్ ఫెలిక్స్ మోరో



"జిజ్ఞాస అనేది సైన్స్ యొక్క ఇంజిన్, కానీ తత్వశాస్త్రం దాని స్టీరింగ్ వీల్."
నాడియా ఫ్రాస్ట్

# 10వసారి సీఎంగా నీతీశ్ ప్రమాణ స్వీకారం

● నితీష్‌తో పాటు 19 మంది మంత్రులు ప్రమాణం ● పెద్ద కూటమిలోని చిన్న పార్టీలకు కూడా ప్రాతినిధ్యం ●మోదీ, అమిత్ షా, చంద్రబాబు హాజరు ● హాజరైన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు



పట్నా : బిహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ గురువారం పదోసారి ప్రమాణం చేశారు. పట్నాలోని గాంధీ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్నాథ్సింగ్, ఏపీ సీఎం చంద్రబాబు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి నీతీశ్తోపాటు 19 మంది మంత్రులు ప్రమాణం చేశారు. బీజేపీ నుంచి సీనియర్ నాయకుడు సామ్రాట్ చౌధరి, దిలీప్ జైశ్వాల్, మంగల్ పాండే, రామ్కృపాల్ యాదవ్, సంతోష్ సుమన్ తదితరులు మంత్రులుగా ప్రమాణం చేశారు. జేడీయూ నుంచి విజయ్ కుమార్ చౌధరి, బిజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రోవన్ కుమార్, లేసి సింగ్, సునీల్ కుమర్ల చేత గవర్నర్ అమాత్యులుగా ప్రమాణం చేయించారు. ఎల్జేపీ- రామ్విలాస్ పాసవాన్, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందూస్తాన్ అవామ్ మోర్చా నుంచి ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. జనవరిలో కేబినెట్ విస్తరణ ఉంటుందని ఎన్డీయే వర్గాలు తెలిపాయి.అయితే బుధవారం జరిగిన ఎన్డీయే ఎమ్మెల్యేల సమావేశంలో శాసనసభాపక్ష నేతగా ఆయనను ఎన్నుకున్నారు. తాను ఎన్నిక కాగానే సీనియర్ నేతలు వెంటరాగా నీతీశ్, గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ వద్దకు వెళ్లారు. రాజీనామా సమర్పించి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తనకు మద్దతిస్తున్న ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన లేఖను ఆయనకు అందజేశారు. నీతీశ్ రాజీనామాను ఆమోదించిన గవర్నర్, కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సూచించారు. విరామం లేకుండా వెంటనే కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రారంభమైంది.

**ఎన్నికల్లో ఎన్డీఏ ఆధిపత్యం :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నీతీశ్ మోదీ కాంబినేషన్ మరోసారి ఫలించింది. మొత్తం 243 స్థానాల్లో ఎన్డీయే 202 సీట్లు గెలుచుకొని ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో అత్యధిక విజయాలు సాధించిన పార్టీగా బీజేపీ నిలిచింది. 101 స్థానాల్లో పోటీ చేసిన భాజపా 89 సీట్లు గెలుచుకుంది. స్ట్రైక్ రేట్ 88 శాతానికి చేరింది. అదే సంఖ్యలో పోటీ చేసిన జేడీయూ 85 స్థానాలు గెలిచి తక్కువ తేడాతో రెండో స్థానంలో నిలిచింది. ఎన్డీఏ విజయోత్సాహంలో భాగంగా 19 మంది ఎమ్మెల్యేలతో కొత్త మంత్రివర్గం రూపుదిద్దుకుంది.పార్టీవారీగా కొత్త మంత్రుల సంఖ్య ఇలా ఉంది:బీజేపీ - 10, జేడీయూ - 6 , ఆర్ఎల్ఎం, హెచ్ఏఎం, లోక్ జన్శక్తి (రాంవిలాస్) ఒక్కొక్కరి చొప్పున ఇలా పెద్ద కూటమిలోని చిన్న పార్టీలకు కూడా ప్రాతినిధ్యం లభించింది.పదోసారి సీఎం అరుదైన రికార్డు బిహార్ రాజకీయాల్లో అత్యంత కాలం పదవిలో కొనసాగిన ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్



ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇప్పటి వరకు మొత్తం 19 సంవత్సరాలు బిహార్ను నడిపించారు.బీజేపీ నుంచి సీనియర్ నాయకుడు సామ్రాట్ చౌధరి, దిలీప్ జైశ్వాల్, మంగల్ పాండే, రామ్కృపాల్ యాదవ్, సంతోష్ సుమన్ తదితరులు మంత్రులుగా ప్రమాణం చేశారు. జేడీయూ నుంచి విజయ్ కుమార్ చౌధరి, బిజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రోవన్ కుమార్, లేసి సింగ్, సునీల్ కుమర్ల చేత గవర్నర్ అమాత్యులుగా ప్రమాణం చేయించారు. 2000లో కేవలం ఏడు రోజులు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన, తర్వాత క్రమంగా రాజకీయ బలం పెంచుకొని, వివిధ కూటములతో కలిసి అనేక దఫాలు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు పదోసారి సీఎంగా ప్రమాణం చేసి అరుదైన రికార్డు సృష్టించారు.

# పెను సవాళ్లుగా '25' హామీలు

● నీతీశ్ కొత్త సర్కార్ అధిగమించేనా? ● ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు ఎంత వరకు సాధ్యం ● ఇప్పటికే అమల్లోకి వచ్చిన ముఖ్యమంత్రి మహిళా రోజ్ గార్ యోజన ● కోట్లాది మహిళలకు ఇంకా అందని పదివేల రూపాయలు ● కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ ఎన్నో అనుమానాలు ● హామీలే గెలిపించాయి- నెరవేర్చడమే పెద్ద సవాల్



పట్నా : జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ రికార్డు స్థాయిలో 10వ సారి బిహార్ సీఎం అయ్యారు. గురువారం ఉదయం పట్నా నగరంలోని గాంధీ మైదాన్ వేదికగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలో 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా,ఈసారి 202 సీట్లతో తిరుగులేని మెజారిటీని అధికార ఎన్డీఏ కూటమి కైవసం చేసుకుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ చేసుకుంటున్న ఎన్డీఏ కూటమి మరో ఐదేళ్ల వరకు ఢోకా లేదా? ఎన్నికల సమయంలో ఇచ్చిన 25 ప్రధాన హామీల మాటేంటి? ఈ పాతిక హామీలను నెరవేర్చడం సులభమైనా పనేనా ? ఎన్డీఏ కూటమి నాయకుడు నీతీశ్ ఇప్పుడేం చేస్తారు? కొత్త సర్కారు ఏర్పాటైన వేళ రాజకీయ వర్గాలను ఇలాంటి ప్రశ్నలు తొలుస్తున్నాయి.అయితే ప్రమాణస్వీకారంతో పని అయిపోలేదన్నది సుస్పష్టం. అసలు కథ ఇప్పుడే మొదలైందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. త్వరలో పశ్చిమ బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో బంగాల్ను బీజేపీ అత్యంత ప్రతిష్టాత్మంగా భావిస్తోంది. ఈ క్రమంలో బంగాల్ ఎన్నికల ముంగిట బిహార్లో ఇచ్చిన అమలు అనేది చాలా కీలకంగా మారనుంది. దీంతో భారీ నిధులు ఉంటేనే సాధ్యమయ్యే 25 హామీల అమలు ఎన్డీఏ కూటమికి ఛాలెంజింగ్గా మారిన పరిస్థితి నెలకొంది.బిహార్లో వరుస విజయాలు ఎన్డీఏ కూటమిపై ప్రజలకు పెరుగుతున్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇంతలా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నప్పుడు, వారి అంచనాలను అందుకోవాలనే ఒత్తిడి సీఎం సీటులో కూర్చున్న వారిపై పడుతుంది. ఈ టర్మ్లో ఇదే ఒత్తిడిని సీఎం నీతీశ్ ఎదుర్కోబోతున్నారు. బిహార్లోని వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన 25 హామీలే ఈసారి ఎన్డీఏ కూటమి విజయంలో కీలక పాత్ర పోషించాయి. అందుకే వాటన్నింటిని నెరవేర్చడంపై నీతీశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది. హామీల అమలు అంటే ఆషామాషీ విషయమేం కాదు. ఇందుకోసం పెద్దఎత్తున ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలి. ఆయా హామీల అమలు విధానాలకు రూపకల్పన చేయించాలి. ప్రభుత్వ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి దాకా సమాయత్తం చేయాలి. మరోసారి సీఎం సీటులో కూర్చున్న నీతీశ్ ఎదుట ఈ సవాళ్లన్నీ నిలిచి ఉన్నాయి. వాటిని ఆయన ఎలా ఎదుర్కొంటారు అనేది వేచిచూడాలి.రాబోయే ఐదేళ్లలో యువతకు కోటి ఉద్యోగాలను కల్పిస్తామని సీఎం నీతీశ్ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి చెబుతోంది. ఈ లెక్కన ప్రతి సంవత్సరం సగటున 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలను సృష్టించాలి. ఇది అంత ఈజీ విషయం కాదు. ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు క్రియేట్ కావాలంటే క్షేత్రస్థాయిలో చాలా కసరత్తు జరగాలి. కొత్త పరిశ్రమలు, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటు వేగాన్ని పుంజుకోవాలి. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి చౌకగా భూములను కేటాయించి, రాయితీలను అందించి, రుణాలను సమకూరిస్తేనే ఇదంతా జరుగుతుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఆయా పరిశ్రమలకు ముడిసరుకుల లభ్యత ఉండేలా ప్రభుత్వం చూడాలి.చక్కటి రోడ్ కనెక్టివిటీ, వేగవంతమైన రవాణా సదుపాయాలు ఉంటేనే పరిశ్రమలు కార్యకలాపాలను కొనసాగించగలుగుతాయి. ఈ అన్ని విభాగాల్లో పనులు చకచకా జరగాలంటే, నీతీశ్ సర్కారు వందల కోట్ల బడ్జెట్ను సిద్ధంగా ఉంచుకోవాలి. ఇప్పటికే బిహార్ సర్కారుపై భారీగా అప్పులు ఉన్నాయని, ప్రతినెలా కోట్లాది రూపాయలు వడ్డీల చెల్లింపులకే పోతున్నాయని విపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ తరుణంలో రాష్ట్ర బడ్జెట్ను బ్యాలెన్స్ చేసుకుంటూ, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు కేటాయింపులను పెంచడం అనేది నీతీశ్ ఎదుటనున్న పెద్ద సవాల్.

**బిహార్ గడ్డపై పారిశ్రామికీకరణ సాధ్యమయ్యేనా ?**

మనదేశంలో పారిశ్రామికీకరణ చాలా తక్కువగా జరిగిన రాష్ట్రాల్లో బిహార్ ఒకటి. అక్కడ పారిశ్రామికీకరణ జరిగేందుకు అపార అవకాశాలు మిగిలి ఉన్నాయి. ఆ గోల్డెన్ ఛాన్సను తప్పకుండా అందిపుచ్చుకుంటామని ఎన్నికల వేళ ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చింది. ప్రతి జిల్లాలో అత్యాధునిక మ్యానుఫ్యాక్చరింగ్ (తయారీ) యూనిట్లు, 10 కొత్త పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తామని చెప్పింది. 5 మెగా ఫుడ్ పార్కులను ఏర్పాటు చేసి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను రెట్టింపు చేస్తామని వెల్లడించింది. 2030 నాటికి పప్పుధాన్యాల ఉత్పత్తిలో బిహార్ స్వయం సమృద్ధి సాధించేలా చేస్తామని ప్రకటించింది.మఖానా, చేపలు, ఇతర ఉత్పత్తులకు ప్రపంచ ఎగుమతి కేంద్రంగా బిహార్ను మారుస్తామని స్వయంగా ప్రధాని మోదీ మాట ఇచ్చారు. మిథిలా మెగా టెక్స్టైల్ అండ్ డిజైన్ పార్క్, అంగ్ మెగా సిల్క్ పార్క్ ఏర్పాటుతో బిహార్ను దక్షిణాసియా వస్త్ర, పట్టు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 100 ఎంఎస్ఎంఈ పార్కులు, 50,000కుపైగా కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయిస్తామని సీఎం నీతీశ్ తెలిపారు. ఇవన్నీ మెగా ప్రాజెక్టులే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగితేనే ఈ హామీలను నెరవేర్చడం సాధ్యమవుతుంది. భవిష్యత్తులో కేంద్ర బడ్జెట్లో బిహార్కు ఎంత వాటా దక్కుతుందనే అంశమే ఈ హామీల అమలు సాధ్యమా ? కాదా ? అనేది తేలుస్తుందని పరిశీలకులు అంటున్నారు.

**మహిళలకు ఆర్థిక సాయం :** అప్పులు చేస్తారా ? కేంద్రం ఇస్తుందా ?

మరోసారి నీతీశ్ కుమార్ సీఎం అయ్యారంటే అందుకు ప్రధాన కారకులు మహిళా ఓటర్లు. వాస్తవానికి గత రెండు దశాబ్దాలుగా మహిళా ఓటుబ్యాంకు నీతీశ్ వైపే మొగ్గుచూపుతోంది. ఆయన అమల్లోకి తెచ్చిన విప్లవాత్మక సంక్షేమ పథకాల వల్లే బిహార్ వనితలు మరో ఆలోచన చేయకుండా ఎన్డీఏ కూటమి పక్షాన నిలుస్తున్నారు. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ముఖ్యమంత్రి మహిళా రోజ్గార్ యోజనను నీతీశ్ అమల్లోకి తెచ్చారు. సొంత వ్యాపారాలు పెట్టుకునే ఆసక్తి కలిగిన కోట్లాది మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10వేలు చొప్పున జమ చేయించారు.ఇంకా కోట్లాది మంది మహిళలు రూ.10వేల కోసం అప్లై చేసుకొని, వెయిటింగ్ లిస్టులో ఉన్నారు. మళ్లీ సీఎం సీటుపై కూర్చున్న నీతీశ్, మిగతా మహిళలకూ రూ.10వేలను అందించడంపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం భారీగా నిధులు అవసరం అవుతాయి. రూ.10వేల ఆర్థికసాయంతో బిజినెస్ను బాగా డెవలప్ చేసుకునే మహిళలను గుర్తించి, వారికి విడతలవారీగా రూ.2 లక్షల దాకా సాయం అందిస్తామని ఎన్నికల టైంలో నీతీశ్ ప్రకటించారు. రాబోయే ఐదేళ్లలో అందుకోసం కూడా నిధులను ఎన్డీఏ సర్కారు రెడీ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త అప్పులు చేస్తుందా ? కేంద్రాన్ని సాయం అడుగుతుందా ? అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సహకారాన్ని కోరుతుందా ? అనేది వేచిచూడాలి.

**125 యూనిట్ల ఉచిత విద్యుత్ :** రూ.20వేల కోట్లు కావలెను బిహార్ ప్రజల తలసరి వార్షిక ఆదాయం తక్కువగా ఉంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఏటా సగటున రూ.87వేల ఆదాయాన్ని మాత్రమే సంపాదిస్తున్నారు. అంటే ప్రతినెలా రూ.7,500లోపే ఆర్జిస్తున్నారు. బిహార్ ప్రజల రోజువారీ సగటు సంపాదన కేవలం రూ.250. ఈనేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రతినెలా 125 యూనిట్ల ఉచిత విద్యుత్ను ఇస్తామని సీఎం నీతీశ్ మాట ఇచ్చారు. ఈ హామీ నీతీశ్కు చిన్నదే కావచ్చు, కానీ ఆదాయం అంతంత మాత్రంగానే ఉన్న బిహారీలకు చాలా పెద్ద విషయం. దీన్ని రాష్ట్ర ప్రజలు సీరియస్గా తీసుకుంటారు. ఇక తమకు జీరో కరెంటు బిల్లు వస్తుందనే ఆశతో వారు ఉన్నారు. ఈ ఆశను అడియాశ చేయకుండా సమాయత్తం కావాల్సిన బాధ్యత నీతీశ్పై ఉంది. ఎన్డీఏ సర్కారు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.20వేల కోట్ల దాకా ఖర్చు పెట్టాల్సి రావచ్చు. విద్యుత్ తయారీ సంస్థలు, విద్యుత్ పంపిణీ సంస్థలకు సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం పేమెంట్లు చేస్తుంటేనే, ఉచిత విద్యుత్ పథకం ఐదేళ్ల పాటు కొనసాగుతుంది. విద్యుత్ తయారీ, పంపిణీ సంస్థలతో సమన్వయం ఏ మాత్రం దెబ్బతిన్నా, పథకం అమలు కష్టతరంగా మారుతుంది.

పెన్షనర్లు, విద్యార్థి, కార్మిక వర్గాలకు కేటాయింపులు జరిగేనా ?

సామాజిక భద్రతా పెన్షన్ను రూ.400 నుంచి రూ.1100కు పెంచుతామని నీతీశ్ హామీ ఇచ్చారు. ఈ అదనపు చెల్లింపుల కోసం అదనపు బడ్జెట్ కేటాయింపులు తప్పనిసరి. ఇక అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు, ఆటో-టాక్సీ డ్రైవర్లకు తక్కువ వడ్డీకే పూచీకత్తు లేని వాహన రుణాలను అందిస్తామని ఎన్డీఏ కూటమి చెప్పింది. ఆటో-టాక్సీ డ్రైవర్లు, ఈ-రిక్షా డ్రైవర్లకు రూ.4 లక్షల జీవిత బీమా పాలసీని అందిస్తామని తెలిపింది. గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు రూ.1000 స్వయం సహాయక భత్యం, ప్రభుత్వ హైస్కూళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు నెలకు రూ.2,000 సాయం చేస్తామని నీతీశ్ అన్నారు. ఇవన్నీ కార్యరూపం దాల్చాలంటే నిధుల కేటాయింపులు జరగాలి. లేదంటే పెన్షనర్లు, విద్యార్థి, కార్మిక వర్గాల నుంచి అసంతృప్తి వ్యక్తమయ్యే అవకాశం ఉంటుంది.

పేదవర్గాల ఎదురుచూపు : రూ.5 లక్షల ఉచిత వైద్యం, 50 లక్షల పక్కా ఇళ్లు రాష్ట్ర ప్రజలు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సలు చేసుకునేందుకు ప్రత్యేక పథకాన్ని అమల్లోకి తెస్తామని సీఎం నీతీశ్ హామీ ఇచ్చారు. ప్రజలు ఆస్పత్రుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్నాక సమర్పించే బిల్లులను ఆస్పత్రులకు రీయింబర్స్ చేయాలంటే, ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుగా ఉండాలి.

## భారత్‌కు విలువైన అమెరికా ఆయుధాలు

● జావెలిన్ క్షిపణులు సహా పలు ఆయుధాల విక్రయం
● ట్రంప్ సర్కార్ పచ్చజెండా



న్యూఢిల్లీ : భారత్కు రక్షణ ఎగుమతులపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్జీఎం -148 జావెలిన్ యాంటీ-ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్తో పాటు ఎం982ఏ1 ఎక్స్కాలిబర్ ప్రెసిషన్ గైడెడ్ ఆర్టిలరీ ప్రొజెక్టైల్స్, వాటి అనుబంధ సామగ్రిని భారత్కు అగ్రరాజ్యం విక్రయించనుంది. దాదాపు రూ.824 కోట్లు (93 మిలియన్ డాలర్లు) విలువైన ఈ భారీ డీల్కు డొనాల్డ్ ట్రంప్ సర్కారు పచ్చజెండా ఊపింది. దీనిపై అమెరికాకు చెందిన డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ (డీఎస్సీఏ) ఓ నోటిఫికేషన్ను విడుదల చేసింది. భారత్కు అందించనున్న ఆయుధ సామగ్రి జాబితాలో 100 జావెలిన్ మిస్సైళ్లు, 1 ఫ్లై టు బై రౌండ్, 25 కమాండ్ లాంచ్ యూనిట్లు, ట్రైనింగ్ ఎయిడ్లు, సిమ్యులేషన్ రౌండ్లు, ఆయుధ సామగ్రితో ముడిపడిన విడి భాగాలు ఉన్నాయని డీఎస్సీఏ తెలిపింది. రూ.417 కోట్లు విలువైన 216 యూనిట్ల 'ఎం982ఏ1 ప్రొజెక్టైల్స్'ను, రూ.405 కోట్లు విలువైన 126 యూనిట్ల జావెలిన్ మిస్సైల్ సిస్టమ్లను భారత్కు విక్రయిస్తున్నట్లు పేర్కొంది. ఈ మొత్తం సామగ్రికి అమెరికా సైన్యం వైపు నుంచి పూర్తిస్థాయి జీవితకాల మద్దతు లభిస్తుందని వెల్లడించింది. ఈ ప్రతిపాదిత లావాదేవీకి అవసరమైన సర్టిఫికేషన్ను అమెరికా కాంగ్రెస్కు డీఎస్సీఏ అందజేసింది.


ఇండో-పసిఫిక్, దక్షిణాసియాల్లో సుస్థిరతే లక్ష్యం "అమెరికా-భారత్ల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు, ప్రధాన రక్షణరంగ భాగస్వామి అయిన భారత్ భద్రతను మెరుగుపర్చేందుకు ఈ ఆయుధ సామగ్రిని విక్రయిస్తున్నాం. ఈ విక్రయ డీల్ అమెరికా విదేశాంగ విధానం, జాతీయ భద్రతా లక్ష్యాలకు మద్దతును అందిస్తుంది. దీనివల్ల ఇండో-పసిఫిక్, దక్షిణ ఆసియా ప్రాంతాల్లో రాజకీయ సుస్థిరత, శాంతి, ఆర్థిక వికాసానికి ఊతం లభిస్తుంది. ఆ ప్రాంతాల్లో సైనికపరమైన సమతుల్యత కూడా ఏర్పడుతుంది. ఈ ఆయుధ సామగ్రి ప్రస్తుత, భవిష్యత్ ముప్పులను అత్యంత కచ్చితత్వంతో ఎదుర్కొనేలా భారత్కు ఉపయోగపడుతుంది. కచ్చితత్వంతో దాడులు చేయగల సామర్థ్యం భారత్కు లభిస్తుంది. ఈ సామగ్రిని భారత సైన్యం సమర్థంగా వినియోగించగలదు" అని డీఎస్సీఏ ఓ ప్రకటనలో వెల్లడించింది.

ఆర్టీఎక్స్ కార్పొరేషన్కు కాంట్రాక్టు : ఈ ఆయుధ సామగ్రిని భారత్కు విక్రయించే ప్రధాన కాంట్రాక్టరుగా ఆర్టీఎక్స్ కార్పొరేషన్ వ్యవహరించనుంది. ఈ సంస్థ వర్జీనియా రాష్ట్రంలోని అర్లింగ్టన్ కేంద్రంగా పనిచేస్తోంది. తదుపరి దశల్లో ఈ కాంట్రాక్టు సంస్థతో భారత్ చర్చలు జరిపి అధికారిక ఒప్పందాన్ని కుదుర్చుకోనుంది. ఈ డీల్ను అమల్లోకి తెచ్చేందుకు అమెరికా ప్రభుత్వం నుంచి కానీ, కాంట్రాక్టు సంస్థ నుంచి కానీ ప్రతినిధులను భారత్కు పంపాల్సిన అవసరం లేదని డీఎస్సీఏ స్పష్టం చేసింది. ఈ డీల్ వల్ల అమెరికా సైనిక సన్నద్ధతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదని తేల్చి చెప్పింది.

భారత్ అమ్ములపొదిలోకి ఎల్ఎంఎంలు : ఆపరేషన్ సిందూర్ అనుభవాల నేపథ్యంలో గగనతల రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంపై భారత్ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈక్రమంలోనే తేలికపాటి మాడ్యులర్ మిస్సైల్ వ్యవస్థల(ఎల్ఎంఎం) కొనుగోలుకు ఈ ఏడాది ఆరంభంలో యూకేకు చెందిన థేల్స్ కంపెనీతో భారత సైన్యం ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎల్ఎంఎంలను ఎక్కడికైనా ఈజీగా తరలించొచ్చు. అత్యంత ఎత్తైన ప్రాంతాలకూ సులువుగా తీసుకెళ్లొచ్చు. లేజర్ కిరణాలతో కూడిన రైడింగ్ గైడెన్స్ పద్ధతిలో అత్యంత కచ్చితత్వంతో దాడులు చేయడం ఎల్ఎంఎం వ్యవస్థ ప్రత్యేకత.ఎల్ఎంఎం మిస్సైళ్లలో ట్రిపుల్ ఎఫెక్ట్ వార్ హెడ్, ఒక ప్రాక్సిమిటీ ఫ్యూజ్ ఉంటాయి. వీటి వల్ల 6 కి.మీపైగా దూరంలో ఉన్న విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లపైనా సులభంగా దాడి చేయొచ్చు.

## భారత్‌కు ఎస్యూ-57 ఫైటర్ జెట్స్ టెక్నాలజీ

● భారత్ లోనే ఇంజిన్ల నుంచి రాడార్ల దాకా తయారీ
● ఎస్ యూ-57పై భారత్ డిమాండ్లు ఆమోదయోగ్యమే
● ఐదోతరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి రష్యా సహకారం



న్యూఢిల్లీ : రష్యా కీలక ప్రకటన చేసింది. ఎలాంటి పరిమితులు లేకుండా 'ఎస్యూ-57' ఐదోతరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ టెక్నాలజీని భారత్కు బదిలీ చేయడానికి తాము సిద్ధమని వెల్లడించింది. ఈ అంశంలో భారత్ వైపు నుంచి ఎలాంటి డిమాండ్లు వచ్చినా తప్పకుండా అంగీకారం తెలుపుతామని స్పష్టంచేసింది. భారతదేశ భావి యుద్ధ విమానాల అవసరాలను తీర్చేందుకు రష్యా సదా సిద్ధంగా ఉంటుందని పేర్కొంది. యూఏఈలోని దుబాయ్లో జరుగుతున్న 'దుబాయ్ ఎయిర్ షో 2025' సందర్భంగా రష్యా ప్రభుత్వ రక్షణ రంగ సంస్థ 'రోస్టెక్' సీఈఓ సెర్గీ చెమెజోవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. నవంబరు 18న (మంగళవారం) రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ భేటీ అయిన మరుసటి రోజే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.

సైనికపరంగా ఏం అవసరమైనా భారత్ మమ్మల్ని అడగొచ్చు "చాలా ఏళ్లుగా భారత్, రష్యా మధ్య బలమైన రక్షణ సంబంధాలు ఉన్నాయి. భారత్పై ఆంక్షలు ఉన్న టైంలోనూ, మేం ఆ దేశ భద్రత కోసం ఆయుధాలను సప్లై చేశాం. గతంలోలాగే ఇప్పుడు కూడా మేం భారత్ పక్షాన నిలుస్తున్నాం. ఏ సైనిక సామగ్రి అవసరమైనా మేం భారత్కు అందిస్తున్నాం. ఇరుదేశాలు పరస్పర సహకారాన్ని పెంచుకుంటూ, ఉమ్మడి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయి. ఇకపైనా సైనిక సామగ్రిపరంగా ఏ అవసరం పడినా రష్యాను భారత్ స్వేచ్ఛగా అడగొచ్చు. ఆ దేశానికి అన్ని రకాల సాయం చేయడానికి మేమున్నాం" అని రోస్టెక్ కంపెనీ సీఈఓ సెర్గీ చెమెజోవ్ పేర్కొన్నారు. "ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు లేదా ఎస్యూ-57 యుద్ధ విమానాలను భారత్ అడిగిందా?" అని విలేకరులు ప్రశ్నించగా ఈ విధంగా ఆయన బదులిచ్చారు.

**ఎస్యూ-57పై భారత్ డిమాండ్లు ఆమోదయోగ్యమే :** "ఎస్యూ-57 ఫైటర్ జెట్లకు సంబంధించి భారత్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు, సాంకేతిక డిమాండ్లను మేం సానుకూల కోణంలోనే చూస్తున్నాం. ఈ అంశంలో భారత్ వైపు నుంచి వ్యక్తమైన అన్ని డిమాండ్లు ఆమోదయోగ్యం అయినవే. మేం సంబంధిత భారత అధికారులతో టచ్లోనే ఉన్నాం" అని రోస్టెక్ కంపెనీ అనుబంధ సంస్థ యునైటెడ్ ఎయిర్ క్రాఫ్ట్ కార్పొరేషన్ (యూఏసీ) డైరెక్టర్ జనరల్ వాదిమ్ బదేఖా తెలిపారు.ఎస్యూ-57 ఫైటర్లను భారత్లోనే తయారు చేసుకోవచ్చు "భావితరం యుద్ధ విమానాల తయారీ టెక్నాలజీని భారత్కు ఇచ్చేందుకు రష్యా సిద్ధమే. ఎస్యూ-57 ఫైటర్ జెట్ల టెక్నాలజీని కూడా విడతలవారీగా భారత్కు బదిలీ చేస్తాం. ఆ యుద్ధ విమానాలను భారత్లోనే తయారు చేసుకోవచ్చు. భారత ఆయుధ వ్యవస్థలతో పొందికగా ఉండేలా వాటిలో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చు. ఇందుకోసం లైసెన్సులు మంజూరు చేస్తాం" అని రష్యా ప్రభుత్వ ఆయుధ ఎగుమతి సంస్థ 'రోసోబోర్ ఆన్ ఎక్స్పోర్ట్'కు చెందిన అధికార ప్రతినిధి వెల్లడించారు.

**ఇంజిన్ల నుంచి రాడార్ల దాకా భారత్లోనే తయారీ :** 'రోసోబోర్ ఆన్ ఎక్స్పోర్ట్" అధికార వర్గాల కథనం ప్రకారం, ఎస్యూ-57 ఫైటర్ జెట్ల టెక్నాలజీ బదిలీలో భాగంగా భారత్కు కీలకమైన విభాగాల సాంకేతిక పరిజ్ఞానాన్ని రష్యా అందించనుంది. ఆ యుద్ధ విమానాల ఇంజిన్లు, ఆప్టిక్స్, ఏఈఎస్ఏ రాడార్లు, ఏఐ ఎలిమెంట్స్, లో సిగ్నేచర్ టెక్నాలజీ, మోడర్న్ ఎయిర్ వెపన్స్ తయారీ ప్రక్రియతో ముడిపడిన సాంకేతికతను భారత్కు బదిలీ చేస్తుంది.

## జెలెన్స్కీకి ట్రంప్ షాక్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి షాక్ ఇచ్చారు. పుతిన్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న రష్యా-ఉక్రెయిన్ శాంతి ప్రణాళికను చడీచప్పుడు లేకుండా ఆమోదించారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది మూడేళ్లకు పైగా కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు 28 పాయింట్లతో ఒక ప్లాన్ సిద్ధం చేశారు. అందులో ఎక్కువ పాయింట్లు రష్యాకు అనుకూలంగా ఉన్నాయి. ఆ ప్రతిపాదనలను అమెరికా, రష్యా అధికారులు సంయుక్తంగా రూపొందించారు. ఇటీవల దానిని జెలెన్స్కీ ప్రభుత్వానికి అందించారు. దీనిపై ట్రంప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఉక్రెయిన్ జాతీయ భద్రతాధిపతి రుస్తుమ్ ఉమరోవ్ మధ్య సమావేశం జరిగింది. ఈ ప్రణాళికకు అంగీకారం తెలపాలని అమెరికా కోరుకుంటుందని ఆ సందర్భంగా విట్కాఫ్ స్పష్టం చేశారు. కానీ పలు నిబంధనలను జెలెన్స్కీ వ్యతిరేకిస్తున్నారు. వాటిని అంగీకరించడం అంటే తమ సార్వభౌమత్వాన్ని వదులుకోవడమేనని కీవ్ ఆందోళన వ్యక్తంచేస్తోంది. మిత్ర దేశం నిరాకరిస్తున్నా.. ట్రంప్ మాత్రం దానికి మద్దతు తెలిపారని ఆ కథనం పేర్కొంది. ఆ ప్లాన్ ప్రకారం.. ఉక్రెయిన్ తూర్పు డాన్బాస్లో ఇప్పటికే తమ నియంత్రణలో ఉన్న ప్రాంతంతో పాటు మిగిలిన ప్రాంతాన్ని రష్యా కు అప్పగించాలి.

## రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేరు

బిల్లుల ఆమోదానికి గడువు విధింపుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులు నెలలు గడిచినా ఆమోదం కోసం పెండింగ్లో ఉండటం, గవర్నర్లు, రాష్ట్రపతి సమ్మతి ఆలస్యం చేయడం, ఈ అంశం గత కొంతకాలంగా పెద్ద చర్చగా మారింది. ఈ నేపథ్యంలో గురువారం సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆర్టికల్ 143 కింద పంపించిన ప్రశ్నలకు (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్) సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం సమాధానం ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం గడువు విధించడం రాజ్యాంగానికి సరిపోదని స్పష్టం చేసింది. అయితే గవర్నర్లు కారణం చెప్పకుండా బిల్లులను వెనక్కి పంపడం సరికాదని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వెల్లడించిన ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి సుప్రీంకోర్టు ప్రకారం, ఒక బిల్లు గవర్నర్ ఎదుటకు వచ్చినప్పుడు ఆయనకు మూడు ఆప్షన్లు ఉంటాయి బిల్లుకు సమ్మతి తెలపడం కారణం చెప్పి బిల్లును రిజర్వ్ పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి తిరిగి పంపడం ఈ మూడు ఎంపికల్లో ఏదిని ఎంచుకోవాలో నిర్ణయించడం గవర్నర్ విచక్షణాధికారం. ఈ వ్యవహారంలో కోర్టు గడువు పెట్టడం సరైంది కాదని స్పష్టం చేసింది.

**కోర్టు జోక్యం ఎక్కడ వరకు?**

గవర్నర్ల విధులు, నిర్ణయాలలో కోర్టులు సాధారణంగా జోక్యం చేసుకోలేవని ధర్మాసనం చెప్పింది. కానీ కారణం లేకుండా బిల్లులను దీర్ఘకాలం పెండింగ్లో ఉంచితే అది న్యాయపరమైన సమీక్ష పరిధిలోకి వస్తుందని పేర్కొంది. రాష్ట్రపతికి కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ పంపిన ప్రతిసారి రాష్ట్రపతి సుప్రీంకోర్టును సంప్రదించాల్సిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ఎప్పుడైతే అవసరం అనుకుంటారో అప్పుడే అభిప్రాయం కోరవచ్చని తెలిపింది.విచక్షణాధికారం అపరిమితం కాదు ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణ అధికారమున్నప్పటికీ, దాన్ని అతి పరిమాణంలో వినియోగించడం సరికాదని సుప్రీం హెచ్చరించింది. బిల్లులను తిరిగి పంపినా, నిలిపినా సరైన కారణాలతో రాతపూర్వకంగా తెలియజేయాలని తెలిపింది.. లేదంటే భవిష్యత్తులో వివాదాలు తప్పవని కోర్టు అభిప్రాయపడింది.

పెండింగ్ బిల్లుల సమస్య - నేపథ్యం రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన పలు బిల్లులు నెలల తరబడి గవర్నర్ల వద్ద నిలిచిపోవడం, రాష్ట్రపతికి పంపినవీ సంవత్సరకాలం పాటు పరిష్కారం కాని పరిస్థితి ఏర్పడడంతో కొన్ని రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. దీంతో ఈ ఏడాది ఏప్రిల్లో ద్విసభ్య ధర్మాసనం చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. గవర్నర్, రాష్ట్రపతి - ఇద్దరూ మూడు నెలల్లోగా బిల్లుపై నిర్ణయం



తీసుకోవాలని ఆదేశించింది. ఈ తీర్పు దేశవ్యాప్తంగా వాదోపవాదాలకు దారితీసింది.అదే తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం సుప్రీం అభిప్రాయాన్ని కోరారు. రాష్ట్రపతి, గవర్నర్ విచక్షణాధికారంలో కోర్టు గడువు విధించడం ఎంతవరకు న్యాయసమ్మతమో వివరించాలని కోరుతూ సీజేఐకి లేఖ రాశారు. ఈ అంశంపై పది రోజులపాటు అన్ని పక్షాల వాదనలు విన్న రాజ్యాంగ ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వ్ పెట్టింది.బిల్లులను తిరిగి పంపినా, నిలిపినా సరైన కారణాలతో రాతపూర్వకంగా తెలియజేయాలని తెలిపింది.. లేదంటే భవిష్యత్తులో వివాదాలు తప్పవని కోర్టు అభిప్రాయపడింది. తాజాగా వచ్చిన తీర్పులో కోర్టు గడువు విధించడం రాజ్యాంగబద్ధం కాదని, కానీ అనవసర ఆలస్యం కూడా అనుమతించబడదని చెప్పి దీనికి రాజ్యాంగ పరిమితులు ఉన్నాయని స్పష్టం చేసింది.



"భూమిని జాగ్రత్తగా చూసుకోవడం అంటే మన భవిష్యత్తు వినయంపై ఆధారపడి ఉందని అంగీకరించడం."
- టిమో అల్వారెజ్



"తత్వశాస్త్రాన్ని బోధించడం అంటే జీవితాంతం అద్భుత కళను బోధించడం."
- సోఫియా రెన్



"మొదటి వివరణకు అంగీకరించడానికి నిరాకరించినప్పుడు మనస్సు అత్యంత సజీవంగా ఉంటుంది."
- ఒమర్ యూసెఫ్

# వైసీపీ పాలన మరిచిపోలేనిది




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సంచలనం చోటుచేసుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. కుప్పం నియోజకవర్గ పర్యటన రెండో రోజ చేసిన మాటలు కీలక చర్చలకు తావిస్తున్నాయి."ఇప్పటికీ మా కుటుంబానికి బెదిరింపులు వస్తున్నాయని కుప్పం ప్రజలతో మాట్లాడుతూ భువనేశ్వరి స్పష్టంగా చెప్పారు. "మా కుటుంబానికి ఇప్పటికీ ముప్పు ఉంది. బెదిరింపులు వస్తూనే ఉన్నాయి. అయినా ప్రజల కోసం పని చేయడంలో వెనక్కి తగ్గమని చెప్పారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రభావం చూపుతున్నాయి. అయితే ఎవరు బెదిరిస్తున్నారు? ఎక్కడినుంచి ముప్పు వస్తోంది? అనే విషయాలను స్పష్టంగా వెల్లడించకపోవడం మరింత ఆసక్తిని రేపుతోంది.వైసీపీ పాలనపై ఆమె మాట్లాడుతూ ఆ పాలన గురించి మాట్లాడనని, కానీ "ఆ పాలన మరచిపోలేనిది" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఆమెను గత వైసీపీ ప్రభుత్వంతో జరిగిన సంఘటనల వైపు మళ్లించినట్లు భావిస్తున్నారు.

**ప్రజలతో ప్రత్యక్ష భేటీ – గ్రీవెన్స్ కార్యక్రమం**

శాంతిపురంలోని తమ నివాసంలో భువనేశ్వరి గ్రీవెన్స్ డే నిర్వహించారు. వందలాదిగా వచ్చిన ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, "మీ సమస్యల పరిష్కారం కోసం నేను కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న డీపీఎస్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ సహకారంతో వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. అలాగే డీకే పల్లి వద్ద కృష్ణా నదికి జల హారతి ఇచ్చి, గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. "కృష్ణమ్మకు చీర సారె అందించడం నా పూర్వజన్మ సుకృతం" అని పేర్కొన్న ఆమె వ్యాఖ్యలు కూడా స్థానికుల్లో చర్చకు దారి తీశాయి.

**నాలుగు రోజుల విస్తృత పర్యటన**

భువనేశ్వరి మొత్తం నాలుగు రోజులపాటు కుప్పంలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే రెండు రోజులు పూర్తయ్యాయి. మిగిలిన రోజుల్లో ఆమె సందర్శించబోయే ప్రాంతాలు:

- కుప్పం
- శాంతిపురం
- గుడిపల్లి
- రామకుప్పం మండలాలు

ఈ పర్యటనలో టీడీపీ మహిళా విభాగ నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొంటున్నారు.

# ప్రజా విశ్వాసానికి సంరక్షకులుగా కలిసి పనిచేద్దాం

- ఘనంగా 5వ ఆడిట్ దివస్ వేడుకలు ప్రారంభం
- నవంబర్ 20 నుండి 28 వరకు వేడుకల నిర్వహణ
- రాజ్యాంగ స్ఫూర్తి మార్గదర్శకంగా కాగ్ విశ్వసనీయతను కొనసాగిద్దాం
- మారుతున్న కాలంతోపాటు అధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆధునిక సాంకేతికతతో వినూత్న ఆడిట్ పద్ధతులను అవలంబిస్తూ భవిష్యత్‌కు బాటలు వేసేలా మానవవనరులను తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ తెలిపారు. గురువారం స్థానిక స్టాలిన్ బిల్డింగ్ 8 వ అంతస్తులోని మల్టీపర్పస్ హాల్ లో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ చేతుల మీదుగా 5 వ ఆడిట్ దివస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ మాట్లాడుతూ అధునాతన సాంకేతికతలైన ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి సేవలను పరిపాలనలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా విశ్వాసానికి సంరక్షకులుగా ప్రజా వనరులను సక్రమంగా వినియోగిస్తూ పనిచేయాలన్నారు. సమాజంలో సమున్నత మార్పులకు నాయకత్వం వహించడం, విలువలు పునరుద్ఘాటించడం, విశ్వాసం, ఆవిష్కరణ, సుస్థిరత, జవాబుదారీతనం లక్ష్యంగా పనిచేయాలన్నారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ప్రారంభించిన తర్వాత పరిపాలన, పారదర్శకత, జవాబుదారీతనంలో కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్) పాత్రను, చేస్తున్న కృషిని వివరించారు. కాగ్ ఆధ్వర్యంలోని ఇండియన్ ఆడిట్ అకౌంట్స్ డిపార్ట్ మెంట్ ప్రధానమైన ఆడిట్ బాధ్యతతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అకౌంట్స్ మరియు ఎన్ టైటిల్ మెంట్స్ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఆడిట్ వ్యవస్థ స్వతంత్రతను, విశ్వసనీయతను, అత్యున్నత ప్రమాణాలను కాపాడటంలో అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి మార్గదర్శకంగా సమిష్టి లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగపరమైన విశ్వాసాన్ని నిలబెట్టడంలో అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషి అవసరమని సూచించారు. పనిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, వినూత్న ఆడిట్ పద్ధతులను అవలంబిస్తూ ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుంటూ కాగ్ నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలని ఉద్యోగులకు ఉద్బోధించారు. క్షుణ్ణమైన ఆడిటింగ్ ద్వారా ప్రజా ధనం సమర్థవంతంగా వినియోగించబడుతుందన్న విషయాన్ని ప్రజలకు, శాసనసభకు, కార్యనిర్వాహక వర్గాలకు వివరించాల్సిన అవసరాన్ని తెలిపారు. రాజ్యాంగ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు ప్రతి ఉద్యోగి గర్వపడాలన్నారు. డిప్యూటీ



అకౌంటెంట్ జనరల్ (ఏఎంజీ–3) సుష్మా మాట్లాడుతూ భారత కంప్ట్రోలర్ మరియు ఆడిట్ జనరల్ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలు వ్యవస్థ నిర్మాణంలో గణనీయమైన పాత్ర పోషించనున్నాయని తెలిపారు. తమది చారిత్రాత్మకమైన సంస్థగా అభివర్ణించారు. 5 వ ఆడిట్ దివస్ వేడుకల్లో భాగంగా క్విజ్ పోటీలు, ఆర్ అండ్ ఐ వర్క్ షాప్, డ్రాయింగ్ పోటీలు, ఎయిమ్స్ ద్వారా వైద్య ఆరోగ్యంపై చర్చ, స్వయం ఆర్థిక వృద్ధిపై చర్చలు, ఆడిట్ మరియు అకౌంట్స్ వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆడిట్ దివస్ వేడుకలు విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) ఆర్.శ్యామ్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అడ్మిన్) వి. లలిత్ కుమార్, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశాల్, నాబార్డ్ జీఎం మహేష్ సింగ్, ఆర్బీఐ డీజీఎం అనంతీ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్స్ విజయవాడ డైరెక్టర్ రమేష్ శ్రీకొండా, కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

# యాక్టివ్‌గా లేకపోతే కొత్త ఇన్ ఛార్జులు

- కొడాలి నాని, వల్లభనేని వంశీలకు జగన్ అల్టిమేటమ్
- 20 మంది మాజీ శాసన సభ్యులను తాడేపల్లి పిలిపించి వార్నింగ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించకపోయినా, నియోజకవర్గాల్లోని ప్రజలకు అందుబాటులో లేకపోయినా చర్యలు తీసుకుంటామని వైసీపీ అధినేత వైఎస్ జగన్ హెచ్చరించారు.అవసరమైతే ఆ నియోజకవర్గాలకు కొత్త ఇన్ఛా ర్జిలను నియమిస్తామని చెప్పారు.ప్రధానంగా మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇటీవల తమ నియోజకవర్గాలైన గుడివాడ, గన్నవరంలకు దూరంగా ఉండటం వల్ల వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.ప్రస్తుతం కూటమి సర్కార్‌లో టీడీపీ ఎమ్మెల్యేలు చాలా యాక్టివ్‌గా ఉండగా, కొడాలి నాని హృదయ చికిత్స కారణంగా,వంశీ అనారోగ్యం/కేసుల కారణంగా హైద రాబాద్‌లోనే ఉండిపోవడం వైసీపీలో చర్చనీయాంశమైంది."పార్టీలో కొనసాగాలనుకుంటే యాక్టివ్‌గా ఉండాలి, లేకపోతే కొత్త ఇన్‌ఛార్జ్‌లను చూస్తాం" అనే తరహాలో డెడ్‌లైన్ ఇచ్చినట్లు సమాచారం.తాజాగా తాడేపల్లిలో జరిగిన సమావేశానికి వీరితో పాటు మరో 20 మంది మాజీ ఎమ్మెల్యేలు, నేతలను కూడా పిలిపించి,వారిని యాక్టివ్‌గా ఉండాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.



# మాజీ మంత్రి చెల్లుబోయినకు మంత్రి వాసంశెట్టి సవాల్

- ప్రభుత్వ జీవోలపై అవగాహనలేని చెల్లుబోయిన
- శెట్టి బలిజల ద్రోహి చెల్లుబోయిన
- కూటమి ప్రభుత్వంలో శెట్టిబలిజలకు పెరిగిన ప్రాధాన్యత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వ పాలనలో శెట్టి బలిజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ, ఆ విషయంపై బహిరంగ చర్చకు రావాలని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వ ప్రకటనలపై స్పష్టత ఇచ్చారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ శెట్టి బలిజలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించిన ఆయన, ఈ వర్గాన్ని గౌడ కులంలో చేర్చిన జీవోను చంద్రబాబు జారీ చేశారంటూ చేసిన ఆరోపణలు అసత్యమని ఖండించారు. తేదీలతో ఉన్న జీవోలను కూడా అవగాహన లేకుండా మాట్లాడటం ఆయన అజ్ఞానం అని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో శెట్టి బలిజలపై జరిగిన ద్రోహంపై నోరుమెదపని చెల్లుబోయిన, పదవి కోల్పోయిన తర్వాత ప్రేమ చూపడం నమ్మశక్యం కాదని విమర్శించారు. శెట్టి బలిజల ద్రోహిగా ముద్ర పడిన ఆయన ఆ మచ్చను తుడిచేయడానికి ఇప్పుడు చంద్రబాబు పై అపవాదులు వేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక శెట్టి బలిజలకు పెరిగిన ప్రాధాన్యతనే అతడు జీర్ణించుకోలేక అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాడని మంత్రి మండిపడ్డారు. రాజకీయంగా ఎదగడంలో జగన్ అడ్డుకలిగినా, చంద్రబాబు–లోకేష్ ఆహ్వానంతో వేణుగోపాల్ కు ఎదుగుదల లభించిందని గుర్తుచేశారు. తాను ఏ పార్టీలో ఉన్నా శెట్టి బలిజల ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తానని, చెల్లుబోయిన మాదిరిగా బోడి మల్లయ్య కాబోనని సుభాష్ స్పష్టం చేశారు. శెట్టి బలిజలకు సంబంధించిన జీవోలను తెరపైకి పెట్టి ఏ క్షణంలోనైనా చర్చకు సిద్ధమంటూ మాజీ మంత్రి కూడా సిద్ధంగా ఉండాలని సవాల్ చేశారు. కార్తీకవన సమారాధన సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల శెట్టి బలిజల ఐక్యతను చూసి కడుపుమంటతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించిన ఆయన, ఇప్పటికైనా చెల్లుబోయిన శెట్టి బలిజలకి క్షమాపణ చెప్పాలని సూచించారు.

# ఏపీకి మరోసారి తుపాను ముప్పు..!

**భారత వాతావరణ శాఖ హెచ్చరికలు**



అమరావతిః బంగాళాఖాతంలో మరోసారి అల్పపీడనం ఏర్పడటానికి అనుకూల పరిస్థితులు నెలకొన్నాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజా అంచనాల ప్రకారం.. ప్రస్తుతం దక్షిణ బంగాళాఖాతంలో ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్ ప్రభావంతో నవంబర్ 22వ తేదీన ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ వ్యవస్థ పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ, మరింత బలపడి నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతం మధ్య భాగాల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. నవంబర్ మాసం తుఫానులకు అనుకూలమైనది కావడంతో, ఈ కొత్త వ్యవస్థ ఏర్పడిన తర్వాత మరింత తీవ్రతరం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇటీవల సంభవించిన 'మొంథా' తుఫాను అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, వాతావరణ నిపుణులు మరియు విపత్తుల నిర్వహణ అధికారులు ఈ వ్యవస్థ తీరు మరియు తుది తీవ్రతపై నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ అల్పపీడన ప్రభావంతో నవంబర్ 22 నుంచి 25 వరకు తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాలు, రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అంచనాల ప్రకారం, గురువారం (నవంబర్ 20) ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో, శుక్రవారం కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. అమరావతి వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం, శుక్ర, శని, ఆదివారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు, మంగళవారం కొన్ని చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశముంది. ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వర్షాలు పడవచ్చని ఐఎండి హెచ్చరించింది. అయితే, ఈ వ్యవస్థ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పెద్దగా ఉండకపోవచ్చని, అక్కడ పొడి వాతావరణం కొనసాగి, రాత్రిపూట చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు సూచించారు.బంగాళాఖాతంలో ఏర్పడబోతున్న ఈ వాతావరణ వ్యవస్థ దృష్ట్యా, తీర ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపడుతున్నారు. మత్స్యకారులు ఈ రోజుల్లో సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని ఐఎండి కఠినంగా హెచ్చరించింది. ఈ వ్యవస్థ ట్రాక్, తీవ్రతపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉన్నందున, అధికారులు నిరంతరం అధికారిక బులిటెన్లను విడుదల చేస్తారు.

తీర ప్రాంత ప్రజలు మరియు మత్స్యకారులు ఈ అధికారిక హెచ్చరికలను తప్పక అనుసరించాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలపైనా స్వల్ప ప్రభావం పడే అవకాశాలు ఉన్నందున, ఆయా రాష్ట్రాల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచనలు చేసింది. తుఫానుగా మారే అవకాశం ఉన్న ఈ వ్యవస్థపై మరింత సమాచారం కోసం అధికారులు వేచి చూస్తున్నారు.

# ఐబొమ్మకి నెల్లూరుతో లింక్ ?






నెల్లూరుః గత కొన్నేళ్లుగా ఐ బొమ్మ, బప్పం వైబ్ సైట్ల పేరు మారుమోగుతూ వచ్చింది. సినిమాల పైరసీలతో ఈ రెండు వెబ్ సైట్స్ నిర్వాహకులు ఇమ్మడి రవి అలియాస్ ప్రహ్లాదకుమార్ పోలీసులకే సవాళ్లు విసురుతూ వచ్చారు. ఎట్టికేలకు ఈనెల 17న హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు రవిని అరెస్టుచేశారు. ఈసందర్భంగా ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవికి సంబంధించిన సంచలన వివరాలు వెలుగులోకి వచ్చాయి. పైరసీ సైట్లతో పాటు టెలిగ్రామ్లోనూ సినిమాలు అప్లోడ్ చేసేవారు, సినిమాల మధ్యలో బెట్టింగ్ యాప్ ప్రకటనలు పెట్టి కోట్ల రూపాయలు సంపాదించినట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది. 65 మిర్రర్ సైట్లు నడిపి, 21 వేల సినిమాలు దొంగిలించి, 50 లక్షల మంది వ్యక్తిగత డేటాను సేకరించినట్టు పేర్కొన్నారు. ఇమ్మడి రవితో పాటు ఉదయగిరి నియోజకవర్గం సీతారామపురంకి చెందిన వెబ్ డిజైనర్ డీ శివాజీ. ఆత్మకూరులోని ప్రైవేట్ ఉద్యోగి ఎస్ ప్రశాంత్ లను పోలీసులు అరెస్టు చేశారు. రవి బ్యాంకు ఖాతాల నుంచి మూడున్నర కోట్ల రూపాయలను సీజ్ చేశారు. కాగా సినీ పరిశ్రమతో పాటు పోలీసులకు చుక్కలు చూపించిన 'ఐబొమ్మ' రవి కోసం హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దాదాపు మూడు నెలల పాటు వేటాడారు. ఇమ్మడి రవికి సహకరించిన ప్రశాంత్, శివాజీలను సెప్టెంబర్లో పట్టుకున్నా.. రవి గురించి ఎలాంటి సమాచారం వారినుంచి రాబట్టలేక పోయారు. దీంతో సాంకేతికంగా ముందుకు వెళ్లిన ప్రత్యేక బృందం ఎట్టకేలకు ఈనెల 14న రవి ఆచూకీ కనిపెట్టింది.

కరేబియన్ దీవుల్లో సెటిల్ అయిపోవాలనే ఉద్దేశంతో ఇక్కడ ఉన్న ఆస్తుల్నిఅమ్మేయడానికి వచ్చిన ఇమ్మడి రవి పోలీసులకు చిక్కి ప్రస్తుతం కటకటాలలో ఉన్నారు. దమ్ముంటే పట్టుకో షికావత్ పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్.. అన్న పుష్ప సినిమా డైలాగ్ను ఇమ్మడి రవి చేత నిజం చేయించారు. పోలీసులకు చిక్కిన ఆ వ్యక్తి చేతే ఐ బొమ్మ, బప్పం వెబ్ సైట్లను క్లోజ్ చేయించడం సర్వత్రా చర్చ సాగుతోంది. సాగినంతా కాలం నాకు ఎదురు ఎవ్వరు అంటూ సవాల్ విసిరే వారికి.. అదే కాలం కలిసిరాకపోతే ఇలానే ఉంటుందని ఇమ్మడి రవి జీవితం నిజం చేసింది.

సెప్టెంబర్ 22న పుణేలో ప్రశాంత్ను , అదే నెల 24న నెల్లూరు జిల్లా ఉదయగిరిలో శివాజీని అరెస్టు చేశారు. 2020 తర్వాత వీరికి రవితో ఎలాంటి సంబంధాలు లేకపోవడంతో తాజా వివరాలు వారు చెప్పలేకపోయారని పోలీసులు వెల్లడించారు. ప్రశాంత్ , శివాజీలు ఇద్దరు ఎంబీఏ పూర్తి చేసి హైదరాబాదులోనే స్థిరపడినట్లు సమాచారం. ఎప్పుడైన సొంతూరుకు వచ్చిన ఎవరితో మాట్లాడేవారు కాదని స్థానికులు పేర్కొంటున్నారు. చదువుకుని మంచి ప్రయోజకులు అవుతారని భావించిన ఆ ఇద్దరు పైరసీ మార్గంలో నడిచి పోలీసులకు చిక్కి జైలు జీవితం గడుపుతున్నారు. దేశవ్యాప్తంగా సంచలనమైన ఐ బొమ్మ, వెబ్ సైట్ రూపకల్పనలో నెల్లూరు జిల్లా యువకుల పాత్ర ఉందన్న సమాచారం దుమారం రేపుతోంది.

## గోదావరి-నల్లమల అనుసంధానం చారిత్రాత్మక అడుగు

- ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు శాశ్వత నీటి వనరులు
- 60 లక్షల మందికి త్రాగునీరు, 7 లక్షల ఎకరాలకు సాగునీరు

**: లంకా దినకర్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతనిధి : గోదావరి–నల్లమల్ల సాగర్ అనుసంధానాన్ని రాష్ట్ర అభివృద్ధిలో చారిత్రాత్మక అడుగుగా ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. గోదావరి నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా వెలిగొండ ప్రాజెక్టుకు చేరవేయడం వల్ల కరువు మరియు ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు శాశ్వత నీటి వనరులు లభిస్తాయని ఆయన చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా 60 లక్షల మందికి త్రాగునీరు, 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని చెప్పారు. ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం, పల్నాడు, సత్యసాయి జిల్లాల్లో తీవ్ర ఫ్లోరైడ్ ప్రభావం ఉన్న గ్రామాలకు ఇది జీవనాధారంగా మారుతుందని తెలిపారు. 53.850 టీఎంసీ సామర్థ్యం గల వెలిగొండ రిజర్వాయర్‌కు గోదావరి నీరు చేరడం వల్ల కనిగిరి, మార్కాపురం, ఉదయగిరి వంటి ప్రాంతాల్లో 23 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు, 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. 2025 జనవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి పంపిన లేఖ, తరువాత ఇరిగేషన్ శాఖ అధికారి సమావేశాలు, మార్కాపురం ప్రజా సభ ఈ నిర్ణయానికి పునాది అయ్యాయని దినకర్ గారు గుర్తుచేశారు. 2024లో వైఎస్ జగన్ ప్రభుత్వం వెలిగొండ పూర్తయిందని ప్రచారం చేసినా, టన్నెల్లు, ఫీడర్ కెనాళ్లు, పరిహారాలు పూర్తిగా లేకపోవడం నిజ నిర్ధారణ కమ పర్యటనలో బయటపడిన విషయమని పేర్కొన్నారు.ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కార్ సానుకూల నిర్ణయాలతో ఈ ప్రాంతాలు వెనుకబాటుతనం నుండి బయటపడటమే కాకుండా అభివృద్ధి కేంద్రాలుగా మారతాయని, ప్రజల కోసం చేపట్టిన ఈ ప్రయత్నంలో తాము సంతృప్తి పొందుతున్నామని దినకర్ గారు అన్నారు.

## రూ.43 వేల కోట్ల అవినీతి కేసులో జగన్ ఎ-వన్

- కోర్టు హాజరును ప్రజాయాత్రగా మార్చారు
- కోర్టు వద్ద ఆయన వైఖరి చట్ట విరుద్ధం
- జగన్‌పై వర్ల తీవ్ర విమర్శలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఘాటైన ఆరోపణలు చేశారు. రూ.43 వేల కోట్ల ఆర్థిక అవినీతి కేసుల్లో జగన్ 1 నిందితుడని, సీబీఐ ఇప్పటికే 11 ఛార్జ్‌షీట్లు దాఖలు చేసిందని గుర్తు చేశారు. జగన్ 18 నెలలు చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారని, సుప్రీం కోర్టు కూడా ఈ కేసులను అత్యంత ప్రమాదకర ఆర్థిక నేరాలుగా వ్యాఖ్యానించిందని తెలిపారు. హైదరాబాద్ నాంపల్లి కోర్టుకు హాజరైన సందర్భంలో జగన్ ప్రదర్శించిన హడావుడిని చట్టవ్యతిరేకమని రామయ్య తీవ్రంగా విమర్శించారు. కోర్టు హాజరును ప్రజా యాత్రలా మార్చి దండాలు తీసుకోవడం సిగ్గువిషయమని అన్నారు. "జగన్ దేశ సేవకుడా? త్యాగధనుడా?" అంటూ ఆయన ప్రశ్నించారు. జగన్ రాక సందర్భంగా పోలీసుల వ్యవహారంపై కూడా రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు పరిసరాల్లో దుకాణాలు మూయించడం, న్యాయవాదులు, కక్షిదారులకు ఇబ్బంది కలిగించడం అన్యాయమన్నారు. వైసీపీ సోషల్ మీడియాలో చేసిన పోస్టులు తెలంగాణ ప్రభుత్వాన్ని, న్యాయస్థానాలను బెదిరించేలా ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంతో జగన్ బెయిల్‌ను వెంటనే రద్దు చేసి, విచారణ పూర్తయ్యే వరకు

## సీబీఐ కోర్టులో విచారణకు హాజరైన జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్పాండ్కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు.

**బేగంపేట ఎయిర్పోర్టు వద్ద వైకాపా కార్యకర్తల హల్చల్**

ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది.

ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు.

## బూటకపు ఎన్‌కౌంటర్‌లను ఆపాలి

- అరెస్టు చేసిన మావోయిస్టులను కోర్టుల్లో హాజరుపర్చాలి
- ఎన్‌కౌంటర్‌లపై న్యాయ విచారణ జరపాలి




మారేడుమల్లి : ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుపల్లి ఏజెన్సీలో నిన్న మావోయిస్టు అగ్రనాయకులు హిడ్మాతో, పాటు ఆయన భార్య, అలాగే ఆర్గురు ఎన్కౌంటర్లో చనిపోయినట్టు పోలీసులు ప్రకటించారు. ఈరోజు కూడా అదే ప్రాంతంలో మరో ఎన్కౌంటర్ జరిగిందని, ఏడ్గురు మావోయిస్టు నాయకులు చనిపోయారని, అందులో అగ్ర నాయకులు దేవ్జీ, ఆజాద్ కూడా ఉన్నారనేటటువంటి వార్తలొస్తున్నాయి. ఈ ఎన్కౌంటర్లన్నీ మావోయిస్టులను అరెస్ట్ చేసి, నిర్బంధించి, బూటకపు ఎన్కౌంటర్లకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ బూటకపు ఎన్కౌంటర్లను సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నది.మావోయిస్టులు కాల్పులు విరమించి చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని పలుమార్లు ప్రకటించినప్పటికీ, వాళ్ళతో చర్చలు జరపకుండా మావోయిస్టులను ఏరివేసే కార్యక్రమానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూనుకుంటున్నది. సానుభూతిపరులను, అమాయక గిరిజనులను కూడా అరెస్టులు చేసి వేధింపులకు, చిత్రహింసలకు గురి చేస్తున్న ఘటనలు కూడా జరుగుతున్నాయి. అదే విధంగా విజయవాడ, తదితర ప్రాంతాల్లో 50 మందికి పైగా మావోయిస్టులను అరెస్టు చేసారని, ఇంకా కొంతమందిని నిర్బంధించారనే వార్తలు వస్తున్నాయి. అరెస్టు చేసినవాళ్ళందరినీ కూడా వెంటనే కోర్టు ముందు హాజరు పరచాలని సీపీఎం డిమాండ్ చేస్తున్నది.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి ఈ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సీపీఎం కోరుతున్నది.

# పేద దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై దృష్టి




**దక్షిణాఫ్రికాలో జగనున్న జీ20 సదస్సు లక్ష్యం**
**హాజరు కాబోనన్నఅమెరికా అధ్యక్షుడు ట్రంప్**
**తమకేం నష్టం లేదంటూ పలు దేశాల ప్రకటన**

**'వసుదైక కుటుంబం.. ఒకే భూమి.. ఒకే కుటుంబం' అనే నినాదంతో జీ20 శిఖరాగ్ర సదస్సుభారత్‌లో జరిగినట్టే తాజాగా దక్షిణాఫ్రికాలో కూడా జరగనుంది. "ఇది కేవలం దక్షిణాఫ్రికా విషయం మాత్రమే కాదు. మొత్తం ఆఫ్రికా ఖండం నాయకత్వ సామర్థ్యాన్ని ప్రపంచం గుర్తించే వేళ గ్లోబల్ వేదికపై జి 20 దేశాల ఐక్యత ఎంత దృఢంగా ఉందో ఈ సదస్సు చూపిస్తుంది దక్షిణాఫ్రికా ఈ ఏడాది సాలిడారిటీ, ఈక్వాలిటీ, సస్టైనబిలిటీ అనే థీమ్‌ను ప్రవేశపెట్టనుంది.. ప్రపంచం విభజన దిశగా సాగుతున్న వేళ సమానత్వం, పరస్పర సహకారం అత్యవసరమనే చెప్పాలి. పేద దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్లను దష్టిలో పెట్టుకుని ప్రధాన ప్రాధాన్యాలు నిర్ణయించడంతో పాటు "అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అసమానత పెరుగుతున్న తరుణంలో ఆ విషయాలపైనా చర్చ సాగనుంది. అయితే, ఇంతకీ జీ20 అంటే ఏంటి? ఈ కూటమి ఏర్పాటు లక్ష్యం ఏంటి? ఇందులో ఏఏ దేశాలకు సభ్యత్వం ఉంది? సదస్సులు ఎందుకు నిర్వహిస్తారు? అనేది క్లుప్తంగా..**

1997లో ఆసియాలో ఆర్థిక సంక్షోభం తలెత్తిన తర్వాత ప్రపంచంలో ఆర్థికంగా శక్తిమంతమైన దేశాలన్నీ కలిసి ఓ గ్రూపు ఏర్పాటు చేయాలని భావించాయి. దీంతో 1999 బెర్లిన్లో తొలిసారి జీ20 సదస్సును నిర్వహించారు. వాస్తవానికి జీ20కి ప్రధాన కార్యాలయం ఏమీ లేదు. ఏ దేశంలో సదస్సు నిర్వహిస్తారో ఆ దేశమే ఏర్పాట్లు చూసుకుంటుంది. ఆ దేశమే అధ్యక్షత వహిస్తుంది. ఈ అధ్యక్ష ఎన్నిక కోసం జీ20ని ఐదు గ్రూపులుగా విభజించారు. గ్రూపులు వారీగా అధ్యక్ష బాధ్యతలు అందుతాయి. ఆ గ్రూప్లో ఓటింగ్ నిర్వహించి ఎంపిక చేస్తారు. జీ20 అనేది 20 దేశాల కూటమి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ప్రణాళికలను చర్చించే వేదిక. ఆర్థిక వ్యవస్థ విషయంలో ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను జీ20 వేదికగా దేశాధినేతలు చర్చించి, పరిష్కారాలను కనుగునే ప్రయత్నాలు చేస్తుంటారు. ఈ కూటమిలోని దేశాలు ప్రపంచ ఉత్పత్తిలో 85 శాతం, వాణిజ్యంలో 75 శాతం వాటా కలిగి ఉన్నాయి. ప్రపంచంలోని రెండొంతులు జనాభా ఈ దేశాల్లోనే ఉంది. గతంలో జరిగిన సమావేశాల్లో జీ20 దేశాధినేతలు కేవలం ఆర్థిక అంశాలనే కాకుండా వాతావరణ మార్పులు, సస్టెయినబుల్ ఎనర్జీ, బహుళ జాతి సంస్థలపై సుంకాల విధింపు వంటి అంశాలపై చర్చించారు. ఏటా ఒక సభ్య దేశం జీ20 సదస్సు నిర్వహణ బాధ్యతలను తీసుకుని.. ఏయే అంశాలపై చర్చించాలనే అజెండాను కూడా రూపొందిస్తుంది. గతేడాది ఇండోనేషియా అధ్యక్ష బాధ్యతలు నిర్వహించగా.. శిఖరాగ్ర సదస్సు బాలిలో జరిగింది.

. అలాగే, అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఆర్థిక వృద్ధిని విస్తృతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనుంది. వాతావరణ మార్పులు, ఉక్రెయిన్పై రష్యా యుద్ధం, పేదరికంపై పోరాటానికి ప్రపంచ బ్యాంకు వంటి సంస్థలు తీసుకోవాల్సిన చర్యలు వంటి విషయాలపై చర్చిస్తీఆరు.

కీలక సమావేశాల అనంతరం దేశాధినేతలంతా కలిసి ఫోటో దిగడం ఆనవాయితీ. దానినే ఫ్యామిలీ ఫోటోగా వ్యవహరిస్తారు. అయితే, ఆ ఫోటో ద్వారా పలు దేశాల మధ్య నెలకొన్న విబేధాలు అప్పుడప్పుడూ బహిర్గతం అవుతూ ఉంటాయి. 2018లో ఇస్తాంబుల్ సౌదీ కాన్సులేట్ వద్ద జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి హత్యతో యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ను ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. దీంతో ఆయన ఫోటోలో చివర్లో నిలబడడం కనిపించింది.

## హాజరుకానన్న ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ జీ-20 సదస్సుకు అమెరికా నుంచి ఎవరూ హాజరు కారని ఇటీవల సంచలన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికాలో మైనారిటీలైన శ్వేతజాతి రైతుల పట్ల చూపిస్తున్న వివక్షతపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. దక్షిణాఫ్రికాలో శ్వేతజాతి రైతులపై హింస, భూస్వాధీనం జరుగుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలాంటి మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నంత వరకు ఏ అమెరికా ప్రభుత్వ అధికారి కూడా జీ20కి హాజరు కారని ట్రూత్ సోషల్లో పోస్టు పెట్టారు. అదే సమయంలో ట్రంప్ 2026 జీ20 సమ్మిట్ను అమెరికాలోని మియామిలో నిర్వహిస్తానని కూడా ప్రకటించారు. అంతేకాదు అంతకుముందు మయామిలో చేసిన ఓ ప్రసంగంలో దక్షిణాఫ్రికాను జీ-20 గ్రూప్ నుంచి తొలగించాలని కూడా ట్రంప్ డిమాండ్ చేశారు.

**జీ20 అంటే ఏమిటి? ఎందుకు ఏర్పాటుచేశారు?'**

జీ20' పేరులో ఉన్నట్లుగా ఇది 20 దేశాల (సభ్యుల) కూటమి. 1999లో ఆసియాలో ఆర్థిక సంక్షోభం సంభవించినప్పుడు పలు దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లు కలిసి ప్రపంచ ఆర్థిక, దాని సమస్యలపై చర్చించడానికి ఒక వేదికను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రపంచమంతటా 2007లో ఆర్థిక మాంద్యం ప్రభావం కనిపించింది. అటువంటి పరిస్థితిలో ఆర్థిక మంత్రుల స్థాయిలో ఉన్న %-20 గ్రూప్ను అప్గ్రేడ్ చేసి దేశాధినేతలతో కూడిన గ్రూప్గా మార్చారు. జీ20 సమావేశంలో కూటమిలోని అన్ని దేశాల అధినేతలు పాల్గొంటారు. జీ-20 ఆర్థిక సమస్యలపై చర్చించడానికి ఏర్పాటైనప్పటికీ కాలక్రమేణా దాని పరిధి సుస్థిర అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, ఇంధనం, పర్యావరణం, వాతావరణ మార్పు, అవినీతికి అడ్డుకట్ట వంటి అంశాలను చేర్చడానికి విస్తరించింది.




**ప్రపంచంపై జీ20 నిర్ణయాలు ప్రభావం**


జీ20 గ్రూప్లో అమెరికా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, బ్రిటన్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, తుర్కియేతో కలిపి 19 దేశాలు ఉన్నాయి. యూరోపియన్ యూనియన్ ఈ గ్రూప్లో 20వ మెంబర్. కూటమిలోని దేశాల పేర్లను చూస్తేనే దీని బలమేంటో అర్థమవుతోంది. ఇవి కాకుండా, ప్రతి సంవత్సరం గ్రూప్కు అధ్యక్షత వహించే దేశం కొన్ని దేశాలను, సంస్థలను అతిథులుగా ఆహ్వానిస్తుంది. ఈసారి బాధ్యతలు చేపట్టిన భారత్.. బంగ్లాదేశ్, ఈజిప్ట్, మారిషస్, నెదర్లాండ్స్, నైజీరియా, ఒమన్, సింగపూర్, స్పెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ను ఆహ్వానించింది.జీ20 గ్రూప్లోని సభ్య దేశాలకు ప్రపంచ జిపిడి లో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 75 శాతం, ప్రపంచ జనాభాలో 2/3 వాటా కలిగి ఉన్నాయి. దీంతో ఈ సదస్సులో తీసుకున్న నిర్ణయం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశాలే ఎక్కువ.

**జీ20 ఎలా పని చేస్తుంది?**జీ20 అధ్యక్ష పదవిని కలిగి ఉన్న దేశం సమావేశాలను నిర్వహణ బాధ్యత తీసుకుంటుంది. జీ20 సమావేశాలు ముఖ్యంగా రెండు విధాలుగా (ట్రాక్స్) జరుగుతాయి. ఒకటి ఫైనాన్స్ ట్రాక్, ఇక్కడ అన్ని దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లు కలిసి పని చేస్తారు. రెండోది షెర్పా ట్రాక్, ఇందులో సభ్య దేశాల అధినేతలు ఉంటారు. వ్యవసాయం, అవినీతి వ్యతిరేకత, వాతావరణం, డిజిటల్ వాణిజ్యం, విద్య, ఉపాధి, ఇంధనం, పర్యావరణం, ఆరోగ్యం, పర్యాటకం, వాణిజ్యం, పెట్టుబడులపై ఇందులో చర్చిస్తారు. జీ20 అధ్యక్ష పదవికి అర్హుడిని ట్రోకా అనే కమిటీ నిర్ణయిస్తుంది. ఇందులో సభ్య దేశాల గత, వర్తమాన, భవిష్యత్తు అధ్యక్షులు ఉన్నారు.

వర్ధమాన దేశాల స్వరంగా భారత్ నిలుస్తుందా?

ఇది చాలా దేశాలు ఒకచోట చేరే వేదిక అయినప్పటికీ, ఆయా దేశాలు వ్యక్తిగతంగా ఎలాంటి చర్చలు జరుపుతాయనే దానిపై అంతర్జాతీయ, రాజకీయ ప్రాముఖ్యత ఆధారపడి ఉంటుందిఉదాహరణకు భారతదేశం అమెరికా వంటి ఇతర దేశాలతో ద్వైపాక్షికంగా ఏం మాట్లాడబోతోందనేది కీలకం కానుంది మూడో ప్రపంచ దేశాలు, ద్వీప, అభివృద్ధి చెందుతున్న దేశాలకు అంతర్జాతీయ వాయిస్గా భారత్ ఉంటుందనే అంచనాలు ఉన్నాయని సామి చెప్పారు. దీనికి రుజువుగా జి-20కి అధ్యక్షత వహిస్తున్న భారతదేశానికి కూటమిలో భాగం కాని దేశాలను ఆహ్వానించే అధికారం వచ్చింది. ఆ అధికారం ఉపయోగించి బంగ్లాదేశ్, ఈజిప్ట్, నైజీరియా వంటి దేశాలను ఇండియా ఆహ్వానించింది" బ్రిక్స్ కూటమి విస్తరణ మాదిరిగానే జి-20ని కూడా విస్తరించాలని డిమాండ్లు వస్తున్నాయి. "గతంలో %+%-20 కన్సార్టియంలోని సభ్య దేశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 90 శాతం వాటా కలిగి ఉన్నాయి. కానీ ఇప్పుడు అది 75 శాతానికి పడిపోయింది. అందువల్ల జి-20 కూటమి ఆర్థిక శక్తిని మెరుగుపరచడానికి, అభివృద్ధి చెందుతున్న దేశాలను చేర్చాలనే అభిప్రాయం ఉంది " అని ఆయన అన్నారు. ఉదాహరణకు పోలాండ్, నైజీరియా, థాయ్లాండ్ వంటి దేశాల %+ఞా%లో మెరుగుదల ఉంది. వాటిని %+%-20 కూటమిలో ఎందుకు చేర్చకూడదు? అని ప్రశ్నిస్తున్నారు.

## ప్రధాని మోడీ హాజరు



20వ జీ-20 దేశాల అధినేతల సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్బర్గ్లో పర్యటించనున్నానని విదేశాంగశాఖ వెల్లడించింది. వరుసగా నాలుగోసారి ఓ గ్లోబల్ సౌత్ దేశంలో జరుగుతున్న జీ-20 శిఖరాగ్ర సమావేశం ఇదిఅని పేర్కొంది. సదస్సులోని మూడు సెషన్లలో ప్రధాని ప్రసంగించనున్నారని తెలిపింది. సమగ్ర, స్థిరమైన ఆర్థిక వృద్ధి, వాణిజ్యం, వాతావరణ మార్పులు, ఆహార వ్యవస్థలు, అరుదైన ఖనిజాలు, కృత్రిమ మేధస్సు అంశాలపై మాట్లాడనున్నారని, వివిధ దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారని వెల్లడించింది.

**ట్రంప్ రాకపోయినా నో ప్రోబ్లమ్**

జోహన్నెస్బర్గ్లో జరగనున్న జీ20 సమ్మిట్కు యూఎస్ దూరంగా ఉండటం అంతర్జాతీయ వేదికపై గణనీయమైన ప్రభావం చూపుతుందని దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ అన్నారు. తన దేశం ఆతిథ్యమివ్వబోతున్న ఈ కీలక సమావేశానికి అమెరికా రావడం లేదన్న విషయంపై స్పందించిన ఆయన, 2008 ఆర్థిక సంక్షోభం సమయంలో జీ20 ఏర్పాటులో అమెరికా కీలకపాత్ర పోషించిందని గుర్తుచేశారు. "ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశం అమెరికా. అది అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2008 గ్లోబల్ ఫైనాన్షియల్ క్రైసిస్ సమయంలో మొదటి జీ20 సమ్మిట్ను వాషింగ్టన్లో నిర్వహించడంలో అమెరికా ప్రధాన శక్తిగా వ్యవహరించింది. ఉత్తర-దక్షిణ దేశాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఆ దేశం కీలకపాత్ర పోషించింది. ఇప్పుడు ఆ దేశం చివరి సమ్మిట్కు దూరంగా ఉండటం దురదృష్టకరం" అని సూక్లాల్ అన్నారు.అయితే అమెరికా లేకున్నా మిగతా జీ20 దేశాలు దక్షిణాఫ్రికా ప్రాధాన్యతల్ని బలంగా మద్దతు ఇస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. 'జీ20 ఇక ఏ ఒక్క దేశంపై ఆధారపడే వేదిక కాదు. దానికి సొంత శక్తి, సొంత ప్రయోజనం ఏర్పడింది. అమెరికా హాజరు కాకపోయినా, జీ20 ఒక శక్తివంతమైన అంతర్జాతీయ వేదికగానే కొనసాగుతుంది' అని ఆయన పేర్కొన్నారు.

**ట్రంప్ ఆరోపణలు**

జీ20 సమ్మిట్ నుంచి అమెరికా దూరంగా ఉంటుందని నవంబర్ 7న అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దక్షిణా ఫ్రికాలో ఆఫ్రికన్లపై హింస, భూస్వాధీనం జరుగు తోందంటూ తీవ్ర ఆరోపణలు చేస్తూ, ఇలాంటి మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నంత వరకు ఏ అమెరికా ప్రభుత్వ అధికారి కూడా జీ20కి హాజరు కారని ఆయన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. అదే సమయంలో ట్రంప్ 2026 జీ20 సమ్మిట్‌ను అమెరికాలోని మియామిలో నిర్వహిస్తానని కూడా ప్రకటించారు.

**వైట్ హౌస్ ముందే సూచన**

ఇప్పటికే ఈ ఏడాది మే నెలలోనే వైట్ హౌస్ ఫెడరల్ ఏజెన్సీలకు దక్షిణాఫ్రికా జీ20 సమ్మిట్‌కు సంబంధించిన అన్ని పనులు నిలిపివేయాలని ఆదేశించినట్టు ది హిల్ మీడియా నివేదించింది.

ఆ సమయంలోనే అమెరికా ఈ సమావేశానికి హాజరుకాదని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. మరోవైపు, జీ20 సమ్మిట్ గ్లోబల్ వేదికపై ఆఫ్రికా ఖండ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం ఇదేనని సూక్లాల్ వ్యాఖ్యానించారు. మొదటిసారిగా ఆఫ్రికా దేశం జీ-20 సదస్సుకు ఆతిథ్యమిస్తోందని, దక్షిణాఫ్రికా ఒక్కటే ఆఫ్రికా ఖండం నుంచి జీ-20 సభ్యదేశమని ఆయన గుర్తుచేశారు. 2023లో భారత అధ్యక్షతలో ఆఫ్రికన్ యూనియన్ పూర్తి సభ్యత్వం పొందడం ఈ సదస్సు ప్రాధాన్యాన్ని మరింత పెంచిందన్నారు.ఇన్‌క్లూజివ్ ఎకానమీ, ఉపాధి సృష్టి, పరిశ్రమీకరణ ఇవన్నీ గ్లోబల్ సౌత్‌కు అత్యంత కీలకం" అని వివరించారు. పేద దేశాల్లో ఆహార భద్రత కీలక సమస్యగా మారిందని, దానిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు తెలిపారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, డేటా గవర్నెన్స్ వంటి అంశాలు కూడా ఎజెండాలో ఉన్నాయని చెప్పారు. ఆఫ్రికా దేశాల్లో రుణభారం పెరుగుతుండటంతో డెట్ సస్టైనబిలిటీపై కూడా దేశాలు చర్చించనున్నాయని వెల్లడించారు. "ఈ అంశాలన్నింటిపై ఇప్పటికే సానుకూల పురోగతి కనిపిస్తోంది. నాయకులు చర్చించిన తర్వాత ముఖ్య అంశాలపై ఏకాభిప్రాయం రావాలని ఆశిస్తున్నాం" అని ఆయన చెప్పారు. ఈ నెలలో దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ-20 లీడర్స్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.

**బి.వి.రమణ, 94407 40015**



# క్రికెట్ దిగ్గజం లెజెండ్ రాహుల్ ద్రవిడ్



## క్రీడలలో శారీరక అవరోధాలను తొలగించుకోవాలి

ఇటీవలి బ్రేక్ ఫాస్ట్ విత్ ఛాంపియన్స్ ఎపిసోడ్లో, దిగ్గజ క్రికెటర్, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ అథ్లెటిక్లుగా తమను తాము తీర్చిదిద్దుకునే సమయంలో తరచుగా విస్మరించబడే ఒక అంశం: ఓరల్ హెల్త్ గురించి మాట్లాడి విమర్శకుల దృష్టిని ఆకర్షించారు. పోటీ ఉన్న క్రీడలో అత్యున్నత స్థాయిలో తన అనుభవాన్ని ఉపయోగించి, 'చిన్న విషయాలకు' ఇప్పుడు శ్రద్ధ చూపడం అనేది శ్రేష్ఠత సాధనను ఎలా నిర్వచిస్తుందో ద్రవిడ్ హైలైట్ చేశారు. క్రీడల్లో అత్యుత్తమ పనితీరును సాధించడంలో, నిర్వహించడంలో నోటి ఆరోగ్యం ఒక ముఖ్యమైన అంశమని త్వరగా గుర్తిస్తున్నారని ధ్రువీకరించారు. ఆధునిక, అధిక విలువ ఉన్న పోటీలలో, విజయం స్వల్ప ప్రయోజనాన్ని లేదా '1% మార్జిన్లను' పొందడంపై ఆధారపడి ఉంటుందని ద్రవిడ్ వివరించి చెప్పారు. శారీరక స్థితికి అంకితభావం ఇప్పుడు అథ్లెట్ శ్రేయస్సు ప్రతి డిటెయిల్కు, ముఖ్యంగా నోటి ఆరోగ్యానికి విస్తరించిందని ఆయన వివరించారు. ద్రవిడ్ ఎలైట్ గ్లోబల్ క్రీడ ఉదాహరణను ఉదహరిస్తూ, ఎఫ్సీ బార్సిలోనా కోచ్ హన్సీ ఫ్లిక్ తమ అథ్లెట్లకు వారి శారీరక అవసరాలతో పాటు నోటి ఆరోగ్య తనిఖీలను తప్పనిసరి చేశారని గుర్తు చేశారు. ఈ నిర్ణయం నోటి సంరక్షణను ప్రాథమిక పరిశుభ్రత నుంచి పనితీరు ఇంధనంలో ఒక అనివార్యమైన భాగంగా పెంచే పెరుగుతున్న ప్రపంచ ధోరణిని నొక్కి చెబుతుంది. "మీరు దీన్ని తప్పనిసరి అని ఆలోచించరు. కానీ, నేను దాన్ని చదివి, దాని చుట్టూ ఉన్న పరిశోధనలను చదివినప్పుడు, అది పూర్తిగా అర్థవంతంగా ఉంటుంది. మీరు ఒక ప్రొఫెషనల్ అథ్లెట్గా మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోవాలనుకుంటే, మీరు మీ నోటి ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలి" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు.

తన సొంత కెరీర్ను ప్రతిబింబిస్తూ, ద్రవిడ్ ఈ కీలకమైన విషయాలను వివరించారు:"కొన్నిసార్లు చిన్న విషయాలను జాగ్రత్తగా చూసుకోవడం కూడా మీ పనితీరును ప్రభావితం చేస్తూ, మీ పనితీరులో తేడాను కలిగిస్తుంది. ప్రజలు ఆ స్థాయి శ్రద్ధను, ఆ స్థాయి డిటెయిల్స్ను పరిశీలిస్తున్నారు. ప్రతిదీ జాగ్రత్తగా చూసుకోవడం నోటి పరిశుభ్రత అయినా లేదా పోషకాహారం అయినా ప్రతిదీ వ్యత్యాసాన్ని చూపిస్తుంది" అని వివరించారు.కొన్నిసార్లు పరధ్యానం, శారీరక అవరోధాలను తొలగించుకునేందుకు అథ్లెట్లు నిరంతరం కోరుకునే పోటీ ప్రయోజనాన్ని అందించేందుకు సరైన నోటి ఆరోగ్యాన్ని ముందుగానే నిర్వహించడం చాలా ముఖ్యం. వ్యూహం స్పష్టంగా ఉంది: సమస్యలను నివారించండి. మెరుగ్గా రాణించండి.తప్పనిసరిగా అనుసరించాలని రాహుల్ ద్రవిడ్ ఇచ్చిన సందేశం అత్యుత్తమ పనితీరు కోసం ప్రయత్నిస్తున్న అథ్లెట్లకు, నోటి ఆరోగ్యం ప్రాథమిక పరిశుభ్రతకు మించి ఉంటుంది. ఇది నిశ్శబ్దంగా పోటీతత్వాన్ని ఇవ్వడానికి దోహదపడుతుందని సకాలంలో గుర్తు చేస్తుంది.

# ఐస్లాండ్ రికార్డు బద్దలు



ప్రతికూలతల గురించి పదేపదే ప్రస్తావించకుండా... పక్కా ప్రణాళికతో... సరైన మార్గదర్శకుడి ఆధ్వర్యంలో... పోరాడితే అద్భుతం చేయవచ్చని... కేవలం 1,56,115 మంది జనాభా కలిగిన కురసావ్ దేశం నిరూపించింది. 95 ఏళ్ల చరిత్ర కలిగిన పురుషుల ఫుట్బాల్ ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించిన అతిచిన్న దేశంగా కురసావ్ చరిత్ర పుటల్లో చోటు సంపాదించింది.ఉత్తర, మధ్య అమెరికా, కరీబియన్ జోన్ క్వాలిఫయింగ్ టోర్నీలో కురసావ్ గ్రూప్ 'బి' విజేతగా నిలిచి తొలిసారి ప్రపంచకప్ బెర్త్ను సొంతం చేసుకుంది. జనాభా పరంగా ప్రపంచకప్ టోర్నీకి అర్హత పొందిన అతిచిన్న దేశంగా ఐస్లాండ్ (2018లో 3,50,000 జనాభా) పేరిట ఉన్న రికార్డును కురసావ్ సవరించింది. కరీబియన్ దీవుల్లో 444 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో విస్తరించిన ఈ ద్వీపదేశం... జమైకా జట్టుతో బుధవారం జరిగిన గ్రూప్ 'బి' చివరి లీగ్ మ్యాచ్ను 0–0తో 'డ్రా' చేసుకుంది. తద్వారా నాలుగు జట్లున్న గ్రూప్ 'బి'లో ఆడిన ఆరు మ్యాచ్లో మూడింట గెలిచి, మూడింటిని 'డ్రా' చేసుకొని 12 పాయింట్లతో టాప్లో నిలిచింది. నెదర్లాండ్స్కు చెందిన విఖ్యాత కోచ్ డిక్ అడ్వోకాట్ ఆధ్వర్యంలో కురసావ్ ప్రపంచకప్లో ఆడాలన్న తమ స్వప్నాన్ని సాకారం చేసుకుంది. గతంలో అడ్వోకాట్ 1994 ప్రపంచకప్లో క్వార్టర్ ఫైనల్ చేరిన నెదర్లాండ్స్ జట్టుకు... 2006 ప్రపంచకప్లో దక్షిణ కొరియా జట్టుకు కోచ్గా ఉన్నారు. గతంలో నెదర్లాండ్స్ అంటిలీస్గా గుర్తింపు పొందిన కురసావ్ 2011లో స్వయం ప్రతిపత్తిని సాధించింది.

బెర్త్ ఎలా దక్కిందంటే... ఉత్తర, మధ్య అమెరికా, కరీబియన్ జోన్లో భాగంగా మొత్తం 32 జట్లు బరిలోకి దిగాయి. ఈ 32 జట్లను ఆరు గ్రూప్లుగా విభజించారు. ఈ ఆరు గ్రూప్లకు సంబధించి అన్ని మ్యాచ్లు పూర్తయ్యాక ఒక్కో గ్రూప్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు (12) మూడో రౌండ్కు అర్హత పొందాయి. మూడో రౌండ్లో 12 జట్లను మూడు గ్రూప్లుగా (ఒక్కో గ్రూప్లో 4 జట్లు) విభజించారు. మూడో రౌండ్ మ్యాచ్లు ముగిశాక మూడు గ్రూప్లలో విజేతగా నిలిచిన జట్లు ప్రపంచకప్కు అర్హత సాధిచాయి. గ్రూప్ 'ఎ' నుంచి పనామా... గ్రూప్ 'సి' నుంచి హైతీ కూడా ప్రపంచకప్ బెర్త్ సాధించాయి. అమెరికా, కెనడా, మెక్సికో ఆతిథ్యమిస్తున్న 2026 ప్రపంచకప్లో తొలిసారి 48 జట్లు ఆడనున్నాయి. ఇప్పటి వరకు 42 దేశాలు అర్హత సాధించగా ... మరో 6 దేశాలు ఇంటర్ కాంటినెంటల్ ప్లే ఆఫ్ టోర్నీల ద్వారా అర్హత పొందుతాయి.

ఇప్పటి వరకు అర్హత సాధించిన దేశాలు (42/48) : అమెరికా, కెనడా, మెక్సికో, ఆస్ట్రేలియా, ఇరాన్, జపాన్, జోర్డాన్, దక్షిణ కొరియా, ఖతర్, సౌదీ అరేబియా, ఉజ్బెకిస్తాన్, అల్జీరియా, కేప్ వెర్డె, ఐవరీకోస్ట్, ఈజిప్ట్, ఘనా, మొరాకో, సెనెగల్, దక్షిణాఫ్రికా, ట్యూనిషియా, కురసావ్, హైతీ, పనామా, అర్జెంటీనా, బ్రెజిల్, కొలంబియా, ఈక్వెడార్, పరాగ్వే, ఉరుగ్వే, న్యూజిలాండ్, ఆస్ట్రియా, బెల్జియం, క్రొయేషియా, ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్, స్కాట్లాండ్, స్పెయిన్, స్విట్జర్లాండ్.

# 100వ టెస్ట్లో సెంచరీ

## 4 రికార్డులు బ్రేక్ చేసిన ముష్ఫిఖర్ రహీం

ముష్ఫిఖర్ రహీం గురించి తెలియని వారు ఉండరు. బంగ్లాదేశ్ క్రికెట్ జట్టులో ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్నాడు. దాదాపు 20 సంవత్సరాలుగా జట్టులో కొనసాగుతున్నాడు ముష్ఫిఖర్ రహీం. అయితే, తన 38వ వేట కూడా బంగ్లాదేశ్ టెస్ట్ జట్టులో స్థానం దక్కించుకొని చరిత్ర సృష్టించాడు ముష్ఫిఖర్ రహీం. ప్రస్తుతం బంగ్లాదేశ్ వర్సెస్ ఐర్లాండ్ మధ్య రెండో టెస్టు జరుగుతోంది. ఈ టెస్ట్ ముష్ఫిఖర్ రహీంకు 100వది కావడం గమనార్హం. ఇప్పటి వరకు 100 టెస్టులు ఆడిన బంగ్లాదేశ్ ప్లేయర్ ఎవరూ లేరు. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్ లో సెంచరీ చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు ముష్ఫిఖర్ రహీం.

**100వ టెస్టులో సెంచరీ చేసిన ముష్ఫిఖర్ రహీం :** బంగ్లాదేశ్ వర్సెస్ ఐర్లాండ్ మధ్య నిన్న రెండో టెస్ట్ ప్రారంభమైంది. ఇందులో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ భారీ స్కోర్ దిశగా దూసుకు వెళ్తోంది. ఇప్పటికే 400కు పైగా పరుగులు చేసింది. 500 కు పైగా చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే ఈ మ్యాచ్ లో ముష్ఫిఖర్ రహీం 214 బంతుల్లో 106 పరుగులు చేశాడు. ఇందులో కేవలం ఐదు బౌండరీలు మాత్రమే ఉన్నాయి. అన్ని సింగిల్స్ మాత్రమే తీశాడు. అప్పుడప్పుడు డబుల్ కూడా తీయడం జరిగింది. లిటన్ దాస్ తో కలిసి భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే తన 100వ టెస్టు మ్యాచ్ లో సెంచరీ చేసిన ముష్ఫిఖర్ రహీం సరికొత్త రికార్డు సృష్టించాడు.

**100వ టెస్టులో సెంచరీ చేసిన ప్లేయర్లు వీళ్లే :** 100వ టెస్టులో సెంచరీ చేసిన వారిలో 11వ ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు. గతంలో కాలిన్ కౌడ్రీ, జావేద్ మియాందాద్, గోర్డాన్ గ్రీనిడ్జ్, అలెక్ స్టీవర్ట్ డేవిడ్ వార్నర్ ), రికీ పాంటింగ్, గ్రేమ్ స్మిత్ , హసీమ్ ఆమ్లా, జో రూట్, పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఇంజమాం, లాంటి చాలా మంది ప్లేయర్లు ఉన్నారు. వాళ్ళ లిస్టులో తాజాగా ముష్ఫిఖర్ రహీం చేరిపోయాడు. ఈ ఒక్క రికార్డే కాదు, మరో మూడు రికార్డులు కూడా సృష్టించాడు. టెస్టులలో బంగ్లాదేశ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఇప్పటి వరకు బంగ్లాదేశ్ తరపున టెస్టుల్లో 6 వేలకు పైగా పరుగులు సాధించాడు



ముష్ఫిఖర్ రహీం. బంగ్లాదేశ్ తరఫున అందరి కంటే ఎక్కువ టెస్టులు ఆడిన ప్లేయర్ గా కూడా సరికొత్త రికార్డు సృష్టించాడు. ముఖ్యంగా తన 100వ టెస్టులో 100కు పైగా భాగస్వామ్యం నెలకొల్పి మరో రికార్డు సృష్టించాడు ముష్ఫిఖర్ రహీం. దీంతో సోషల్ మీడియాలో ముష్ఫిఖర్ రహీం పేరు మారుమోగుతోంది.

# బీసీసీఐ తీరుపై మనోజ్ తివారి ఆగ్రహం



టీమిండియా యాజమాన్యం తీరుపై భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారి మండిపడ్డాడు. సీనియర్ ఆటగాళ్ల విషయంలో మేనేజ్మెంట్ వైఖరి సరిగా లేదని విమర్శించాడు. ముఖ్యంగా మొహమ్మద్ షమీ ని సాకులు చెబుతూ కావాలనే పక్కకు పెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు.కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ–2025 ని టీమిండియా గెలవడంలో కీలక పాత్ర పోషించిన షమీ.. ఆ తర్వాత జట్టుకు దూరమయ్యాడు. ఇక అతడు టెస్టులు ఆడి రెండేళ్లకు పైగానే గడిచిపోయింది. అంతర్జాతీయ టీ20లలో కూడా షమీకి ప్రాధాన్యం దక్కడం లేదు. అయితే, వన్డేల్లో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నా ఆస్ట్రేలియా పర్యటన నాటి నుంచి మేనేజ్మెంట్ అతడిని పక్కనపెట్టింది.

మాటల యుద్ధం : ఈ విషయం గురించి చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్– షమీ మధ్య మాటల యుద్ధం కూడా జరిగింది. షమీ ఫిట్గా లేడంటూ అగార్కర్ చెప్పగా.. రంజీల్లో బెంగాల్ తరఫున వికెట్లు తీస్తూ షమీ ఆటతో కూడా అతడికి గట్టిగానే సమాధానం ఇచ్చాడు. ఇక రంజీల్లో సత్తా చాటినప్పటికీ సౌతాఫ్రికాతో స్వదేశంలో టెస్టు సిరీస్కు షమీని ఎంపిక చేయలేదు.ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్, బెంగాల్ మాజీ ఆటగాడు మనోజ్ తివారి తనదైన శైలిలో ఘాటు విమర్శలు చేశాడు. ఇండియా టుడేతో మాట్లాడుతూ.. "టీమిండియా సర్కిల్లో పరస్పర నమ్మకం, అర్థం చేసుకునే తత్వం కొరవడిందని అనిపిస్తోంది. దేశీ క్రికెట్లో బెంగాల్ తరఫున మొహమ్మద్ షమీ నిలకడగా ఆడుతూ వికెట్లు తీస్తున్నాడు.కానీ టెస్టులకు అతడిని అసలు ఎంపిక చేయడమే లేదు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో వన్డేలకు కూడా అతడిని సెలక్ట్ చేయలేదు. షమీ ఫిట్నెస్ గురించి అప్డేట్ లేదని చీఫ్ సెలక్టర్ బహిరంగంగా చెబుతాడు.

**అది ఎవరి పని?**

అయినా.. ఆటగాళ్ల ఫిట్నెస్ గురించి అడగాల్సిన బాధ్యత ఎవరిదో అతడికి తెలియదా?.. ఫిజియోలు, ట్రెయినర్లు ఏం చేస్తున్నారు? వారే కదా ఆటగాళ్ల ఫిట్నెస్ గురించి ఆరా తీసి సెలక్టర్లకు చెపాల్సింది. ఇప్పటికైనా మీకు ఫోన్లను కాస్త వాడండి. ఆటగాళ్లకు కాల్ చేసి వారి నుంచి సమాధానం తెలుసుకోండి.షమీ చాలా ఏళ్లుగా జట్టు కోసం ఎంతో కష్టపడ్డాడు. జట్టు విజయాల్లో తన వంతు పాత్ర పోషించాడు. అలాంటి ఆటగాడికి కనీస గౌరవం ఇవ్వండి. అతడికి కాల్ చేసి వివరాలు తెలుసుకోండి. కోచ్, సెలక్షన్ కమిటీ నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత అది" అని మనోజ్ తివారి టీమిండియా మేనేజ్మెంట్ తీరుపై విమర్శల వర్షం కురిపించాడు.ఇదిలా ఉంటే.. సౌతాఫ్రికాతో స్వదేశంలో టీమిండియా రెండు మ్యాచ్ల టెస్టు సిరీస్ ఆడుతోంది. కోల్కతా వేదికగా తొలిటెస్టులో సఫారీ జట్టు చేతిలో ముప్పై పరుగుల తేడాతో భారత్ ఓడిపోయింది. ఇరుజట్ల మధ్య శనివారం మొదలయ్యే రెండో టెస్టుకు గువాహటి వేదిక.

# యాషెస్కు ఆసీస్ రెడీ

## ఇద్దరు అరంగేట్ర ప్లేయర్లతో ప్లేయింగ్ లెవెన్

యాషెస్ టెస్ట్ సిరీస్లో భాగంగా తొలి టెస్టు మ్యాచ్ కోసం ఆతిథ్య ఆస్ట్రేలియా తుది జట్టును ప్రకటించింది. ఏకంగా ఇద్దరు ఆటగాళ్లు ఆస్ట్రేలియా తరఫున టెస్ట్ అరంగేట్రం చేయనున్నారు. ప్యాట్ కమిన్స్ గైర్హాజరిలో స్టీవ్ స్మిత్ ఆస్ట్రేలియా కెప్టెన్గా వ్యవహరించనున్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ కూడా ఇదివరకు 12 సభ్యులతో కూడిన తుది జట్టును ప్రకటించింది. శుక్రవారం ఉదయం పెర్త్ వేదికగా మ్యాచ్ జరగనుంది.

యాషెష్ సిరీస్ : ఆస్ట్రేలియా – ఇంగ్లాండ్ జట్ల మధ్య యాషెస్ టెస్ట్ సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. పెర్త్ వేదికగా శుక్రవారం ఉదయం 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్కు 48 గంటల ముందే ఇంగ్లాండ్.. తమ ప్లేయింగ్ 12ను ప్రకటించింది. ఇక తాజాగా ఒకరోజు ముందు ఆతిథ్య ఆస్ట్రేలియా సైతం తుది జట్టును ప్రకటించింది. గాయాల కారణంగా స్టార్ ప్లేయర్లు హేజిల్వుడ్, కమిన్స్ దూరం కావడంతో ఇద్దరు కొత్త ఆటగాళ్లు ఆసీస్



తరఫున డెబ్యూ చేయనున్నారు.దేశవాళీ క్రికెట్లో అద్భుతమైన ప్రదర్శన చేసి అనుహ్యాంగా యాషెస్ సిరీస్కు ఎంపికైన ఓపెనర్ జేక్ వెదరాల్డ్.. తుది జట్టులోకి వచ్చేశాడు. అతడితో పాటు పేసర్ బ్రెండన్ డాగెట్ కూడా కంగారూ జట్టు తరఫున టెస్ట్ అరంగేట్రం చేయనున్నాడు. ఈ రైట్–ఆర్మ్ ఫాస్ట్ బౌలర్.. స్టార్ ప్లేయర్లు మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్తో కలిసి బంతిని పంచుకోనున్నాడు. ఇక గాయం నుంచి కోలుకున్న ఆల్రౌండర్ కామెరాన్ గ్రీన్ కూడా తిరిగి జట్టులోకి వచ్చాడు.

# దక్షిణాఫ్రికాతో వన్డేల నుంచి బుమ్రా, హార్దిక్ ఔట్ ?



టీమిండియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య ప్రస్తుతం టెస్ట్ సిరీస్ జరుగుతోంది నవంబర్ 22వ తేదీ నుంచి రెండో టెస్ట్ కూడా ప్రారంభం కానుంది. అయితే ఈ టెస్ట్ సిరీస్ పూర్తయిన వెంటనే, దక్షిణాఫ్రికా వర్సెస్ టీమిండియా మధ్య నవంబర్ 30వ తేదీ నుంచి 3 వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. అయితే ఈ మూడు వన్డేల సిరీస్ నేపథ్యంలో టీమిండియాకు ఊహించని షాక్ తగిలింది. ఈ వన్డేలకు డేంజర్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా ఇద్దరు దూరం కాబోతున్నారట.ఇప్పుడు మళ్లీ ఆడించి, ప్రమాదంలో పడకుండా ఉండాలని గంభీర్ అంటున్నారట. అటు బుమ్రాకు కూడా కేవలం టీ20లో ఛాన్స్ ఇవ్వాలని ఇప్పటికే సెలక్షన్ కమిటీకి లేఖ పంపించాడట గంభీర్. దీంతో వీళ్లిద్దరి స్థానంలో హర్షిత్ రాణాకు మాత్రం ప్లేస్ గ్యారంటీ అంటూ ట్రోలింగ్ మొదలు పెట్టారు టీమిండియా ఫ్యాన్స్. వాడొక్కడి కోసం ఇద్దరు ప్లేయర్లను గౌతమ్ గంభీర్ పక్కన పెడుతున్నాడని మండిపడుతున్నారు ఫ్యాన్స్. హార్దిక్ పాండ్యా స్థానంలో డేంజర్ ఆల్ రౌండర్ గా హర్షిత్ రాణాను బరిలోకి దించేందుకు ఈ కుట్రలకు గౌతమ్ గంభీర్ తెరలేపినట్లు చర్చ జరుగుతోంది.ఈ మేరకు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.నవంబర్ 30వ తేదీ నుంచి టీమిండియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. ఈ వన్డే సిరీస్ కోసం ఇప్పటి వరకు జట్టును ప్రకటించలేదు భారత క్రికెట్ నియంత్రణ మండలి. గిల్ కు గాయమైంది కాబట్టి, ఇప్పటికే రెండో టెస్టుకు దూరమయ్యాడు. వన్డే సిరీస్ ఆడేది డౌట్. ఒకవేళ గిల్ అందుబాటులో లేకపోతే, వన్డే కెప్టెన్సీని రోహిత్ శర్మకు ఇవ్వాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ మేరకు సోషల్ మీడియాలో కూడా పోస్టులు పెడుతున్నారు ఫ్యాన్స్. ఇదంతా పక్కకు పెడితే, దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్ కు టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాతో పాటు ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఇద్దరు దూరం కాబోతున్నారట. ఇద్దరికీ రెస్ట్ ఇవ్వాలని టీమ్ ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ రిక్వెస్ట్ పెట్టినట్లు తెలుస్తోంది. దీనికి బీసీసీఐ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట.వచ్చే సంవత్సరం టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ జరగనున్న సంగతి తెలిసిందే. ఇలాంటి నేపథ్యంలో ఈ ఇద్దరు హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా లాంటి స్టార్ ప్లేయర్లకు రెస్ట్ ఎక్కువ ఇవ్వాలని గౌతమ్ గంభీర్ ఆలోచన చేస్తున్నారట. కానీ దక్షిణాఫ్రికాతో జరిగే టీ20లో మాత్రం ఆడించాలని గంభీర్ స్పష్టం చేశారట. ఇప్పటికే ఆసియా కప్ 2025 టోర్నమెంట్ ఫైనల్ సందర్భంగా గాయం కారణంగా హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. ఇప్పుడు మళ్లీ ఆడించి, ప్రమాదంలో పడకుండా ఉండాలని గంభీర్ అంటున్నారట.ఈ వన్డేలకు డేంజర్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా ఇద్దరు దూరం కాబోతున్నారట.ఇప్పుడు మళ్లీ ఆడించి, ప్రమాదంలో పడకుండా ఉండాలని గంభీర్ అంటున్నారట. అటు బుమ్రాకు కూడా కేవలం టీ20లో ఛాన్స్ ఇవ్వాలని ఇప్పటికే సెలక్షన్ కమిటీకి లేఖ పంపించాడట గంభీర్. దీంతో వీళ్లిద్దరి స్థానంలో హర్షిత్ రాణాకు మాత్రం ప్లేస్ గ్యారంటీ అంటూ ట్రోలింగ్ మొదలు పెట్టారు టీమిండియా ఫ్యాన్స్. అటు బుమ్రాకు కూడా కేవలం టీ20లో ఛాన్స్ ఇవ్వాలని ఇప్పటికే సెలక్షన్ కమిటీకి లేఖ పంపించాడట గంభీర్. దీంతో వీళ్లిద్దరి స్థానంలో హర్షిత్ రాణాకు మాత్రం ప్లేస్ గ్యారంటీ అంటూ ట్రోలింగ్ మొదలు పెట్టారు టీమిండియా ఫ్యాన్స్. వాడొక్కడి కోసం ఇద్దరు ప్లేయర్లను గౌతమ్ గంభీర్ పక్కన పెడుతున్నాడని మండిపడుతున్నారు ఫ్యాన్స్. హార్దిక్ పాండ్యా స్థానంలో డేంజర్ ఆల్ రౌండర్ గా హర్షిత్ రాణాను బరిలోకి దించేందుకు ఈ కుట్రలకు గౌతమ్ గంభీర్ తెరలేపినట్లు చర్చ జరుగుతోంది.

# 5 సంవత్సరాల తర్వాత ఐకానిక్ 'కొదమ సింహం' లుక్ రీక్రియేట్



మెగాస్టార్ చిరంజీవి తరతరాలుగా తెలుగు సినిమా తిరుగులేని స్టార్‌గా ఎందుకు కొనసాగుతున్నారో మరోసారి చూపించారు. తన లెజెండరీ వెస్ట్రన్-యాక్షన్ క్లాసిక్ కొదమ సింహం (1990) నుండి ఒక స్టిల్‌ను మెగా స్టార్ స్వయంగా 35 సంవత్సరాల తర్వాత అద్భుతంగా రీక్రియేట్ చేశారు. ఈ లుక్ అదిరి పోయింది. 90లలో జానర్, హీరోయిజాన్ని రీడిఫైన్ చేసిన తెలుగు సినిమాలో కొదమసింహం ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఇప్పుడు, చిరంజీవిని అదే లుక్‌లో చూడటం అభిమానులని మెస్మరైజ్ చేసింది. మెగాస్టార్ స్క్రీన్ ప్రజెన్స్, సాటిలేని చరిస్మా దశాబ్దాల క్రితం ఉన్నట్లే నేడు కూడా అంతే పవర్ ఫుల్‌గా వుంది. ఈ ఐకానిక్ మూమెంట్ సెలబ్రేట్ చేసుకుంటూ 'కొదమ సింహం' నవంబర్ 21న గ్రాండ్ థియేట్రికల్ రీ-రిలీజ్‌కు సిద్ధమౌతోంది. ఇది అభిమానులకు ఈ మ్యాజిక్‌ని మళ్లీ బిగ్ స్క్రీన్ పై ఆస్వాదించే అరుదైన అవకాశం. ఇది కేవలం నాస్టాల్జియా కాదు సినిమా ప్రేమికులకు తరతరా లుగా స్ఫూర్తినిస్తూనే ఉన్న ఒక దిగ్గజం 35 సంవత్సరాల వేడుక. ఈ నవంబర్ 21న థియేటర్లలో మెగాస్టార్ టైమ్‌లెస్ ప్రెజెన్స్‌ని మరోసారి ఆస్వాదించండి.

# మహాలక్ష్మి క్యారెక్టర్ నా కెరీర్‌లో చాలా స్పెషల్ ఇందులో ప్రేమకథ చాలా అందంగా ఉంటుంది



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'తో అలరించబోతున్నారు. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేష్‌బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. హై-ఆక్టేన్ ఎనర్జీ, రొమాన్స్, అభిమానులతో కూడిన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. వివేక్ మెర్విన్ స్వరపరిచిన ఈ సినిమా సంగీతం ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంది, నాలుగు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారాయి. ట్రైలర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలని భారీగా పెంచింది. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలోకి వస్తుంది ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ముందుగా కంగ్రాజులేషన్స్.. కాంత సినిమాకి, మీ పర్ఫార్మెన్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.. ఎలా అనిపించింది?**

చాలా ఆనందంగా అనిపించింది. ప్రేక్షకులు నటిగా నాలో ఉన్న పొటెన్షియల్ చూశారు. చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇది జస్ట్ బిగినింగ్ మాత్రమే.

**ఆంధ్ర కింగ్‌లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఆంధ్ర కింగ్ లో నేను మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. అంతకుమించి ఇప్పుడు ఎక్కువ క్యారెక్టర్ గురించి రివిల్ చేయకూడదు. కథలో తన క్యారెక్టర్ చాలా ఇంపార్టెంట్. మీరు సినిమా చూస్తున్నప్పుడు మీకే అర్థమవుతుంది. ఈ క్యారెక్టర్ ఆడియన్స్ గుర్తుపెట్టుకునేలా వుంటుంది.

**మహేష్‌గారు ఈ కథ చెప్తున్నప్పుడు మీకు నచ్చిన ఎలిమెంట్స్ ఏమిటి?**

అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్ కొచ్చినప్పుడు ఇక్కడ అభిమానుల అభిమానం చూసిన తర్వాత ఒక స్టార్ ని ఇంత గొప్పగా ఆరాధిస్తారో ప్రేమిస్తారో ప్రత్యక్షంగా చూశాను. అది నిజంగా చాలా గొప్ప ఎమోషన్. ఎలాంటి రిలేషన్ లేకుండా పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారు అనిపించేది. మహేష్ ఈ కథ చెప్పిన తర్వాత ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది.

**ఉపేంద్రతో మీకు కాంబినేషన్ సీన్స్ ఉన్నాయా?**

ఒక కాంబినేషన్ సీన్ ఉంది. ఆయన వెరీ హంబుల్ యాక్టర్. చాలా డౌట్ టు ఎర్త్. ఆయనతో వర్క్ చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

**సాగర్ మహాలక్ష్మి లవ్ స్టోరీ ఎంత కొత్తగా ఉండబోతుంది?**

ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉండబోతుంది. నువ్వుంటే చాలు, చిన్ని గుండెలో పాటలు మీరు చూసే ఉంటారు. ప్రేమలో ఉన్న గొప్ప ఎమోషన్ ఇందులో ఉంటుంది.

# ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు వైస్ ప్రెసిడెంట్‌గా పి.భరత్ భూషణ్



సినిమాలపై మక్కువతో 27 సంవత్సరాలుగా సినిమాలు డిస్ట్రిబ్యూషన్ చేస్తూ ఎన్నో విజయవంతమైన సినిమాలను ప్రేక్షకులకు అందిస్తూ వచ్చారు భరత్ భూషణ్. ఈ విధంగా ఎన్నో హిట్ సినిమాలు ఈయన ఖాతాలో ఉన్నాయి. అలాగే భరత్ ఇన్ఫ్రా అనే కంపెనీ స్థాపించి తద్వారా ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు అందించారు. ఈ విధంగా చిత్ర పరిశ్రమకు ఆయన వంతు అండగా నిలబడి తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ గా చేస్తూ తనదైన శైలిలో అటు పరిశ్రమ తరపున ప్రభుత్వానికి అలాగే ఇటు చిత్ర పరిశ్రమలో ఉన్న చిన్న సమస్యల నుండి పెద్ద సమస్యల వరకు ప్రతి చోట ఆయన కలగజేసుకుంటూ ప్రతి సమస్యను తీరుస్తూ వచ్చారు. కార్మికులకు, డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు ఎటువంటి సమస్య వచ్చినా న్యాయపరమైన చర్యలు తీసుకుని అందరికీ మంచి చేస్తూ వచ్చారు. ప్రస్తుతం ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు పి భరత్ భూషణ్ గారిని వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడ్డారు. దానికి గాను భరత్ భూషణ్ గారు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఎంటర్‌టైన్‌మెంట్ తో పాటు మంచి ఎమోషన్ ఉన్న 'ప్రేమంటే'

ప్రియదర్శి రిఫ్రెషింగ్ రొమాంటిక్ కామెడీ మూవీ ప్రేమంటే. ఆనంది హీరోయిన్ గా నటిస్తోంది. సుమ కనకాల ఒక ముఖ్యమైన పాత్ర చేస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నారు. పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మాణంలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పీ (%ూఎజూూ%) బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. దివంగత నారాయణ్ దాస్ నారంగ్ గారికి ట్రిబ్యూట్ గా నిలిచే ఈ చిత్రానికి ఆదిత్య మెరుగు సహ నిర్మాత. ఈ సినిమా టీజర్ ట్రైలర్ సాంగ్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హీరో ప్రియదర్శి విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**21న సినిమా రిలీజ్ అవుతుంది.. ఎలా అనిపిస్తుంది?**

ప్రతి సినిమాకి రిలీజ్ ముందు ఎక్సయిట్మెంట్, నెర్వస్‌నెస్ ఉంటుంది. ఒక రైతు వాన కోసం ఎదురుచూసినట్టు నేను కూడా రిజల్ట్ కోసం ఎదురుచూస్తుంటాను. (నవ్వుతూ)

**ప్రేమంటే.. మీరేమనుకుంటారు?**

ప్రేమలో రెండు భాగాలు ఉంటాయి. మన కవులు గొప్ప గొప్ప దర్శకులు ప్రేమ ఎంత అద్భుతంగా ఉంటుందో చెప్పారు చూపించారు. అదంతా థియరీ. అయితే మనకి ప్రేమ యొక్క అప్లికేషన్ కూడా అర్థం కావాలి. అది ఎక్కువసార్లు పెళ్లి ద్వారానే అర్థమవుతుంది. మనం ఇష్టపడి పెళ్లి చేసుకున్న



తర్వాత మొదలయ్యే జీవితంలో చాలా డైనమిక్స్ మారుతాయి. ప్రేమంటే ఇంత బాగుంటుంది అని అనుకోవడం దగ్గరనుంచి ఇలా కూడా ఉంటుందని ఇందులో చూపించడం జరుగుతుంది. సినిమా అందరూ రిలేట్ చేసుకునేలా వుంటుంది.

**థ్రిల్ ప్రాప్తిరస్తు ట్యాగ్ లైన్ పెట్టడానికి కారణం?**

మ్యారేజ్ అంటే థ్రిల్లింగ్‌గా ఉండాలి అని భావించే ఒక అమ్మాయి. మీకు టీజర్ ట్రైలర్ లో కూడా అది కనిపించే ఉంటుంది. ఇద్దరు ప్రేమలో ఉన్నప్పుడు కొన్నిసార్లు అది ఒక రోలర్ కోస్టర్ రైడ్ లాంటి థ్రిల్‌గా ఉండొచ్చు. ఇందులో అలాంటి ఒక ఎంటర్టైన్మెంట్‌ని ఆడియన్స్ ఎక్స్పీరియన్స్ చేస్తారు. ఎంటర్టైన్మెంట్ తో పాటు మంచి ఎమోషన్ ఉంటుంది.

**ఆనందితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

ఆనంది తమిళ్‌లో చేసిన అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఉన్న సినిమాలు చూశాను. తను తెలుగమ్మాయి. వరంగల్ లో పుట్టి పెరిగిన అమ్మాయి. చాలా ప్రొఫెషనల్. అద్భుతమైన పెర్ఫార్మర్.

**సుమతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

సుమ అక్క లెజెండ్. ప్రతిరోజు చాలెంజ్ ని ఎదుర్కొంటూ గొప్పస్థాయి వెళుతోంది. తనని కేవలం ఒక యాంకర్ గా కాకుండా వ్యక్తిగా నటిగా చూడడం చాలా బాగా అనిపించింది. తన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. తను చాలా స్పాంటేనియస్ గా రియాక్ట్ అవుతుంది. తను ఎప్పుడు కూడా ప్రజెంట్ లోనే ఉంటుంది. ఆ క్వాలిటీ తన నుంచి నేర్చుకున్నాను.

దర్శకుడు నవనీత్ గురించి ?

చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్. కథని అద్భుతంగా రాశాడు. తనకి పర్ఫెక్ట్ కన్విక్షన్ ఉంటుంది. తనకు ఏం కావాలో క్లారిటీ ఉన్న డైరెక్టర్. చాలా మెచ్యూరిటీతో ఈ కథ రాశాడు.

పెళ్లి, విడాకుల గురించి ఈ సినిమాలో ప్రత్యేకమైన సందేశం ఉంటుందా?

మేము సందేశం ఇవ్వదలుచుకోలేదు. పెళ్లి విడాకులు ఇవన్నీ కూడా చాలా సెన్సిటివ్ టాపిక్స్. ఇద్దరు తమ ప్రాబ్లం ని ఎలా పరిష్కరించుకున్నారు అనేది ఈ సినిమాలో చూపించాం. అందులో నుంచి ఎవరైనా మెసేజ్ తీసుకుంటే తీసుకోవచ్చు. అంతేగాని ప్రత్యేకంగా మెసేజ్ ఇవ్వడం అంటూ ఉండదు.

# '12A రైల్వే కాలనీ' స్క్రీన్ ప్లే మైండ్ గేమ్ డిఫరెంట్‌గా ఉంటుంది. ఆడియన్స్ ఖచ్చితంగా థ్రిల్ అవుతారు

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12A రైల్వే కాలనీ' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. నూతన దర్శకుడు



నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర మూవీ సిరీస్ తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటి స్తున్నారు. నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో అల్లరి నరేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

నరేష్ 12A రైల్వే కాలనీ కోసం ఎంత ఎక్సయిటెడ్‌గా ఉన్నారు ?

ఇది నాకు 63వ రిలీజ్. ప్రతి సినిమాకి టెన్షన్ ఉంటుంది. ఎక్సైట్మెంట్ ఉంటుంది. ఈసారి చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. చాలా మంచి టీంతో పనిచే శాం. టుమారో ఈజ్ మై డే అనే పాజిటివ్ ఫీలింగ్ ఉంది.

ఈ కథలో మీకు నచ్చిన ఎలిమెంట్ ఏంటి?

ఒక కొత్త జానర్ చేద్దామని ఉద్దేశంతో ఉన్నాను. ఇప్పటివరకూ సస్పెన్స్ థ్రిల్లర్ చేయలేదు. ఇందులో పారానార్మల్ టింజ్ చాలా బాగుంటుంది. యదార్థంగా జరిగిన సంఘటన ఆధారంగా తీసిన సినిమా ఇది. హైదరాబాదులో ఆ సంఘటన జరిగింది. దాన్ని సినిమాకు తగ్గట్టుగా చాలా అద్భుతమైన స్క్రీన్ ప్లే తో చేయడం జరిగింది. అనిల్ కథ చెప్పినప్పుడు ఇంటర్వెల్‌లో షాక్ అయ్యాను. సెకండ్ హాఫ్ ఎలా ఉండబోతుందో అనిపించింది. మహారాజా సినిమా తీసుకుంటే అందులో స్క్రీన్ ప్లే చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఎక్కడో మొదలైన సీన్ కి చివర్లో కనెక్షన్ ఉంటుంది. అలాగే ఈ సినిమాలో ఒక మూడు నాలుగు కథలు సమాంతరంగా జరుగుతుంటాయి. చాలా మైండ్ గేమ్ ఉంటుంది.

ఇలాంటి స్క్రీన్ ప్లేతో తెలుగులో చాలా తక్కువ సినిమాలు వచ్చాయి. ఈ సినిమా సక్సెస్ అయితే తప్పకుండా స్క్రీన్ ప్లే గురించి మాట్లాడుకున్నప్పుడు ఈ సినిమా గురించి చర్చిస్తారు. ఈ సినిమా చూసిన తర్వాత నా కెరీర్లో ఒక మంచి సినిమా అనే రెస్పాన్స్ ని ఆడియన్స్ ఇస్తారనే నమ్మకం ఉంది.

ఈ సినిమాకి ఇదే టైటిల్ అనుకున్నారా?

ఇది 12A అనే ఇంట్లో జరిగే కథ. 12A అనేది ముందే ఫిక్స్ అయ్యాం. తర్వాత ఏ కాలనీ పెట్టాలి అనుకున్నప్పుడు అనిల్ గారు రైల్వే కాలనీ పెడితే అందరికీ కనెక్టింగ్‌గా ఉంటుంది అని చెప్పారు. ఇది ఒక రైల్వే కాలనీ బ్యాక్ డ్రాప్ లోనే జరుగుతుంది. ఈ కథకి టైటిల్ పర్ఫెక్ట్.

హీరోయిన్ కామాక్షి గురించి?

కామాక్షి నాన్నగారు మా నాన్నగారి దగ్గర వర్క్ చేశారు. తను ఇంటర్ చదువుతున్న ఇంటర్ చదివేటప్పుడు నా సినిమాల షూటింగ్‌కి వచ్చి వారు. ఇంతకు ముందు నా మారేడుమిల్లి సినిమాలో చేసింది. ఈ సినిమాకి ఒక మిడిల్ క్లాస్, పక్కింటి అమ్మాయిలా కనిపించే హీరోయిన్ కావాలి. అనిల్ గారితో కామాక్షి పొలిమేర సినిమా చేసినప్పటికీ కూడా ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ఫోటో షూట్ చేశాము. ఈ క్యారెక్టర్ కి పర్ఫెక్ట్ అనుకున్న తర్వాత తీసుకోవడం జరిగింది.

# "రాజు వెడ్స్ రాంబాయి" క్లైమాక్స్ చూసి ప్రేక్షకులు షాక్ అవుతారు- హీరో కిరణ్ అబ్బవరం

అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి




నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. బుధవారం సాయంత్రం ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం అతిథిగా హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ – మేము షార్ట్ ఫిలింస్ చేసేప్పుడు కొత్త వాళ్లకు ఏదైనా సపోర్ట్ దొరికితే బాగుండేది అనిపించేది. ఇప్పుడా సపోర్ట్ ఈటీవీ వారి రూపంలో యంగ్ టాలెంట్ కు దక్కుతోంది. వంశీ నందిపాటి గారితో క మూవీ చేశాను. ఆయన చెబితే ఆ మూవీలో స్ట్రాంగ్ కంటెంట్ ఉన్నట్లే. హీరో అఖిల్ బాగా నటించాడు, తేజస్వినీ మన పొరుగు అమ్మాయి అనేంత సహజంగా ఉంది. ఈ జంటను చూస్తుంటే మన ఊరిలో అరుగుమీద కూర్చుని సరదాగా మాట్లాడుకునే జంటలా అనిపిస్తున్నారు. డైరెక్టర్ సాయిలును చూసినప్పుడు అతనిలో నిజాయితీ కనిపించింది. రాజు వెడ్స్ రాంబాయి మూవీ ట్రైలర్ చూస్తుంటే ప్రతి షాట్ కొత్తగా అనిపించింది. అదే విషయాన్ని సాయిలుకు చెప్పాను. ఊరి కథలు ప్రేక్షకులు చూస్తారా అంటే తప్పకుండా చూస్తారు మనలో 80శాతం మంది ఊరి నుంచి వచ్చినవాళ్లమే. సినిమాలను ఎక్కువగా ఆదరించేది ఊరి వాళ్లే. నేను చాలా దారుణాలు విన్నాను గానీ వీళ్లు వచ్చి సినిమా క్లైమాక్స్ గురించి చెప్పినప్పుడు షాక్ అయ్యాను. ఇలాంటిది జరిగిందా. మా ఊరు చుట్టుపక్కల ప్రేమ కథల్లో కూడా దారుణాలు జరిగాయి గానీ ఇలాంటివి నిజంగా జరిగిందా, ఇలా చేస్తారా, ఇలాంటి మనుషులు ఉంటారా అనిపించింది. ఈ సినిమాను మిగతా అందరి కంటే ముందు పదిహేనేళ్లు ప్రేమ కథను దాచిపెట్టిన ఆ ఊరి వాళ్లు ఫస్ట్ చూడాలి. ఈ బాధను మనం పక్కని వాళ్లకు కూడా చెప్పుకోలేకపోయాం. ఈ కథను సినిమాగా చేశారు చూద్దామని ఆ ఊరిలోని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. క్లైమాక్స్ తెలుసుకుని నేను షాక్ అయినట్లే సినిమా చూసిన ఆడియెన్స్ కూడా ఫీల్ అవుతారు. మీకు అందుబాటులో ఉండేలా 99 రూపాయలకే టికెట్ రేట్ పెట్టారు. మీరంతా సినిమా చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు.

# "కలివి వనం" చూసిన వారందరూ ఒక కొత్త అనుభూతికి లోనవుతారు.. సీనియర్ నటుడు రఘు బాబు

వీకెండ్స్ రాగానే ప్రకృతిని ఆస్వాదించడం కోసం మనం ఫారెస్ట్‌కిగాని, రిసార్ట్‌కిగాని వెళ్తున్నాం.కానీ..మీరు ఈ వీకెండ్‌లో మా "కలివి వనం" సినిమాకి వస్తే.. ఒక ఫారెస్ట్ ఎన్విరాన్మెంట్లో మీరు ఎటువంటి అనుభూతి పొందుతారో మా సినిమా చూస్తే అదే అనుభూతిని మీరు కచ్చితంగా పొందుతారు.వృక్షో రక్షతి రక్షితః అన్నారు పెద్దలు. ఇలాంటి మంచి సందేశాన్నిస్తూ వనాలను సంరక్షించుకోవాలనే నేపథ్యంతో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్‌లో చిత్రీకరించిన



చిన అరుదైన సినిమా కలివి వనం. ఈ చిత్రంలో రఘుబాబు, సమ్మెట గాంధీ, విజయలక్ష్మి, బిత్తిరి సత్తి, బలగం సత్యనారాయణ, మహేంద్ర నాథ్, సతీష్ శ్రీ చరణ్, అశోక్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. హీరోయిన్‌గా నాగదుర్గ పరిచయమవుతోంది. కలివి వనం సినిమాను ఏఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజ్ నరేంద్ర రచనా దర్శకత్వంలో మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లు నిర్మించారు.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ నెల 21 న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా చిత్ర యూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది ఈ కార్యక్రమంలో నటులు రఘుబాబు, బిత్తిరి సత్తిగారు, సమెట గాంధీగారు, హీరోయిన్ నాగదుర్గ, అమృతం సీరియల్ డైరెక్టర్ హరిచరణ్ తదితరు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం

సీనియర్ నటులు రఘుబాబు మాట్లాడుతూ.. పూర్తిగా ఎన్విరాన్మెంటల్ బేస్డ్ గా తీసిన సినిమా 'కలివి వనం'.ప్రొడ్యూసర్స్ శ్రీ మల్లికార్జున రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ గారు రాజు నరేంద్ర వీరందరి వ్యాపారాలు వేరు.వీరికి సినిమా ఫీల్డ్ కి టచ్ చేయలేదు. అయినా సినిమాను చాలా అద్భుతంగా తీశారు. మదీన్ ఎస్.కె సాంగ్స్ మ్యూజిక్ లో వస్తున్న సాంగ్స్ చాలా ఎక్స్ట్రార్డినరీగా అద్భుతంగా ఉన్నాయి. అలాగే డిఓపి బాబు కెమెరా విజువలైజేషన్ చాలా బ్యూటిఫుల్‌గా ఉన్నాయి.ఈ సినిమా చూస్తుంటే కొత్త వాళ్ళు తీసినట్లు అనిపించదు . చాలా ఎక్స్పీరియన్స్ ఉన్నవాళ్లు తీసినట్టుగా ఉంది. యూట్యూబ్ స్టార్ అయిన నాగ దుర్గ ఇందులో చాలా బాగా నటించింది. క్లాసికల్ కి, ఫోక్ కి, వెస్ట్రన్ కి మూడు వేరియేషన్స్ డ్యాన్స్ తో అద్భుతంగా చేసింది. ఇందులో నేను ఒక ఆఫీసర్ క్యారెక్టర్ చేయడం జరిగింది. ఇంకా ఇందులో నటించిన వారందరూ కూడా చాలా బాగా నటించారు. ఆలాగే చిన్న పిల్లలు కూడా అద్భుతంగా చేశారు. ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమాను పెద్ద విజయం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను




కొన్నేళ్లుగా బాలీవుడ్ బ్యూటీ దిశాపటానీ అన్‌లిమిటెడ్ గ్లామరస్ ట్రీట్‌కి అభిమానులు అడిక్ట్ అయిపోయిన సంగతి తెలిసిందే. సీకే(కెల్విన్ క్లెయిన్) దేవతా సుందరిగా యువ హృదయాలలో గుడి కట్టుకుంది. సీకే బ్రాండ్ లోదుస్తులను ధరించి ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్లతో దిశా అంతర్జాలంలో గుబులు రేపుతూనే ఉంది. ఒక్క సీకే బ్రాండ్ తోనే ఈ బ్యూటీ కోట్లాది రూపాయల ఆదాయాన్ని ఆర్జిస్తోంది. అదంతా అటుంచితే, దిశాపటానీ బికినీ షూట్లు, మోనోకినీ షూట్లకు అంతర్జాలంలో ఉన్న గిరాకీ గురించి విధితమే. పర్ఫెక్ట్ ఫిట్ బాడీతో ఫోటోషూట్ల క్వీన్‌గా దిశా పటానీ మైండ్ బ్లాకింగ్ ట్రీట్ నిరంతరం హీటెక్కిస్తూనే ఉంది. తాజాగా దిశా పటానీ నెవ్వర్ బిఫోర్ హోలి లుక్‌లో ప్రత్యక్షమైంది. అందమైన మంచి ముత్యాలు, మిరుమిట్ల క్రిస్టల్స్‌తో తీర్చి దిద్దిన అద్భుతమైన శారీ లుక్ లో పటానీ మతులు చెడగొడుతోంది. గోల్డ్ కలర్‌శారీ, డిజైనర్ రివీ లింగ్ బ్లౌజ్‌లో దిశా దేవతా సుందరిని తలపి స్తోంది. దిశా ఈ కొత్త లుక్‌లో మతులు పోగొడు తోంది. రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమలు సైతం కుళ్లుకునేంత అందంగా ఉందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ యువతరంలో వైరల్‌గా మారుతోంది. ముత్యాలు, ఆభరణాలతో అందంగా అల్లిన మయూరంలా హృదయాలను మీటుతోం దని యూత్ ఫిదా అయిపోతున్నారు. దిశా కెరీర్ మ్యాటర్‌కి వస్తే... చివరిగా ఈ బ్యూటీ కల్కి 28 98 ఏడిలో కనిపించింది. కొన్ని ఫ్లాపు సినిమాల కారణంగా దిశా సౌండ్ సౌత్‌లో అంతగా వినిపిం చడం లేదు. అక్షయ్ కుమార్, రవీనా టాండన్, అనిల్ కపూర్, సంజయ్ దత్, సునీల్ శెట్టిలతో కలిసి నటిస్తున్న వెల్కమ్ టు ది జంగిల్ చిత్రీకరణ సాగుతోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·